64139


ఈ దసరా, దీపావళికి
అందరిలో మీకో ప్రత్యేకత
నైపుణ్యంతో కూడిన అందమైన
నేతలతో చూపరులను ముగ్ధులు
చేసే సహజమైన లేత, ముదురు
వర్ణాలతో మీకో ప్రత్యేకతను
చేకూర్చే అన్నిరకాల పట్టు, జరీ
చీరలు మరియు అతివల
అందాలకు కాంతులు వెదజల్లే
ఫ్యాన్సీ చీరల ప్రత్యేక నిలయం.
బొమ్మన
శారీ మందిర్
తిలక్ రోడ్, ఆబిడ్స్, హైదరాబాద్. ఫోన్: 241504
పై అంతస్తులో
సూటింగ్స్, షర్టింగ్స్ కొరకు
Bommana
Extension

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

విజయవాడ **28-9-1990** శక సం.1912 ఆశ్వయుజ మాసం 6వ తేదీ

విడిప్రతి వెల నాలుగు రూపాయలు!

సంపుటం : 83 స్థాపితం 1908బొంబాయి : 1914మద్రాసు సంచిక : 6

వ్యవస్థాపకులు దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

(1938-1972 సంపాదకులు : శివలెంక శంభుప్రసాద్)

ఆంధ్రపత్రిక ప్రెస్, గాంధీనగరం, విజయవాడ-3, ఫోన్‌లు : 75667, 61247, 61248

వీక్లీ పోస్ట్

ముఖచిత్రం

31-8-90 ఆంధ్ర సచిత్ర వారపత్రిక జయప్రద ముఖచిత్రంతో వెలువరించి ప్రతి పాఠకుల హృదయాలను రంజింపజేసింది కాంచనమాల గురించి ఆరిపాక సూరిబాబుగారు తమ రచనలో కాంచనమాలగారి జీవిత విశేషాలతో రచించిన తీరు ప్రతివారికి అర్థమయ్యే రీతిలో ఉంది.

- కుమారి పెయ్యేటి చాముండేశ్వరి, ఒంగోలు

వర్ణించలేను

జయప్రద ముఖ చిత్రంలో వెలువడిన 'నాకు నమ్మకంలేదే' అన్న కథ చాల బాగుంది. పసిపిల్లల మనసు అద్దం పట్టినట్లు ఉన్నది. ఇక 'సూపర్ హీరో' కోసం మిమ్మల్ని ఏ రకంగా అభినందించాలో నాకు అర్థము కావటం లేదు. 'లవ్ గేమ్' గురించి ఇంక వర్ణించలేను. ఎందుకంటే ఆ సీరియల్‌తో మన పత్రికకు పోటీ పెడితే మన పత్రికకే ఫస్ట్ బహుమతి వస్తుంది. ఇక ఎన్ని చెప్పినా వేస్ట్. మన పత్రికకు మించిన పత్రిక లేదు.

-కాచ్చెర్ల రాగవకుమారి, కాకినాడ.

ఏం జరిగింది

'31-8-90 మీ(మా) పత్రిక నటి జయప్రద ముఖ చిత్రంతో అత్యంత రమణీయంగా వుంది. మీ సంపాదకీయం చాలా విజ్ఞానదాయకంగా వుంటోంది. శ్రీ బమ్మిడి జగదీశ్వరరావుగారి కథ "ఆ తర్వాత ఏం జరిగింది" ఆలోచింపజేసేదిగా నేటి కుళ్ళు రాజకీయ వ్యవస్థ ఎలా వుందో తెలియజేసింది. ఆ తర్వాత ఏం జరుగుతుందో మనకే ఊహించుకోమని వ్రాసిన రచయిత ఔన్నత్యానికి హాట్సప్... ఇన్నాళ్ళకు ఓ మంచి కథను చదవగల్గాము అన్న అనుభూతి కల్గింది. అది మన పత్రిక ప్రత్యేకత... "టిట్ ఫర్ టాట్" శీర్షిక మళ్ళీ ప్రవేశపెట్టాలని మనవి... "ప్రశ్నావళి"లో ప్రశ్న-జవాబులు చాలా చమత్కార ధోరణిలో వుంటున్నాయి.

-మహ్మద్ రఫీ, అయితానగర్.

(74 వ పేజీ చూడండి)

పదండి లోపలికి!



ముఖచిత్రం:
మహిషాసురమర్దని

పై వారం:
సాహితీ పజిల్

ఈ వారం ప్రత్యేకం:

సహజవాయు "విద్యుత్" శకం (సంపాదకీయం)-5, నవరాత్రులంటే.....6, మానసికాందోళన.....-22, క్యారికేచర్స్-32, వెండితెరపై కుటుంబ సభ్యులు-56, ఓ హెన్రీ కథ - 64.

కథలు :

అతనెవరు?-10, దిష్టి-20, ఆకలిలోకం-24, ఒక ఒ.సి. కథ-34, ఎదమ్రోగిన వీణ-47, తిమిర సంహారణం-52, అంతర్మథనం-70.

సీరియల్ నవలలు:

వరలక్ష్మీదేవి-ప్రణయవల్లరి-14, అడివి సూర్యకుమారి-సాగరమథనం-28, క్రొత్త రవీంద్రబాబు-మోహినీతాండవం-40, శివల జగన్నాథరావు-పట్టువదలని పతివ్రతలు-62,

వ్యాసాలు, శీర్షికలు:

వీక్లీపోస్ట్-4, ప్రశ్నావళి-13, సినిమా సినిమా-38, ఈ వారంలో మీ యోగం-46, హల్లో డాక్టర్ నేనేం చెయ్యాలి?-51, న్యాయచట్టం, ప్రశ్నలు-జవాబులు-55.

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథములకెల్లన్!

ఆంధ్రసచిత్రవారపత్రిక

ఎడిటోరియల్ అడ్వయిజర్ : శివలెంక రాధాకృష్ణ   ఎడిటర్ : వీరాజీ   ముద్రాపకుడు ప్రచురణకర్త : శివలెంక నాగేశ్వరరావు

"సహజవాయు విద్యుత్" శకం

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రాష్ట్రం. 'ఈ వ్యవసాయానికి కూడా విద్యుచ్ఛక్తి హెచ్చుగా అవసరం - అదే "సప్లయి" చేయలేని విద్యుత్ లోటు రాష్ట్రం మనది - ఏటా విద్యుత్ కోతతో ముప్పతిప్పలు పడుతున్న మన రాష్ట్రం మూడింట రెండు వంతులు కేవలం జలాధారంగా వుంటున్నది - ఎండాకాలంలో బొగ్గు కొరత, రిజర్వాయర్‌లలో నీటి కొరత ఒకేసారి యేర్పడి - రాష్ట్రం విద్యుత్ కోత అనే రకరకాల గాఢాంధకారంలో మునిగిపోతున్నది. ఇటువంటి తరుణంలో - కృష్ణా - గోదావరి బేసిన్‌లో యితోధికంగా సహజవాయువు పలు ప్రాంతాలలో "చిమ్ము"కుంటూ చెప్పుకోదగ్గ ప్రమాణంలో బయటపడటం - రాష్ట్రం చేసుకున్న అదృష్టమే - యింధన వాయువు నుంచి విద్యుచ్ఛక్తిని తయారు చేయడం అంటే యింధన వాయువును మండించి టర్బయిన్‌లను త్రిప్పి విద్యుత్తును తయారు చేయడమేగాని - బొగ్గు రవాణాలాగా గ్యాస్‌ను రైళ్లల్లో, లారీల్లో తీసుకురావటం సాధ్యం కాదు. గ్యాస్‌ని అతిభద్రంగా - "లీకు" ప్రూఫ్ గొట్టాలలో భూమి అడుగు నుంచి తీసుకుపోవాలి. నర్సాపూర్ నుంచి కొవ్వూరు దాకా గొట్టాలలో వస్తున్న గ్యాస్ ఆధారంగా విజ్జేశ్వరం దగ్గర పని చేస్తున్న విద్యుదుత్పాదక కేంద్రం - మన రాష్ట్రానికే కాదు - దక్షిణాది అంతటికీ ఒక నూతన శకాన్ని ఆవిష్కరించింది అంటూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డా. మర్రి చెన్నారెడ్డి అన్న మాటలలో అతిశయోక్తి లేదు!

గ్యాస్ విద్యుత్ కేంద్రాలను మరి కొన్నింటేని స్థాపించగల అవకాశాలు "గ్యాస్ గర్భ"గా మారిపోయు గోదావరి బేసిన్ ధర్మమా అని మనకి వున్నాయి. ఒక రకంగా ఆలోచిస్తే - విజ్జేశ్వరం ప్రాజెక్టు 1988 ప్రభుత్వ పరిశీలనకు వచ్చిన కొంచెం కాలంలోనే కార్యరూపం ధరించింది. అభ్యంతరాలు మడత పేచీలకి గురికాకుండా అనుమతి లభించడం విద్యుత్ బోర్డుకు - సహజ తైలవాయు సంస్థతో పైపు లైను వేయడానికి ఒప్పందం కుదరడం అన్నీ - నత్త నడకలు పోకుండా, జరిగాయి. అందరి తోడ్పాటుతో, ఆంధ్రా గ్యాస్ పవర్ కార్పోరేషన్ ఏర్పడ్డది - యిది యీ సంస్థ వారి తొలి కానుక. దీనిని జాతికి అంకితం చేస్తూ ముఖ్యమంత్రి మరో శుభవార్త కూడా చెప్పారు - రాష్ట్రంలో మరో రెండు అణువిద్యుదుత్పాదక కేంద్రాలను నెలకొల్పడానికి అణుశక్తి సంఘం ఛైర్మన్ అంగీకరించారట. వస్తే గిస్తే యీ రెండు ఒకటి శ్రీశైలం ప్రాంతంలో, రెండు శ్రీకాకుళం జిల్లా ప్రాంతంలోను వస్తాయి - అయితే యిది చాలాకాలం పట్టే వ్యవహారం కాని శ్రీ చెన్నారెడ్డి అన్నట్లు విద్యుత్తు కేంద్రాలను ఎట్లా వీలయితే అట్లా వీలైన చోట స్థాపించటమే మంచిది. ప్రయివేటు రంగం కూడా ముందుకు రావాలి అన్నారు - నిజానికి విజ్జేశ్వరం విజయంలో ప్రయివేటు రంగం తోడ్పాటు చెప్పుకోదగినంత వున్నది.

ఇది యిలా వుంచి రాష్ట్రం పారిశ్రామికంగా ముందుకు పోవాలి అన్నారు "పరిశ్రమల పెరుగుదల లేనిదే - రాష్ట్రానికి ప్రగతి లేదు" అని - వ్యవసాయం చేయడానికి యింకా జాగాలేకుండా పోయిందని ముఖ్యమంత్రి అన్నారు - వ్యవసాయం యింకా కావాలా? అక్కరలేదా? అన్నమాట అటుంచుదాం - పరిశ్రమలు అటు ప్రయివేటు రంగంలో కాని యిటు ప్రభుత్వ రంగంలో కాని పెరగాలీ అంటే విద్యుచ్ఛక్తి కావాలి విద్యుచ్ఛక్తి "లోటు"ను "విజ్జేశ్వరం" ఎంత వరకు తీర్చగలదో అందరికి తెలును. ఈ పథకం మొదటి దశలో 33 మెగావాట్‌ల విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తుంది. 1991 మార్చి నాటికి పూర్తి స్థాయి చేరుకుంటే దీని 'శక్తి' వెయ్యి మెగావాట్‌లు కాగలదు అని అంచనాలు కడుతున్నారు - కాని 1991 మార్చి నాటికే యిప్పుడున్న రాష్ట్ర అవసరాలు - కొత్త పరిశ్రమల స్థాపన చేయకుండానే బాగా పెరుగుతాయి! - మార్చినాటి నుంచే పవర్ "కట కట" ప్రారంభం అవుతుంది. అందువల్ల కేవలం రాష్ట్రం ఒక్కదాని వంతుగా గాక కేంద్రం సహాయంతో త్వరగా అణువిద్యుత్ కేంద్రాన్ని కూడా కార్యరంగంలోకి దింపి - ముగించినట్లయితే - అప్పుడు మన రాష్ట్రంలో వ్యవసాయం - పరిశ్రమలు చెట్టాపట్టా లేసుకుని ముందుకి సాగుతాయి. అంతేకాని 60 శాతం విద్యుత్ అవసరాలకు "జలాధారంగా" "పవర్‌కట్ కాలంలో" కోత మొత్తానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు లేకుండా నిరాధారంగా వున్న మనం - పరిశ్రమల గురించి అతిగా కలలు కనడం మంచిది కాదు.

అయితే కారు చీకటిలో ఆశాకిరణంగా ఉద్భవించిన యీ "గ్యాస్ విద్యుత్ ప్రాజెక్టు"ను మనం రెండు చేతులూ చాచి ఆహ్వానించాలి. "నవశకానికి" నాందిగా దీనిని - యీ పథకం విజయం వెనుక వున్న ప్రతి ఒక్కరి కృషిని మనం అభినందించాలి! మనిషికి విద్యుచ్ఛక్తి అవసరం మొదలైన నాటి నుంచి ఎన్ని రకాలుగా వీలైతే అన్ని విధాల - ఎలక్ట్రిసిటీని ఉత్పత్తి చేయాలనుకుంటూ నిరంతర కృషి చేస్తున్నాడు - సాంకేతిక ప్రగతి సోపానాలలో - ఎక్కిన ప్రతి మెట్టు వెనుక విద్యుచ్ఛక్తి పాత్ర అవసరం వుంటూ వస్తున్నది. కాని మనిషికి, అతని ఉత్పత్తి శక్తిని మించి - అవసరాలు పెరిగిపోతున్నందువల్లనే - విద్యుత్ రంగం మన రాష్ట్రంలో నిత్యదరిద్రంతో బాధపడుతున్నది - అణువిద్యుత్ కేంద్రాల ఆవిష్కరణకు ముందుగా - యిదే విజ్జేశ్వరం సమీపాన మరో గ్యాస్ ఆధార ప్రాజెక్టుకు అవకాశాలున్నాయంటున్నారు. 350 కోట్ల రూపాయలతో మరొక 300 మెగావాట్ల శక్తి గల ఉత్పత్తి పథకానికి "ప్రాతిపదిక" కూడా పడేవున్నది అని చెబుతున్నారు. కనుక దాని సంగతి చూడాలి దాని అవసరాల నిమిత్తం కావలసిన 16 లక్షల ఘనపుటడుగుల గ్యాస్ సప్లయి చేయించమని కేంద్రం మీద వొత్తిడి తెచ్చి గ్యాస్ అథార్టీ ఆఫ్ యిండియా వారి వేలిముద్ర వేయించడం - ప్రాజెక్టును ముందుకు పోనివ్వడం - తక్షణ కర్తవ్యంగా రాష్ట్ర ప్రభుత్వం - తత్సంబంధితులంతా భావించాలి!

నవరాత్రులు అంటే....

భారతీయుల పండుగ లన్నీ కూడా వారి సంస్కృతికీ, సామాజిక జీవితానికి దర్పణా లనటంలో సందేహం లేదు. హిందూ సంస్కృతినీ, సామాజిక జీవితాన్నీ వ్యక్తం చేసే పండుగల్లో అతి ముఖ్యమైన పండుగ దసరా పండుగ.

ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి మొదలు ఏకాదశి వరకూ వున్న పది రోజులకు 'దసరా' లని పేరు. **పాడ్యమి మొదలు నవమి వరకూ** నవరాత్రులని, పదవ నాటిని విజయదశమి అని అంటారు. ఈ నవరాత్రుల్లో ప్రధానంగా, ఆదిశక్తి అయిన దేవీ పూజలు జరుగుతున్నందు వల్ల వీటికి 'దేవీ నవరాత్రులని' కూడా అంటారు. శరదారంభంలో దేవీ నవరాత్రులు ఆరంభించడం వల్ల వీటిని శరన్నవరాత్రులని ఆంధ్రులు పిలవడం వాడుకలో వుంది.

భాద్ర పద మాసంలో కృష్ణ పక్షమంతా పితృదినాలు. ఆ అమావాస్య మహాలయామావాస్య. పితురులు ఏ తిథి నాడు మృతి చెందినా ఈ మహాలయామావాస్య నాడు విడిచిన తర్పణాలు, పెట్టిన శ్రాద్ధాలు వారికి చెందుతాయనే భావన మనలో వుంది. ఈ మహాలయామాస్య ఒక లయకి గుర్తు. ఈ అమావాస్యతో అంత మొందిన సృష్టి ఆశ్వయుజ శుద్ధ ప్రథమతో మరల ప్రారంభమౌ తుంది. జీవి జన్మించేటంత వరకూ మాతృ గర్భంలో నివసించే కాలం నవ మాసాలు. నవరాత్రులు నవ మాసాలకు సాంకేతిక చిహ్నాలు. జీవి పదవ మాసంలో జన్మిస్తాడు. అంటే విజయం పొందుతాడన్న మాట. ఆ విజయానికి గుర్తే విజయదశమి. ఈ సృష్టి శక్తి ప్రతీక దేవి. ఈ సృష్టి శక్తి పూజనే మన వారు దేవీ పూజగా భావించారు.

జీవుడు మాతృ గర్భంలో వున్న తొమ్మిది నెలల్లో ప్రతి మూడు మాసాలకూ ఒక అవస్థను అధిగమిస్తాడు. మొదటి మూడు మాసాలల్లో వున్న ద్రవ రూపాన్ని దాటి, తరువాతి దశలో ఘనీ భవాన్ని పొందుతాడు. ఆరు మాసాలు దాటిన తరువాత అవయవాలు ఏర్పడి చైతన్యం ప్రవేశిస్తుంది. గర్భ నరకాన్ని విడిచి ఆవిర్భవించడమే జీవుని విజయం.

మార్కండేయ పురాణం

దేవి పూజా విధానాన్ని నిరూపించే గ్రంథాలు చాలానే వున్నాయి. మార్కండేయ పురాణంలో పొందు పరుప బడినదని చెప్ప బడుతున్న "దేవి మహాత్మ్యాన్ని" అందరూ ప్రమాణంగా స్వీకరిస్తారు. అందులో దేవీ మహాత్మ్యం మూడు చరితలుగా వుంది. యోగనిద్రలో వున్న మహావిష్ణువు కర్ణమలం నుంచి పుట్టిన మధు కైటభులను దేవీ మహామాయ మహాకాళిగా సంహరించడం మొదటి చరిత. రాక్షస మాత అయిన దితి తన కుమారుల అపజయానికి దుఃఖించి మహిషీ రూపంలో బ్రహ్మను గురించి తపస్సు చేసింది. ఆమెకు మాయావి, క్రూరుడు అయిన మహిషాసురుడు జన్మించాడు. దుష్ట బుద్ధితో వాడు దేవతలందరినీ బాధిస్తుంటే వారు ఒక్కుమ్మడిగా విష్ణువును కలిసారు. **దేవత లందరూ విష్ణు సన్నిధానంలో మహిషాసుర సంహారాన్ని గురించి ఆలోచిస్తున్న సమయంలో వారందరి శరీరాలలో నుంచి తేజో రూపాన వారి అంశాలు బయలు దేరి ఒక సుందర రూపంలో సర్వాభరణ భూషిత అయిన మహాదేవి అవతరించి బ్రహ్మాది దేవత** లిచ్చిన వారి వారి ఆయుధాలను ధరించి మహిషాసురుణ్ని సంహరించడం రెండో చరిత. సరస్వతీ రూపంతో శుంభ, నిశుంభుల సంహరించడం మూడవ చరిత.



దుర్గాష్టమి

పూర్వం రురుని కుమారుడు దుర్గుడు ముల్లోకాలనూ జయించాడు. అతని శక్తికి తాళలేక దేవతలు శివుని శరణు జొచ్చారు. శివుడు మహాదేవిని దుర్గుని సంహరించ వలసిందని ఆజ్ఞాపించాడు. ఆమె తన అంశా మూర్తి అయిన కాళ రాత్రిని దుర్గుని మీదకు పంపింది. కాళ రాత్రి దుర్గుని సైన్యాన్ని నాశనం చేసింది. దుర్గుడు కాళరాత్రితో పోరాడుతూ వింధ్య పర్వతం వరకూ వచ్చి అక్కడ దేవిని చూసి మోహించి తన్ను భర్తగా స్వీకరింపు మని కోరాడు. అప్పుడు దేవి క్రూర దృష్టులతో అతని సైన్యాన్ని నాశనం చేస్తే వాడు గజరూపాన్ని ధరించి పోరాడాడు. గజరూపాన్ని సంహరిస్తే మహిష రూపాన్ని ధరించి పోరాడు తుంటే దేవి సహస్ర బాహువులతో

సహస్రాయుధాలను గ్రహించిమహిష రూప దుర్గుణ్ణి సంహరించింది. దుర్గుణ్ణి సంహరించడం వల్ల దేవి 'దుర్గ' అయింది.

ఈ దుర్గాపూజ నవరాత్రులలో ఆశ్వయుజ శుద్ధ అష్టమినాడు చేయడం వల్ల ఆ అష్టమికి 'దుర్గాష్టమి' అని పేరు వచ్చింది.

భారత దేశంలో దేవీ పూజ వివిధ ప్రాంతాలలో వివిధ రకాలుగా, వివిధ రూపాలలో జరుగుతోంది. కొన్ని ప్రాంతాలలో దేవిని చండి, కాళి, కాళరాత్రి మొదలగు రూపాలలో ఆవ్హానించి పూజలు ఉగ్రంగా చేస్తారు. కొన్ని ప్రాంతాలలో ఆమెని మహాలక్ష్మిగా భావించి సౌమ్య మైన పూజా విధానంతో అర్చిస్తారు. అష్టమి, దశమి రెండు దినాలలో సరస్వతీ పూజ చేస్తారు. నవరాత్రులలో ముఖ్య విధులు తొమ్మిది. 1) కలశ స్థాపన 2) దేవతా పూజ 3) సప్తశత్యాది జపము 4) అఖండ దీపము 5) మాలా బంధము 6) ఏక భుక్తాది నియమాలు 7) సువాసినీ భోజనము 8) కుమారీ భోజనము 9) హోమాదికాలు.

రెండేండ్లు మొదలుకొని పన్నెండేండ్లు వరకూ వున్న బాలికలను వరుసగా కుమారి, త్రిమూర్తి, కళ్యాణి, రోహిణి, కాళిక, చండి, శాంభవి, దుర్గ, సుభద్ర- అనే నామాలతో పూజించి వస్త్రాభరణ భోజనాలతో తృప్తి పరచడం కుమారీ పూజ.



దసరా ఉత్సవాలు

విజయ దశమి దసరా ఉత్సవాలకు తుది పండుగ. విజయ దశమినాడు పూర్వం రాజులు చేసే కర్మల్లో 'లోహ భిసార' మొకటి. పూర్వం లోహుడనే రాక్షసుడు దేవతల మీదకు దండెత్తి రాగా వారు కోపించి అతన్ని ముక్కలు, ముక్కలుగా త్రుంచి విసిరేసారట! ఆ ముక్కలే ఈనాడు ఆయుధాలకు ఉపకరించే లోహాలని ఒక నమ్మకం. లోహ రాక్షసుని శరీర భాగాలైన ఆయుధాలు పైన చెప్పిన అభిసార కర్మ వల్ల మొక్కపోవని నమ్మకం. ఆయుధ పూజ పూర్తి అయిన తరువాత- (యిది అష్టమి, నవమి, దశమి ఉదయం జరుగుతుంది) పూర్వం రాజులు సైన్యాలతో గజాశ్వాలపై అధిరోహించి ముఖ్య నగరానికి ఈశాన్య దిక్కుగా వున్న శమీ వృక్షం దగ్గరికి 'శమీపూజ' చెయ్యడానికై వెళ్ళేవారు. ఈ ఆచారానికి అవశిష్ట రూపంగా కనిపించేవే నేడు ఆంధ్రదేశంలో పిల్లలు పట్టే విల్లంబులు, జమ్మి కొట్టడం మొదలైన ఆచారాలు. శరత్తులో ముఖ్యంగా విజయదశమి నాడే క్షత్రియులు శమీ పూజానంతరం దండయాత్రకు వెళ్ళితే విజయం తథ్యమని నమ్మేవారు.

దుర్గాదేవి చాముండి రూపంలో మహిషాసురుణ్ణి విజయదశమినాడు సంహరించి విజయం పొందింది. శ్రీరామచంద్రుడు రావణుని విజయ దశమి నాడు సంహరించాడు. ఈ విజయ దశమినాడే అర్జునుడు ఉత్తర గోగ్రహణం సందర్భంలో వీరోచితంగా పోరాడి కౌరవులను జయించాడు. తల్లి గర్భంలో వుండి పదవ మాసంలో జన్మించడం వల్ల అనగా విజయం పొందటం వల్ల ఆ పదో మాసానికి సాంకేతిక చిహ్నమైన దశమి విజయదశమి అయింది. అందువల్ల విజయాభిలాషులైన పూర్వ రాజులకు 'విజయదశమి' ప్రధానోత్సవ మైంది.

దేశ వ్యాప్తంగా అందంగా, ఆనందంగా, సుందరంగా చేసుకునే పండుగ 'దసరా' జాతీయ పండుగ, జాతి పండుగ.

–పి. ప్రమీల

బదిలీ బదిలీ

చచ్చి బతికాకా బదిలీ యిస్తారు
ఏలినవారు
ఉద్యోగం చేసి ఊళ్ళు తిరుగుతూ
నిట్టూర్పులతో గాలినంతా వదిలేసుకుని
చచ్చి బతికాకనే బదిలీ యిస్తారు
ఏలినవారు!

ఏలినవారికి యమపురం భోగట్టా
తెలుసు బాగా
బహుశా నిన్ను వారక్కడికే పోస్టు
చేస్తారు
తప్పదు, నీ దగ్గర డబ్బు బాగా ఉంటే
మాత్రం
యమపురం పంపించరు! వారికీ భయమే
'శ్రీ' అంటే!

'శ్రీ' జేబుల నిండా ఉంటే ఉద్యోగం
బావుంటుంది
ఒకశ్రీ ఖర్చుపెట్టి నాలుగైదు శ్రీశ్రీలను
సంపాదించుకోవచ్చు ఉన్న చోటనే
ఉండొచ్చు లేదా
కావాలనుకున్న చోటికి మాత్రమే
వెళ్ళొచ్చు!

అన్ని ఆశలూ వదిలేస్తే మనిషి 'రాజే'
కదా
రాజు ఎంతమాత్రం 'మనిషి
కానప్పుడు
అతనికి నమస్కారాలు చేస్తూ
స్తోత్రాలు చేయడం కన్నా
మనిషే రాజు కావడం మంచిది!
అన్ని ఆశలూ వదిలేయడం మాత్రం
మరిచిపోకూడదు!

–డాక్టర్ మిరియాల రామకృష్ణ

మనసే నీకు మృగ్యమైతే...

నడకలు నేర్వని నిలకడ నీటి స్ఫూర్తితో కాదు
పరుగులు తీస్తూ సెలయేరు ప్రవహించేది
పైనుండి కిందికి జారే పండుటాకు ప్రేరణతో కాదు
పైకెళ్ళే బాణం దూసుక వెళ్ళేది'
ఊపిరి ఉద్యమంతో మిళితమయ్యాక
ఉద్యమం ఊపిర్ని హృదిలో దాస్తుంది
ఊపిరిపై నువ్వు విసిరే బాణాన్ని
ఉద్యమం వెంటబడి తరుముతుంది'

మనిషే నీకు శత్రువైతే
మనిషి మనిషికీ నువ్వు శత్రువువే
మనసే నీకు మృగ్యమైతే
మానవారణ్యంలో నువ్వేమృగానివి'
కొండలు ద్రవీభవిస్తే
చరిత్ర గతి మారుతుంది
సముద్రాలు ఘనీభవిస్తే
లావా పొంగి పారుతుంది'

నా రక్షణకై నీ చేత చేరిన తుపాకి
నాపై ముట్టడికి గురిపెట్టబడి వుంది!
తుపాకి రూపుదిద్దిన శిల్పిని నేను
అది నడకలు సరిగా నడవనప్పుడు
తగు మరమ్మత్తులు చేసేది నేను'
నీకు తుపాకి కాల్చడం తెలుసు
నాకు తుపాకీని కాల్చడం తెలుసు'

–ఆడిగోపుల వెంకటరత్నమ్



కవిత్రయ విరచితమైన

ఆంధ్ర మహాభారతం

తెలుగువారి అదృష్టం

వ్యాస భగవానుని సృజనకు

వాసి అయిన అనుసృజన

చేయడంలో నన్నయ, తిక్కన, ఎర్రనల

కృతి అమోఘం!!

భారతాంధ్రీకరణతో

ముడిపడిఉన్న

ఈ ముగ్గురు కవిమూర్తుల

వ్యక్తిగత జీవిత చిత్రణే

ఈ అపురూప చారిత్రక ధారావాహిక

భారత మహా

కవిత్రయం

ఈనాటి సీరియల్ ధోరణికి అనుగుణంగా,

వేగం, టెంపో, సస్పెన్స్‌లు మేళవించి,

రచయిత: భాగవతుల సుబ్రహ్మణ్యం

పాఠకుల కోసం ప్రత్యేకంగా విరచిస్తున్న

చారిత్రక ధారావాహిక



అతనెవరు?

– 'ఉహారా'

మా బస్సు విడిది యింటి ముందు ఆగిన దగ్గర్నుంచీ చూస్తున్నాను ఆ కుర్రాణ్ణి. ఇరవయ్యేళ్ళుంటాయేమో? ముట్టుకుంటే మాసిపోయేలా, పట్టుకుంటే కందిపోయేలా, సొగలా వున్నాడు.

కానీ చేసే పనులు మాత్రం.... గునపంతో బొండాలు వలవడం దగ్గర్నుంచి గులాబ్‌జాంలు అందించడం వరకూ ఘటోత్కచుడులా పని చేస్తున్నాడు. బస్ దిగగానే గోల్డ్‌స్పాట్, మధ్యాహ్నం భోజనాల తర్వాత యాంకీడూడిల్, మూడు గంటల వేళ టీ వగైరా... మెస్సు కూడుతో నోళ్ళు చచ్చిపోయి వున్న మాకు అతని అధ్వర్యంలోని ఈ ఏర్పాట్లు.... ఫైవ్‌స్టార్‌లో వున్నట్టుంది. మాకంటే చిన్నవాడు ఫైగా ఆడపెళ్ళి వాళ్ళ మనిషై పోయాడు గానీ లేకపోతే ఎంతగా పొగిడే వాళ్ళమో? బహుశః పెళ్ళికూతురి తమ్ముడై ఉండొచ్చనుకున్నాము.

పెళ్ళిళ్ళలో యిలా హడావుడి చేసే కుర్రాళ్ళని, అబ్బాయిల్ని చాలా మందిని చూసాను. ఓపిగ్గా ఆలోచిస్తే అలాంటి హడావుడి వెనక అందమైన కారణాలు దొరుకుతాయి. ఏ వాలు జళ్ళ మరదలు పిల్లో వచ్చి ఏం బావా? అక్కయ్యగారి పెళ్ళి మొత్తం నీ చేతుల మీదే నడిపిస్తున్నావే? అనడమో, మన చంటాడు పని మంతుడు కనక సరిపోయింది గానీ లేకపోతే... పెద్దమ్మతో అమ్మ కష్టసుఖాలో యిందాక నేను చెప్పాను చూశావ్? ఆ అబ్బాయేనే! అచ్చం చిరంజీవే అనుకో... నైలాన్ ఓణీల గుసగుసలో ... ఓహ్! ఎన్నైనా ఉండొచ్చు. ఆరేళ్ళ నించి యూనివర్సిటీ బురదలో పడి కొట్టుకుంటూ క్రిమికీటకాదుల జాబితాలో చేరిపోయే స్థితిలో వున్న నాకు నా టీనేజ్ జ్ఞాపకాలు.... పెద్దక్క పెళ్ళికి ఎంత హడావుడి?

డిన్నర్ అయిపోయిన తర్వాత, అలా గాల్లోకని బయలుదేరిన వాళ్ళం. సెకండ్ షో సినిమా కెళ్ళొచ్చాం, పెళ్ళిపందిరి కలకల లాడుతోంది. అతనింకా అలాగే హడావుడిగా... కాని... ముందు నుంచీ చూస్తూనే వున్నాను అతని కళ్ళలో ఆ అసంతృప్తి. యిప్పుడు మరింత స్పష్టంగా... మాటి మాటికీ మా దగ్గరికొచ్చి– అన్నీ ఓ.కే. కదా మాష్టారూ? ఏదైనా ప్రాబ్లం వుంటే చెప్పండి, మొహమాట పడొద్దు అంటూ కంగారు కంగారుగా.... మిస్ ఐన ఎవరినో, దేనినో వెదుక్కుంటూన్నట్టు, ... 'ఎదురు చూస్తున్న వాళ్ళెవరైనా' యింకా

రాలేదేమో? అనుకున్నాను. కానీ అతనికి 'ఆ' ధ్యాస కూడా వున్నట్టు లేదు.

ముహూర్తం దగ్గర పడుతోంది. అంతలో ఆ రభస... "మీరిలాంటి గొంతెమ్మ కోర్కెలు కోరతారని తెలిసే సాయంత్రం అంతా పనిగట్టుకు అడిగాను... [illegible] ఏమైనా కావాలా? అని... అపుడు మీరు మాట్లాడలేదు. యిప్పుడెలా? యింత అర్ధరాత్రి వేళ?"– ఉదయం నించి లేని దురుసు అతనిలో. "అంటే మీరు యిచ్చినపుడు నోరు మూసుకు తీసుకోవడం తప్ప, మేం అడిగినప్పుడు మాత్రం ఏవీ అందవన్నమాట– యిదేం మర్యాదయ్యా పెద్దమనిషీ?" మా రవిగాడు. గొడవ పెద్దదౌతోంది... భాష తెలుగు నించి యింగ్లీషులోకి మారుతోంది.. యిక లాభం లేదనుకుని మేం కలగజేసుకున్నాం... "సరే! మీకు కావలసినవి త్రిబుల్ ఫైవ్ సిగరెట్లు... తెస్తాను! కానీ ఈలోగా అనవసరంగా మర్యాదల వరకూ వెళ్ళిపోకండి!" పెద్దపెద్ద అంగలు వేసుకుంటూ దురుసుగా బయటకు నడిచాడతను.

వయసుకు మించిన మాటలు, చేతలు... యీ ఒక్క విషయంలోనే కాదు... మధ్యాహ్నం నుంచీ అంతే. పెద్దవాళ్ళ మధ్య వున్నాననే స్పృహ అతనికి లేనేలేదు. పట్టుచీరల మధ్య తిరుగుతూ కూడా.. కనీసం విసుక్కుంటారనే 'యిది' కూడా లేకుండా. ఆశ్చర్యం ఏమిటంటే అతన్ని ఎవ్వరూ విసుక్కోకపోవడం. కనీసం యింత గొడవ యిక్కడ జరుగుతున్నా ఎవరి గొడవలో వాళ్ళు మునిగిపోయి వుండడం– వాడు అంతేలే అన్నట్టు! అతిగారాబం అనుకోవాలో లేకపోతే మరేం అనుకోవాలో...

అరగంట గడిచింది. అంత అర్ధరాత్రి వేళ ఎక్కడెక్కడ తిరిగాడో ఏమోగానీ, చేతిలో సిగరెట్టు కార్టన్! రేగిపోయిన జుట్టు, చెమటతో వంటికి అంటుకుపోయిన షర్టు, ఆయాసంతో ఎగసి పడుతున్న ఛాతీ... "మేం ఆడపెళ్ళివాళ్ళం కనక మాలో ఏదో లోపం చూపించి బ్రతిమాలించుకోవాలని మీ పంతం... కాని యింపాజిబుల్

"డెంటల్ హెల్త్ క్విజ్"

1: లాలాజలం వుపయోగమేమిటి?
(1) ఉమ్మివేయడానికి (బి) పెదవులు తడుపుకోవడానికి (సి) నోటి మరియు దంత పరిశుభ్రత.

2. పిప్పి పన్ను వ్యాధిని ఎలా గుర్తించవచ్చును?
(ఎ) ఎక్స్‌రె మరియు యితర పరీక్షల ద్వారా (బి) చెవిలో పసరు పోయడంద్వారా (సి) సూదితో గుచ్చడం ద్వారా.

3. నోటి దుర్వాసన ఎందుకు వస్తుంది?
(ఎ) మద్యం సేవించడంవల్ల (బి) దంత మరియు నోటి పరిశుభ్రత లోపించడంవల్ల (సి) పొగ త్రాగడంవల్ల.

4. జ్ఞాన దంతం అంటె యేమిటి?
(ఎ) జ్ఞానాన్నిచ్చే దంతం (బి) మూడవ విసురుడుదంతం (సి) రెండవ విసురుడు దంతం.

5. పన్ను తీయడాన్ని యేమంటారు?
(ఎ) ఎక్స్‌ట్రేక్షన్ (బి) ఎట్రాక్షన్ (సి) ఎంట్రాక్షన్.

6. పళ్ళెంతసేపు తోముకోవాలి?
(ఎ) 10-20ని.లు (బి) 5-10 ని.లు (సి) 3-4ని.లు.



7. పల్లు యే వయస్సు నుండి శుభ్రం చేసుకోవాలి?
(ఎ) స్థిరదంతాలు వచ్చినప్పటినుండి (బి) పాలదంతాలన్ని వచ్చిన తరువాత (సి) పల్లు దవుడలో వచ్చినప్పటి నుంచి.

8. పంటిగార (కాలిక్యులసీ)ను శుభ్రం చేయడాన్ని యేమంటారు?
(ఎ) పల్లు కడగడం (బి) స్కేరింగ్ (సి) టార్టార్ రిమూవింగ్.

9. 'ఫ్లోరోసిస్' వ్యాధి యే పల్లల్లో వస్తుంది?
(ఎ) స్థిర దంతాలకు (బి) పాలపల్లకు (సి) రెండు రకాల పల్లకు.

10. దవుడలో పాలపల్లన్నీ రావడానికి పట్టే కనీస కాలం.
(ఎ) ఒక సంవత్సరం (బి) మూడు సంవత్సరాలు (సి) రెండు సంవత్సరాలు.

11. పైదవుడ దంతాలకు, క్రింది దవుడ దంతాలకు ముఖ్యమైన భేదం.
(ఎ) పై పల్లకు రెండు మూలాలు– క్రింది పల్లకు మూడు మూలాలు (బి) పై పల్లకు మూడు మూలాలు. క్రింది పల్లకు రెండు మూలాలు (సి) పైపల్లకు ఒక మూలం– క్రింది పల్లకు రెండు మూలాలు.

12. పల్లులేని దవుడలను యేమంటారు?
(ఎ) డెంచ్యులస్ (బి) ఈడెంచ్యులస్ (సి) సెమి డెంచ్యులస్.

జవాబులు:

1. (సి)	5. (ఎ)	9. (ఎ)
2. (ఎ)	6. (సి)	10. (సి)
3. (బి)	7. (సి)	11. (బి)
4. (బి)	8. (బి)	12. (బి)

మాష్టారూ! యిక్కడున్నది– చిట్టిబాబు..." రొప్పుతూ సిగరెట్టు పెట్టి రవి చేతిలో పెడుతూ... వెనక్కి విరుచుకు పడిపోయాడు. కళ్ళు తిరిగినట్టున్నై... జనం... హడావుడి... సోడా... విసనకర్రలు... రవిగాడు డీలాపడిపోయాడు. ఉదయం నించి అతనితో ఎంతో మంచిగా ప్రవర్తించాం. చివర్లో... యీ గొడవతో.. ఛ! ఛ! రీసెర్చి స్కాలర్స్ అనే డిగ్నిటీ నిలబెట్టుకోలేకపోయాం! తెగబాధ పడుతున్నాడు వాడు. వాతావరణం అదోలా గుబులుగా అయిపోయింది....


ముహూర్తానికి యింక పదే నిమిషాలు. అతను కళ్ళు తెరచి చుట్టూ చూసుకొని– "లేవండి! లేవండి! ఏమిటిదంతా? యింత చిన్న విషయానికి"– అంటూ విసుక్కుంటున్నాడు చిన్నగా.... మొహం వాడిపోయి వుంది. కాని, కళ్ళల్లో 'ఆ' అసంతృప్తి బదులు ఏదో ఫ్రెష్‌నెస్.... నిద్రపోయి లేచినట్టుగా వున్నాడు.

అతనెవరు?

చేతులు నేలకి నొక్కి పట్టి పైకి లేచాడు. పెళ్ళి కూతురూ, ఆమె తలిదండ్రులూ మండపంలో కూర్చుని వున్నారే గానీ చూపంతా యిటే– పాపం ఎంత టెంబేలు పడుతున్నా బయటకు రాలేని 'స్థితి'!

మాధవి అతని దగ్గరి కెళ్ళి... "యిపుడెలా వుంది?"– అన్నాడు, లిమ్కా బాటిల్ అందిస్తూ...! "క్వైట్ ఆల్‌రైట్ కంగారు పడకండి"– అతని మాటల్లో హుందాతనం. "చాలా ఫూలిష్‌గా ప్రవర్తించాను. నన్ను క్షమించాలి" అంటూ అతని భుజాల మీద చేతులు వేశాడు రవి. అతను తడబడుతూ– "ప్లీజ్... పెద్దవారు... అలా అనకండి... ఫర్ గెటిట్" అంటూ నెమ్మదిగా రవి చేతుల్ని భుజాల మీంచి తీసి, రవికి షేక్ హేండిస్తున్నాడు. అతని కళ్ళలో చిన్న తడి. ఆ చిరునవ్వులో ఏదో మెత్తని తృప్తి. అతను మెల్లగా రవి చేతిని విడిపించుకుని పెళ్ళి పందిరి బయటకు నడుస్తున్నాడు... తను వచ్చిన పని పూర్తైంది అన్నట్టు.

"ఎంత ఉంచుకున్న దాని కొడుకైతే మాత్రం... మరీ యింత విడ్డూరమా? కనీసం తల్లిలేని పిల్లాడనైనా లేదు... కాపురం చేసిన నాడు లేని అభిమానం కొడుకని చెప్పుకోవడానికి అడ్డొచ్చింది కాబోలు... ఈ పిలవని పేరంటానికి అంత దూరం నించి అంగలార్చుకుంటూ వచ్చాడు కుర్ర నాగన్న. అక్క పెళ్ళి– అక్క పెళ్ళి– అనుకుంటూ– వచ్చి గంగైనా ముట్టకుండా పరగడుపునించి అలా గొడ్డు తిరిగినట్టు తిరిగాడమ్మా బిడ్డ.... పలకరించిన నాధుడు లేడు... శోష కాక మరేం వస్తుంది?" ఎవరో నోరుగల బామ్మగారు. ష్‌ష్– పందిట్లో విసుగు, గుసగుస. అన్నింటికీ అతీతంగా బేండు మేళం హోరు.... మండపంలో బెల్లం, జీలకర్ర ఘట్టం....



దిట్టకవి శ్రీకాంత్, చీరాల

ఆధునిక సాహిత్యం ప్రాచీన సాహిత్యం మధ్య కల తేడా వివరించండి.

● ఇది బాగుంది- పరీక్ష ప్రశ్నలా. 'కాలం' తప్పించి మరేం తేడా కనబడ్డం లేదు! ఆ రోజుల్లో బూతు సంస్కృత భూయిష్ఠంగా వుంటే- యీ రోజుల్లో సామాన్య మానవునికి సహితం అర్థమయ్యే సులభ గ్రామ్యంలో వుంది... ఒప్పుకోరా?!

కవిత్వంలో ముందుకు పోతున్న యువతికి మీరిచ్చే సలహా ఏమిటి?

● ముందుకు పోతున్నవారిని ఆపితే వెనక్కు చూసే ప్రమాదం వుంది. అయినా కవులకి సలహా లేమిటి? వారు నిరంకుశులు కదా!

స్త్రీ సంఘాలు, స్త్రీ జనాభ్యుదయం వలన లాభాలుంటాయా?

● ఎవరికి!? ఇదిగో మహిళా కమిషన్ వేశారా- ఒకటే పైరవీలు ప్రారంభం అవుతాయి- తమ తమ స్త్రీలే దాన్లో ఉండాలని.. అంతేకాదు ప్రభుత్వం కూడా అలంకార ప్రాయమైన ఎందరినో అందులో తప్పక నియమిస్తుంది. వారంతా ప్రభుత్వ కోరిక తీరుస్తారు- ఉంటారు- పని చెయ్యరు. పాలకులకి కావలసింది అదేకద! అన్నీ కొందరికే ఉపయోగపడతాయి!

శ్రీకొండ నవీన్, గూడూరు.

ప్రజాస్వామ్య దేశంలో న్యాయశాస్త్రాన్ని పరిరక్షించుటకు ప్రభుత్వ కోర్టులతో పాటు ప్రజా కోర్టులుండాలని నేను తలుస్తాను.

● ఏరాయి అయితేనేం పళ్ళూడగొట్టుకోడానికి?! రెండింటా ఒకలాగే వుందిన్యాయం- అయినవారి పట్ల!

స్త్రీజాతి పట్ల భారతీయ ధర్మం విశ్వ ధర్మంలాంటిదా!

● కాదయ్యా, అలా ఎలా అవుతుంది- "మనదైపే వేరు!".

అభిమానం, అనురాగం, ఆదరణ చూరగొనినప్పుడే ప్రేమ అంటారు. బాధ్యతలు మరిచితే ఏమంటారు!

● తెలివి అనవచ్చు.


ప్రశ్నావళి

- కె. రామలక్ష్మి

డి. వి. రావు, విశాఖపట్నం:

నేటి సాహిత్యంలో మంచివి ఎన్నుకోవడం ఎలా రామలక్ష్మిగారూ?

● కుళ్ళిన పళ్ళ బుట్టలో ఎంపికకి అవకాశాలు చాలా తక్కువ వుంటాయని వినలేదా రావుగారు.



ప్రభుత్వం మారితే రాత మారదా పేదలది!

● మారదు. రూలు మారితే- పౌరుల్లో పేదవాళ్ళు- మార్చగలిగేది తమ యజమానుల పేరు మాత్రమే!

కూసంపూడి ప్రభాకరరావు, సత్తుపల్లి.

నేటి స్త్రీ అన్ని రంగాలలోనూ పురుషునితో సమానంగా వుందని మీరు భావిస్తున్నారా?

● లేదే? మీరు?!

ఒకరినొకరు తిట్టుకోవడం చంపుకోవడమేనా రాజకీయం అంటే?

● ఇదీ ఒక పద్ధతి.

రఫీ మహమ్మద్, శ్రీకాకుళం.

నేడు విద్య ప్రాముఖ్యత క్షీణిస్తోంది. దీనికి కారణం తల్లి తండ్రులా? ఉపాధ్యాయులా?

● ఇద్దరూ కాదు- పైసా రాజ్యం. రాజకీయ జోక్యం ఎన్నికలకు నిలబడడానికి కనీసపు విద్యార్హతలు నిర్ణయించి, ఓటు హక్కు వయసు కాస్త పెంచితే- కాస్త మెరుగు పడవచ్చు- డిగ్రీల విలువ తగ్గించి చదువు (అదే సరుకు) విలువ కాస్త పెంచినా ఫలితం కనబడవచ్చు-

వాగ్దానాలు చేసే రాజకీయ నాయకులపైమీ అభిప్రాయం.

● పైసా కర్చులేని - దానం- ఎంతేనా చెయ్యొచ్చు. ఏమంటారు?!

యు. యు. ఉరుకుందు, ఎమ్మిగనూరు

ధర్మాన్ని అర్థాన్ని బాగా పరిశీలించి కార్యసాధనకు ఉపక్రమిస్తే వ్యక్తికి విజయం లభిస్తుందంటారా?

● రాహుకాలం చూసి ప్రారంభించినట్టే. ముహూర్తాలన్నీ లెక్కలు కట్టి శుభకార్యాలు జరిపించినట్టే- దేనికీ గ్యారంటీ లేదు!

సీరియల్



ప్రణయవల్లరి

యర్రసంట్ల వరలక్ష్మీదేవి

(గత సంచిక తరువాయి)

సూటు నంబరు 223 వద్ద మాటలు వినవస్తుంటే లోనికి వెళ్ళారు ముందున్న రూములో రజని తల్లి- ఒక ప్రొడ్యూసరు నవ్వుకుంటూ మాట్లాడుకుంటున్నారు.

"నర్సమ్మగారు! నా మాట వినండి- నాతో మద్రాసు వచ్చేయండి. మిమ్మల్ని నేను పెద్ద సినీతారను చేసేస్తాను."

"మీరు పరిహాస మాడుతున్నారు. నేను పెద్దదాన్ని- నాకు సినిమా ఏమిటి?"

"అలా అనకండి- నేను మనస్సులోంచి చెప్తున్నాను. మీకు మహా ఉంటే వయస్సు ముప్పై మూడు, ముప్పై నాలుగు ఉంటాయి- సరేనా?"

నర్సమ్మ కాస్త సిగ్గుని అభినయించి-

"నిజం చెప్పాలంటే నా వయస్సు ముప్పైఆరు. మా అమ్మాయి వయస్సు పదహారు."

నిజం చెప్తే నర్సమ్మ వయస్సు నలభైరెండు, రజని వయస్సు ఇరవై.

"మరేం ముప్పైయేళ్ళకు ఈ రోజుల్లో పెండ్లే కావటంలేదు. ముప్పై అయిదు వరకు పెండ్లికూతురు క్రిందే లెఖ్ఖ. నా దృష్టిలో మీరు చక్కని పెండ్లికూతురే."

"మీరేదో నా మీద అభిమానంకొద్దీ అలా అంటున్నారు," అని ఓరగ చూసి ఓ సమ్మోహనాస్త్రం విసరింది. ఆ ప్రొడ్యూసరు తట్టుకోలేక ఆమె చేతిని అందుకున్నాడు. అప్పుడు నర్సమ్మ రామకృష్ణను, నరసింహాన్ని చూసింది. ఆ నవ్వు చెరపకుండా అలాగే లేచి-

"రండి, రండి- మీకు చెప్పేనే విజయవాడ నుండి గొప్ప ప్రొడ్యూసర్లు వస్తారని, ఇవాళే వచ్చేరు. ఇతను సంపూర్ణచౌదరిగారు, కోటీశ్వరులు. లోపల అమ్మాయి టెస్టులు జరుగుతున్నాయి."

నర్సమ్మకు జవాబు చెప్పకుండ లోపలగది తలుపు తీసుకుని గదిలోకి వెళ్ళేడు రామకృష్ణ. నరసింహం సంపూర్ణచౌదరిగారి ఎదుట నవ్వుతు కూర్చున్నాడు.

లోపల టుపీస్ బేతింగు డ్రస్సులో రజని ఉంది. తొడ కనుపిస్తు ఒకకాలుని ఓ చిన్న స్టూలుమీద పెట్టి, సెక్సీగా నవ్వుతు నించుంది. ఎదురుగ ఒకడు ఫ్లాష్ కెమెరాతో ఫోటోలు తీస్తున్నాడు. హఠాత్తుగా ఆమెను చూసేసరికి రామకృష్ణకు ఆమె నగ్నంగ నించున్నట్లే తోచింది. రామకృష్ణకు మతి పోయినట్లైంది. మరొకడు ఆమె కెదురుగ నించున్నాడు.

ఆ ఫోటో తీసేయగానే రజని రామకృష్ణ వైపుకు వచ్చి-

"వీరు విజయవాడ నుండి వచ్చిన ప్రొడ్యూసర్లు- నా ఫోటోలు బాగావస్తే కొద్దిరోజుల్లో మొదలెట్టే వారి సినిమా "లేచిపోయిన అమ్మడు"లో నన్ను హీరోయిన్‌గా బుక్ చేస్తామన్నారు," అని సంతోషంతో చెప్పింది.

"రజని! ఇది వఠి ఫార్మాలిటి మాత్రమే- మాకు నువ్వు బాగా నచ్చేవు. మా డైరెక్టరు త్రినాధ్‌ని తృప్తి పరచేందుకే ఈ ఫోటోలు. నువ్వు తప్పకుండా సెలెక్టు అయినట్లే," అని ఆమెని నిశితంగ పరీక్షిస్తు చెప్పేడు ప్రొడ్యూసర్.

"రజని! మా మామయ్య వచ్చేరు, నిన్ను చూడడానికి. ఒక్కసారి చీరకట్టుకుని అలా ఆ గదిలోకి వస్తావా?"

"ఉండండి సార్- మరో ఫోటో తీసేసి ఆమెను వదిలేస్తాం. కావలిస్తే మిగతా ఫోటోలు రేపు తీసుకుందాం."

"నో నో- అన్ని ఫోటోలు ఇప్పుడే తియ్యండి. రామకృష్ణ- సారీ నేను నిన్ను పెండ్లి చేసుకుని నా భవిష్యత్తును పాడు చేసుకోలేను. పెండ్లికి సినిమాకి కుదరదు. నాయీ డ్రస్సు చూస్తేనే నీ కండ్లు అసూయతో కోపంతో మండి పోతున్నాయి- మరి నేను సినిమాలో మరొకడి కౌగిలిలో నలిగిపోతుంటే చూసి భరించగలవా?"

ఇంతవరకూ సాగిన కథ -2: నాటకాలకు, పెట్టుబడి పెట్టే రామకృష్ణ, నాటకాల డైరెక్టరు, యాక్టరు అయిన గణపతి స్నేహితులు. నాటకాల్లో హీరోయిన్‌గా వేసే రజనిని గురించిన వివరాలు తెలుసుకున్న రామకృష్ణ నాటకాల రిహార్సల్సు పేరుతో ఆమెతో ప్రేమాయణం ప్రారంభించి పెళ్లి వరకు తీసుకువెళ్తాడు. ఈ విషయం రామకృష్ణ తన తల్లితో చెప్తాడు. రజని మద్రాసు వెళ్లి సినిమాల్లో చేరాలనుకుంటుంది.

"అంతేకాదు అమ్మాయి వివాహిత స్త్రీలు మాకేకాదు, ఏ ప్రొడ్యూసరికి వద్దు. చూస్తున్నావుగ ఎస్టాబ్లిష్‌డ్ తారలే వివాహం చేసుకున్నాక తెరమరుగైపోతున్నారు. నువ్వు మరో పది సంవత్సరాల వరకు ఆ తలంపే పెట్టుకోకూడదు- ఏదీ మరో షాటుకు రడీ అవు."

రజని రామకృష్ణని వదిలేసి మంచం దగ్గరకు వెళ్ళింది. ఫొటోలు తీస్తున్నవాడు కెమెరాతో దగ్గరగ వచ్చేడు.

"రజని! ఆ బ్రాసరీని కాస్త వదులుచెయ్యి- ఎక్కువగ వద్దు."

"మీరే చెయ్యండి సార్!" అని వెనుతిరిగింది.

అతడు బ్రాసరీని ఒక సెంటిమీటరు వదులు చేసేడు. రామకృష్ణకు రజనియెందు అసహ్యం కల్గడం మొదలైంది.

"రజని! మంచం మీద పడుకుని, మంచం మీదుగ వంగి నేలమీదున్న ఈ బంతిని పట్టుకోనుండు," అని ఆదేశించేడు.

అలా రజని పోజు ఇచ్చేసరికి, కనబడకూడనివి నిండుగ అగుపిస్తున్నాయి. రామకృష్ణ కోపం పట్టలేకపోయేడు.

"రజని నువ్వింత బజారు మనిషివి అనుకో లేదు- ఛీ! ఈ నాటితో నీకు నాకు సంబంధం తెగిపోయిందనుకో," అని గిర్రున తిరిగి వెళ్ళిపోయేడు.

రజని అతడి మాటల్ని పట్టించుకో లేదు. పీడ విరగడైందనుకుంది.

ముందు గదిలోకి వచ్చి-

"మామయ్యా! పద పోదాం," అని విసరుగ అన్నాడు.

"మరి ఆ అమ్మాయిని చూడాలి," అని నరసింహం ఆశ్చర్యంగ చూసేడు.

ఎవ్వర్నీ చూడక్కరలేదు- పెండ్లీ వద్దు పెడాకులు వద్దు- పద" ,అని మెట్లవైపు దారి తీసేడు. నరసింహం అనుసరించేడు మేనల్లుడి. ఇంటికి చేరేక రామకృష్ణ కోపంగ మేడమీదకు పోయి



తన గది తలుపు వేసుకున్నాడు. మెల్లగ నరసింహం చెల్లెలు శాంతాదేవి దగ్గరకు హాలులోకి వెళ్లేడు.

"శాంతమ్మా! అంత సెటిల్ చేసేసేను- అబ్బాయి ఇంత త్వరలో రజనినే కాదు మరే అమ్మాయిని చేసుకోడు. అలా శపథం చేసేడు కూడ. వాడికి అంత విరక్తి కల్గింది- పాపం!"

కండ్లు ఆనందంతో మెరసేయి.

"ఏమి చేసేవు అన్నయ్యా?"

"అదంతా ఓ కథలే- ఆ అమ్మాయికి, దాని తల్లికి సినీమా పిచ్చి ఎక్కువలే- వాళ్ళకు నకిలీ ప్రొడ్యూసర్ని అప్ప చెప్పేను. దాంతో మురిసి పోయి మనవాణ్ని కాదని పొమ్మన్నారు. వాళ్ళ అసలు రంగు బయట పడేసరికి మనవాడికి అసహ్యం వేసి నచ్చేసేడు. ఆ ఛాప్టరు సమాప్తమయింది."

తరువాత తన కచేరి గదిలోకి వచ్చి తన పెద్ద గుమాస్తా రామలింగాన్ని పిలిపించేడు. అతడు దగ్గరలోనే దొండపర్తిలో ఉంటున్నవాడు వచ్చేడు.

"చాల థాంక్సు- రామలింగం! ఎక్కడ సంపాదించేవు ఆ ప్రొడ్యూసర్ని.

"విజయవాడ నుంచి తెప్పించేనండి. ఆ కెమెరా పట్టుకున్న వాడు.,....

మా బావమరిదేనండి. వాడే మిగతా ఏర్పాట్లన్ని చేసేడు. వాడు ఓ ఫోటో స్టుడియోలో పని చేస్తున్నాడు సినిమాల గురించి చాల తెల్సు. వాళ్ళను ఓసారి మద్రాసు కూడ తిప్పి తెస్తానంచిదన్నాడు. ఇంత త్వరలో మనబ్బాయిని కలియలేరు- ఏమంటారు సార్?"

"అలాగే చెయ్యి. ఎంత డబ్బయినా ఫరవాలేదు."

"అంతా ఓ నాలుగు వేలయితే చాలుసార్- వాళ్లకు, ఖర్చుల కోసం అడ్వాన్సుగ నర్సమ్మకు ఓ వెయ్యి ఇచ్చేం. మరో మూడు వేలు ఇక్కడ ఖర్చుకు మద్రాసు ఖర్చుకు సరిపోతుంది. ఓ రెండు స్టుడియోలు మా బావమరిది త్రిప్పి తెచ్చేస్తాడులెండి."

"వాళ్ళ మీసాలు, ఆ జరీకండువాలు చూసి నిజంగ పెద్ద ప్రొడ్యూసర్లనుకున్నాను. నన్ను చూసి కూడ వాళ్ళు చెక్కు చెదర లేదు. వాళ్ళు గొప్ప నటులోయ్!"

"మరి మీరేం తక్కువ చదివేరా- మీరు గొప్ప నటులే సార్!

"మన వృత్తే అది కాదూ రామలింగం"

ఇద్దరు నవ్వుకున్నారు

ఇంతలో పరీక్ష ఫలితాలు వచ్చేయి. రామకృష్ణ బి.ఎస్.సి. సెకండు క్లాసులో పాసయేడు. రజనితో ప్రేమాయణం ముగిసి నెలపైనే కావస్తుంది. ఇన్నాళ్ళు చాల మందకొడిగ ఉన్నాడు రామకృష్ణ. గణపతికి ఈ వివాహం జరగనందుకు చాల ఆనందంగానే ఉంది. గణపతి బాధంత తనే కద. రామకృష్ణని ఆనాడు ఆ నాటకంకి తీసుకుని వెళ్ళి రజనిని చూపించి, తరువాత ఆమెకు అతడి పరిచయం కల్గించేడు. రజనితో రామకృష్ణ పెండ్లి వరకు వ్యవహారాన్ని తెస్తాడని, గణపతి కలలో కూడ అనుకోలేకపోయేడు. గణపతికి అంతరాల విలువ బాగా తెలుసు. రెండు, మూడు తరాల నుంచి రామకృష్ణ వంశం చాల గొప్పదని- విద్యలో నైతేనేం, ఐశ్వర్యంలో నైతేనేం, పేరు ప్రఖ్యాతులలో నైతేనేం రామకృష్ణ కుటుంబం విశాఖలో మిగత గొప్పవారికి ఏమీ తీసిపోదు. రజని ఏ అంశంలోను రామకృష్ణదరికి చేరలేదని గణపతికి బాగా తెల్సు. ఏమయితేనేం

రామకృష్ణ తన పొరభాటుని తెల్సుకుని, అట్లాంటి పిచ్చి ఆలోచన వదలుకున్నాడు. పైగా మరెవ్వర్ని ప్రేమించి మోసపోనని శపథం చేసేడు.

"గణపతి! అందమైన ఆడవాళ్ళు నవ్వుతూ చాల మోసం చేయగలరని, ఇప్పుడే తెల్సుకున్నాను. నేను మరెవ్వర్ని ప్రేమించను, మోసపోను.

"వెరీ గుడ్! ఆ మాట మీదే ఉండు,"

ముక్కు కొరికి జైలుపాలు

కొంత మంది ప్రవృత్తి వింతగొలిపే విధంగా వుంటుంది. అది ఒక్కొక్కప్పుడు అనేక తీవ్ర పరిణామాలకు దారితీస్తుంది కూడా. ఆ వింత ప్రవృత్తులు అనేవి సహజంగా వుండేవికాగా, మరికొన్ని ఎదురయ్యే సంఘటనలనుబట్టి వుంటాయి.

అందుకు నిదర్శనమే ఒక నైజీరియా ప్రొఫెసరుగారు. ఆయన తన విద్యార్థి ముక్కుకొరికి జైలు పాలయ్యాడు. ఇంతకీ ఆ విద్యార్థి చేసిన పాపమేమిటాని ఆరాతీస్తే ప్రొఫెసర్ భార్యతో ఆ కుర్రాడు బాతాఖానీ కొడుతున్నాడట. అది చూసి మండిపడి ఆ ప్రొఫెసరు విద్యార్థి ముక్కు కొరికి వదిలేశాడు.



ఆ ప్రొఫెసర్ గారికి యిద్దరు పెళ్ళాలట. వారిలో ఒకామెతో రోడ్డు మీద నడుస్తూ కనబడ్డాడట ఆ విద్యార్థి. ఇద్దరు పెళ్ళాలకి కలిపి వెరశి 12 మంది సంతానం కలిగి 13వ సంతానానికి సిద్ధంగా వున్న ఆ ప్రొఫెసరు ఈ పిచ్చిపని చేసినందుకు కోర్టు వెయ్యి రూపాయల జరిమానాతో పాటు ఒక సంవత్సరం జైలుశిక్ష విధించిందట.

మరి పెళ్ళాంతో మాట్లాడినంత మాత్రాన ఆయనకు అంత కోపం ఎందుకొచ్చిందో? వాళ్ళిద్దరేమైనా అడ్వాన్సు అయిపోతారేమోనని భయపడ్డాడేమో?! ప్చ్....?

అన్నాడు గణపతి గాని అతడి మనస్సులో సంశయం లేకపోలేదు. రామకృష్ణ అందాన్ని చూస్తే తట్టుకోలేడని అతడికి నమ్మకముంది. ఏమో ఈ దెబ్బతో మనిషి మారేడేమో చూద్దాం, అని తనలో అనుకున్నాడు.

పరీక్షా ఫలితాలు వచ్చేయి. పాపం గణపతి గ్రూపులో లెఖ్ఖలు తప్పేడు. అతడిది బి.ఎస్.సి.లో గ్రూపు ఎమ్.పి సి.యే. రామకృష్ణ పాసయినందుకు అభినందనలు తెలియ జేసేడు. గణపతి పరీక్ష పోయినందుకు రామకృష్ణ తన విచారాన్ని వెలిబుచ్చేడు.

అసలు గణపతికి స్కూలు ఫైనలు తరువాత చదివే ఆర్థికస్థోమత లేదు. రామకృష్ణ ఆ బాధ్యతను తీసుకుని గణపతి చదువుకయ్యే ఖర్చునంతట్నీ భరిస్తున్నాడు.

"ఒరే గణపతి- నువ్వు బాధపడిపోకు ఒక్క సబ్జెక్టే కదా సెప్టెంబరుకు కట్టేసేయి. ఈ సబ్జక్టు పూర్తి చేస్తే నీకు క్లాసు వచ్చితీరుతుంది."

"రామకృష్ణా! ఈ బి.ఎస్.సి.తో చదువు ఆపేసి. ఏ ఉద్యోగ ప్రయత్నమో చేస్తానురా."

"అలా వీలుపడదు- నువ్వు ఎమ్.ఎస్.సి. చదవవల్సిందే."

"నాకు సీటు రాదురా."

"మా మామయ్యకు చెప్పి సంపాదిస్తాగా."

"ఇంపోసిబుల్- ఫస్టు చాన్సులో పేసయిన వాళ్ళకే సీటు దొరకని రోజులు నాకెవడిస్తాడు?"

"సరిలే- అన్ని ప్రయత్నాలు చేసి అప్పుడు చూద్దాం."

"మరి నీ సంగతి?"

"ఎమ్.ఎస్.సి.యేనా, ఇంజినీరింగేనా చదవాలని ఉంది. కాని మా మామయ్య, అమ్మ, ఎమ్.ఏ., ఎల్.ఎల్.బి.. చదవమని వత్తిడి చేస్తున్నారు."

తరువాత రామకృష్ణ నరసింహాన్ని అడుగుతే ముఖ్యంగ అలహాబాదు యూనివర్సిటీకి ఎప్లై చేయమన్నాడు. తరువాత ఆంధ్ర యూనివర్సిటీకి, జబల్‌పూర్ యూనివర్సిటీకి కూడ దరఖాస్తు పెట్టమన్నాడు.

ఆయా యూనివర్సిటీలకు, అప్లికేషన్స్ తెప్పించి ఎప్లయి చేసేడు రామకృష్ణ.

పరీక్ష పేసయిన సంతోషంలో మళ్ళీ కారుని తీసుకుని జల్సాగా విశాఖ రోడ్లమ్మట తిరగ నారంభించేడు

అలా తిరుగుతుంటే ఓ 'గర్ల్స్ హైస్కూలు ముందు ఓ మేస్టరమ్మ కనుపించింది. గులాబిరంగు ఖటావు హాఫ్‌వాయిల్ చీర, తెల్లని రవికతో సాధారణంగ ఉంది ఆమె ముఖం ఎంతో కాంతివంతంగ ఉంది. చామనఛాయ కాస్త తెలుపనే చెప్పొచ్చు. కోల ముఖం, మెరిసే కండ్లు, సంపెంగ వంటి తీరైన నాసిక, వంపు తిరిగిన పలుచని పెదవులు. ముత్యాలవంటి చక్కని పలువరుస. ఆ యువతి ఎంతో ఆకర్షణీయంగ ఉంది.

ఆనాటి నుండి రోజు ప్రొద్దున్న, సాయంత్రం ఆ స్కూలు వద్ద పహారా తిరగడం మొదలెట్టేడు: ఆమె స్కూలు వదిలిపెట్టే వేళకు, ఆమె స్కూలుకు వచ్చేవేళకు ఓ అరగంట ముందరే వచ్చి రోడ్డు కావల కారునాపి, స్కూలు గేటువైపుకు చూస్తూ నిల్చుండేవాడు. ఆలా చూడడంతో తృప్తి చెందలేక, ఒక వారం గడిచేక దగ్గరగ వెళ్ళి, 'గుడ్‌మార్నింగ్, గుడ్ ఈవినింగ్,' చెప్పి వచ్చేవాడు. ఆమె తలవంచుకుని తిరిగి విష్ చేసి స్కూలులోనికి పోయేది.

ఆమె పేరు నవనీత. ఆమె వయస్సులో రామకృష్ణకన్న రెండు సంవత్సరాలు చిన్నది- గాని బుద్ధిలో చాల పెద్దది. ఆమె మధ్యతరగతి కుటుంబ జీవితమే ఆమెకు ఎన్నో పాఠాలు నేర్పింది.

మరో వారం రోజులకి నవనీత సహోద్యోగినులు ఈ రామకృష్ణ కాపలా కనిపెట్టేసేరు ఉండలేక ఒకనాడు నవనీతను అడిగేసేరు కూడ.

"ఎవరే ఆ ప్రియుడు?" అని అడిగింది జ్యోతి.

"బాగుంది నీ వరస- రోడ్డు మీద నించున్న ప్రతిమొగాడితో సంబంధం కట్టేయకు- నీకు పుణ్యముంటుంది."

"ఎవడో రోడ్ సైడ్ రోమియోలాగున్నాడు, పోలీస్ రిపోర్టిస్తే సరిపోతుంది," అంది హైమ.

నవనీతకు ఈ వ్యవహారాన్ని పోలీసుల వరకు తీసుకుని పోయి రసాభాసయి, తరువాత స్కూలు హెడ్ మిస్ట్రెస్ చేత, ఇంట్లో తండ్రిచేత చీవాట్లు తినాలనిలేదు.

"అంతెందుకు నేనే సాయంత్రం బుద్ధిచెప్తాలె," అని నవనీత క్లాసులోకి పోయింది, పిల్లలు గోల చేస్తుంటే.

సాయంత్రం ఓ పది నిముషాల ముందే, మిగతా టీచరమ్మలు స్కూలు నుండి బయట పడక ముందే స్కూలు వదలి తిన్నగ రోడ్డు దాటి రామకృష్ణ కారువద్దకు వచ్చింది. రామకృష్ణ ఆమె ముఖం మీదున్న చిరునవ్వును చూసి ఆనందంతో పొంగిపోయేడు.

"మీ పేరండి?" నవ్వుతునే అడిగింది నవనీత.

"రామకృష్ణ," ధైర్యంగ చెప్పేడు.

"మీ రెండుకిలా రోజు ఈ గేటు ఎదురుగ రెండు పూటల పడిగాపులు పడుతున్నారు?"

"మీ కోసమే?"

"అంటే...?"

"మీతో నేను చాల మాట్లాడాలి."

"ఓ- అలాగ!"

నవనీత ఒక నిముషం ఆలోచించింది.

"సరే- రేపు ఆదివారం సెలవుదినం మీరు రామకృష్ణ బీచికి సరిగ్గా అయిదు గంటలకు రండి. అక్కడ తీరుబాటుగ మాట్లాడుకుందాం. మరి వెళ్తా," అని చకచకా నడుచుకుంటు వెళ్ళిపోయింది.

రామకృష్ణ మనస్సు ఆనందంతో పిల్లి మొగ్గలు వేసింది. ఆ ఉల్లాసంలో తిన్నగ గణపతి ఇంటికిపోయి, స్నేహితుడికి ఈ శుభవార్త చెప్పేసేడు.

"ఒరే! నీ బుద్ధి బాగులేదయ్యా మళ్లీ వేట మొదలెట్టేవా? ఎందుకా అమాయకులైన అమ్మాయిల్ని అవమానించడం- తప్పు కాదూ?"

"ఆ అమ్మాయి చాల అందంగ ఉందిరా- అన్నీ అనుకూలిస్తే మా ప్రేమ ఫలిస్తే, ఆ అమ్మాయిని వివాహం చేసుకుంటాను కూడ"

"రామకృష్ణ! నా ఉద్దేశం చెప్పనా- కోపగించుకోవుకదా?"

"లేదు- చెప్పు?"

"మన హిందూ ధర్మం, మన సంఘం నీకు పూర్తిగ స్వేచ్ఛనిస్తే, నీవు మూడు నెలలకోసారి ఓ అమ్మాయిని ప్రేమించి, ఆమెను పెండ్లాడుతావు కూడ

విరగబడి నవ్వేడు రామకృష్ణ.

"అప్పుడు నాకు బోలెడంత మంది భార్యలుంటారు.

"నలుగురు కలసి నాలుగు మొత్తేస్తే తెల్సివస్తుంది."

హాయిగా నవ్వుకుంటు రామకృష్ణ

ప్రణయవల్లరి

ఇంటికి పోయేడు

ఆదివారంనాడు నాలుగు గంటలకే రామకృష్ణ బీచికి చేరేడు. కాస్సేపు క్వాలిటీ రెస్టారెంటులో, కాస్సేపు బీచిమీద పచార్లు చేసి గడిపేడు. నవనీత ఖచ్చితంగ అయిదు గంటలకు వచ్చింది. పెద్దగ ముస్తాబవలేదు. చాకింటివాయిల్ చీర మాత్రం కట్టుకుని వచ్చింది రామకృష్ణని చూడగానే-

"నమస్తే," అని చిరునవ్వుతో పలకరించింది.

"రెస్టారెంటులో కాఫీ త్రాగుదామా?"

"ఒద్దండి ఇప్పుడే ఇంటి వద్ద త్రాగివచ్చేను. నేను ఎక్కువగ త్రాగను. నాకు పడదు- అలా కూర్చుందామా?"

దూరంగ ఏకాంతంగ బీచిమీద పొడి ఇసుక చూసి కూర్చున్నారు. నవనీతలో ఏ మాత్రం బెదురులేదు. రామకృష్ణ ధైర్యం సన్నగిల్లింది.

"ఏదో నాతో మాట్లాడాలన్నారు?"

"మరేం లేదు," అని రామకృష్ణ నీళ్లు నమిలేడు.

"ఏమి లేకపోతే నన్నెందుకు రమ్మన్నారు?"

రామకృష్ణ అభిమానం దెబ్బతింది. తనలాంటి ప్రేమికుడు జంకి పోవడమేమిటి?

మెల్లగ నవనీత చేతిని అందుకుని- "మిమ్మల్ని నేను ప్రేమిస్తున్నానండి," అన్నాడు.

మెల్లగ నవనీత తన చేతిని తీసేసుకుని- "ఎందుకని?" సూటిగ చూస్తు ప్రశ్నించింది.

"ఎందుకేమిటి? మీరు చాల చక్కగ నుంటారు. మీ కండ్ల మెరపులకు తట్టుకోలేక పోతున్నాను. మీరు అలా హంసలా నడుచుకు పోతుంటే, నా హృదయాన్ని మీ వెంట తీసుకుని పోతున్నట్లుంటుంది," అని తనకొచ్చిన ప్రేమ పాఠాల్ని వల్లించేడు.

"చాల బాగుంది. చూడండి రామకృష్ణగారు! మన ఆంధ్ర రాష్ట్రంలో ముఖ్యంగ మన విశాఖపట్నంలోనే చాల మంది అందమైన, ఫేషనబుల్ అమ్మాయిలున్నారు. వాళ్లెవ్వర్ని ప్రేమించక నాలో ఏం ప్రత్యేకతుందని నన్ను ప్రేమించేనంటున్నారు?

రామకృష్ణ పడి లేచే కెరటంవైపు కాస్సేపు ఆలోచిస్తు చూచేడు.

"అది కాదండి- ప్రేమన్నది దాని మట్టుక అది పుట్టాలిగాని, మనం మొదటి నుంచి చెప్పగలమా ఫలాన చోట, ఫలానా మనిషిని ప్రేమిస్తామని, మూడు వారాల క్రితం మిమ్మల్ని మొదటిసారి మీ స్కూలు ముందు చూసేను- అంతే, ఆ నాటి నుండి నా మనస్సు నాదికాదు."



"మీరు ఇంతకు ముందు ఎవర్నైనా ప్రేమించేరా?"

"ఛీ! ఛీ! ఎప్పుడూ లేదు. ఇదే నా తొలి ప్రేమ– ఆఖరు ప్రేమ, అని తడబడకుండ వెంటనే జవాబిచ్చేడు.

నవనీత సన్నగ నవ్వింది.

"సరే– మీరు నన్ను ప్రేమిస్తున్నారు. మరి నేను మిమ్మల్ని ప్రేమించాలిగ."

"ప్రేమించండి– తప్పకుండ ప్రేమించండి– దానికేం?" అని తన అనుమతి నిచ్చేసేడు రామకృష్ణ.

"అది కాదండి– కొంత మందికి చూసే చూపులోనే ప్రేమ కల్గుతుంది. నాకా అదృష్టం లేదు. నేను పెండ్లయేక గాని ఎవ్వర్ని ప్రేమించలేను, పోనీ మీరు నన్ను పెండ్లాడడానికేమైన అభ్యంతర ముందా?"

గతుక్కుమన్నాడు రామకృష్ణ. రజని వ్యవహార మైంం తరువాత తొందరపడి ఎవర్ని పెండ్లి చేసుకుంటాననకూడదు అని ఒట్టు పెట్టుకున్నాడు– గాని నవనీత తనవైపు చూస్తున్న నిశితమైన చూపును తట్టుకోలేక పోయేడు.

"అభ్యంతరమా! ఎందుకూ? మీ కోసం నేనేమైన చేస్తాను," మనస్సులో కువకువలాడుతున్నా ధైర్యంగానే అనేసేడు.

"మరేమి అంత త్యాగం అవుసరం లేదు కానీండి, మీ వాళ్ళతో సంప్రదించి మీ పెద్ద వాళ్ళు ఇష్టపడేకే నాతో వచ్చి చెప్పండి. నేను మా నాన్నగార్ని మీ ఇంటికి పంపించి ముహూర్తం పెట్టిస్తాను. పెండ్లయేక మనకి బోలెడంత సావకాశం, స్వేచ్ఛ ఉంటుంది ప్రేమించుకునేందుకు. మీ తల్లి తండ్రులను త్వరగా ఈ పెండ్లికి ఒప్పించి నాకు చెప్తారు కదూ." అని లేచి నిల్చుంది.

"ప్రొద్దు పోతుంది– మరి నేవెళ్తా," అని జవాబుకు ఎదురు చూడకుండ చక, చకా నడుచుకుంటు పోయింది.

ఒక నిముషం రామకృష్ణ నిర్ఘాంత పోయి అలా కూర్చుండి పోయేడు. తరువాత గతుక్కుమని పరుగెత్తి నవనీత వద్దకు చేరేడు. నవనీత ఆగి చిరునవ్వుతో ఏమిటని కండ్లతోనే ప్రశ్నించింది.

"మరేంలేదు– మీ పేరు చెప్పేరు కాదు? మీరు అడగందే!

"పోని ఇప్పుడు కోరుతున్నాను– చెప్పండి"

"నవనీత– మా ఇంటిపేరు నండివాడ. బి.ఎస్.సి. పాసయేను. ఆరు నెలలైంది ఆ స్కూల్లో లెక్కల టీచరుగ టెంపరరి ఉద్యోగం చేస్తున్నాను– వస్తా," అని. కదలిపోయింది.

రామకృష్ణ నివ్వెరబోయేడు. తను ఏదో సరదాగా ప్రేమించుకుందాం అనుకున్నాడు గాని ఈ పంతులమ్మేమిటి మొదటి నుంచి పెండ్లని గోలపెడుతోంది. మనిషి ఆకర్షణీయంగ, అందంగ ఉంది కాని పెండ్లి చేసుకోడం ఎలా? హిరణ్య కశిపుడి లాంటి తన మేనమామ ఒప్పుకుంటాడా? రజని రభస జరిగేక తనకు పెండ్లిపై మోజు పోయింది.

అంతే మరి రామకృష్ణ ఆ అమ్మాయి పని చేస్తున్న స్కూలు పరికి పోలేదు.

రామకృష్ణ చిల్లర మల్లర తిరుగుళ్ళు తిరుగుతున్నాడని రామకృష్ణ గార్డియన్ అయిన మేనమామ నరసింహంకు తెల్సిపోయింది. ఇక్కడే ఉంటే తప్పక చెడిపోతాడని, ముఖ్యంగ వాడి చుట్టు, వాడి డబ్బు చుట్టు పరిభ్రమిస్తున్న ఆ స్నేహితులకు దూరంగ పోతేగాని వాడు బాగుపడడని ఓ నిర్ధారణకు వచ్చేడు.

అందుకే అలహాబాదు వెళ్ళి తనకు తెల్సిన కొంత మంది పలుకుబడి ఉన్న వ్యక్తుల్ని పట్టుకుని ఎమ్.ఏ., ఎల్.ఎల్.బి.లో రామకృష్ణకు సీటు సంపాదించేడు. (ఇంకా ఉంది)

సయ్యద్ మోడీపై దేవానంద్ చిత్రం



దేవానంద్ నిర్మించే ప్రతి చిత్రం ఏదో ప్రత్యేకతను, ప్రాముఖ్యతను సంతరించుకొని వుంటాయి. హిప్పీల సంస్కృతి మీద "హరేరామ హరేకృష్ణ" చిత్రాన్ని, దేశ బహిష్కృతులపై "దేశ్ పర్ దేశ్" చిత్రాన్ని, పత్రికా స్వాతంత్ర్యంపై "సచ్చేకా బోల్ బలా", క్రికెటర్లపై "అవ్వల్ నంబర్" అనే చిత్రాన్ని తీసి తనకంటూ ఒక ప్రత్యేకతను నిలుపుకున్నాడు దేవానంద్. ఇప్పుడు తన తాజా చిత్రాన్ని "సయ్యద్ మోడీ" హత్యకేసు ఆధారంగా నిర్మిస్తున్నాడు. ఆ చిత్రం పేరు "సాక్రోర్". టెన్నిస్ క్రీడాకారుడు మోడీ హత్యచుట్టూ ఈ చిత్ర కథ తిరుగుతుంటుందట. ఇంతకీ ఈ చిత్ర హీరో మరో టెన్నిస్ క్రీడాకారుడు "విజయ్ అమృతరాజ్"ట. దేవానంద్ బుర్రే బుర్ర మరి!

దిష్టి

వీరాజీ



కాలేజి సంగీతం పోటీలో ఫస్ట్ప్రైజ్ వచ్చిన కల్పన బహుమతి కప్పు తీసుకుంటూ వుంటే అభినందనల పరంపర, ఈలలు, చప్పట్లు, గోల మిన్నుముట్టాయి.

అది తీసుకుని మహదానందంగా, స్నేహితురాలు లతతో యింటికి బయలు దేరింది కల్పన.

లత యిల్లు కల్పన యింటి మీదుగా వెళితేనే దగ్గర. అందుకే లత తన రిక్షాలో ఎక్కించుకుంది కల్పనని ..

కల్పనకు ప్రయిజు వచ్చిన కప్పుని చూస్తూ, "కప్పు చాలా పెద్దదేనే! దీన్ని చూస్తూ వుంటే- నాకు డిబేట్‌లో కూడా యింతకప్పు యివ్వక పోయారా? వెధవలు, అని కడుపుమంటగా వుందే." అన్నది లత నవ్వుతూ...

నా వెండికప్పు పెద్దదే... 'వళ్లో పెట్టుకుంటే, బరువు కూడా వుందే. కల్పన నిట్టూర్చింది... "నీకేం తక్కువే. అన్నీ వున్నాయి. కావాలంటే మనం ఈ కప్పును ఎక్స్‌ఛేంజి చేసుకుందామా?" అంది.

"వద్దులే- అంత మాటన్నావ్. అదే చాలు- మీ అమ్మ, నాన్న చూసి ఎంత మురిసిపోతారో. తీసుకుపో. ." అంది.

రిక్షాని జంక్షన్‌లో ఆపేసి దిగిపోయింది కల్పన... లత "ఇంటిదాకా వచ్చి దింపి పోతానబ్బా!" అన్నా కూడా వద్దని వారించి, "ఎంతబ్బా! నాలుగడుగులే కదా! నేవెళతాలే-" అంటూ వెళ్లిపోవటం కల్పన కలవాటే!

నిజానికి కల్పనకి అలాచేయడం యిష్టం లేదు. తన ఫ్రెండ్స్ తన యింటికి రావాలనీ, ఫ్రెండ్స్ యిళ్లకు తను వెళ్లాలని వుంటుంది కానీ, ఇంటిదగ్గర పరిస్థితులు అలాంటివికావు. ఒక్కొక్కసారి ఆశ్చర్యపోతూ వుంటుంది "ఈ బి. ఎ. ఫైనలియర్ దాకా నేనెట్లాగ వచ్చానురా భగవంతుడా," అని. తండ్రి కామేశం యింట్లో వున్నాడేమో, చూడలేని దృశ్యాలేమైనా ఎదురౌతాయేమోనని బెదురుతూనే గుమ్మంలో అడుగుపెట్టింది కల్పన..

మరొకరైతే, అంత పెద్ద బహుమతి వచ్చినందుకు రెక్కలు కట్టుకొని, బోలెడు ఉత్సాహంగా, యింటికివచ్చి- అమ్మవొళ్లోనో, నాన్న చేతుల్లోనో దాన్ని పెట్టి... ముద్దులు కురిసేవారు- కాని కల్పనను చూస్తూనే- ఏడుస్తున్న తమ్ముడూ, చెల్లీ, పదేళ్లరాంబాబు, ఎనిమిదేళ్ల సరళ వచ్చి, ఆమె కాళ్లకు చుట్టుకున్నారు.

తండ్రి కామేశం, తల్లి శారదమ్మా ఘర్షణ పడుతున్నారు. కామేశం కొంచెం చదువుకున్నవాడే- చేస్తున్న ఉద్యోగం కూడా గుమస్తాలాంటి వుద్యోగమేకాని... దుర్వ్యసనాలపుట్ట. సాయంకాలమైందా... అతను అలగాజనంతో కలసిపోతాడు. త్రాగడం, పేకాడటం, ఈ రెంటిలో ఏది లేకపోయినా, అతడు నీళ్లలోంచి బైటకి తీసిపారేసిన చేపలాగా గిలగిల్లాడి పోతాడు. ఒకోసారి కూలీ నాలీ చేసుకుంటూ- బ్రతికేవాళ్లపాటి సంస్కారం కూడా ఉండదు. కల్పన కిదేమీ కొత్తకాదు. రాంబాబుని, సరళని బుజ్జగించింది.

"చూడమ్మా! చూడుబాబూ! నాకెంత మంచి బహుమతి వచ్చిందో... యిదో వెండికప్పు.. దీన్ని అక్కడ బల్ల మీద పెట్టండి" అంది కల్పన.

కామేశం శారదమ్మను, అంతక్రితమే జుట్టు పట్టుకుని, మెడలువంచి, వీపుమీద గుద్దినట్లున్నాడు- ఆమె కూలబడి నీళ్లునిండిన కళ్లతో భర్తని విషపు పురుగుని చూసినట్లు చూస్తున్నది. "దీని సిగదరగా... దీన్నేనాడు కట్టుకున్నానో- ఆనాటినుంచి నాకు దరిద్రం పట్టుకురది. ఛీ.. ఛీ.. ముష్టిముండా కొంప. ఎప్పుడు చూసినా, "తేరా! తే! గాడిదకొడకా!" అంటారే తప్ప ఒక్కనాడు యింటికి వచ్చేసరికి మన శ్శాంతి కలిగేలా అఘోరించి ఏడవరు... వెధవమూక-"

కామేశం యింకా తాగి రాలేదన్న మాట! మాట తడబడటం లేదు... భాష ఇంకా కొంచెం వినటానికి వీలుగావుంది.

ఛీ... ఛీ... పెళ్లీడు కూతురుంది. ఇంకా మొహానికి సిగ్గులేదు... పెళ్లాన్ని కొడతారు. పైగా నేనేం ఉద్యోగం చేస్తున్నానా? లేకపోతే- అత్తారూ, అమ్మగారూ వదిలిపోయిన లంకెబిందెలు వున్నాయా? నన్ను పీక్కుతినకపోతే వెధవ తాగుడూ, జూదం మానేయరాదూ... శారదమ్మ గొంతేమీ చిన్నదికాదు.

"అబ్బ! మహా పతివ్రత చెప్పింది కదా అని మానేస్తారే! పగలంతా నీకోసం, నీ సంతానంకోసం చాకిరీ చేసేది చాలక సాయంకాలం అలా క్లబ్బుకి పోయొస్తే... నీ అబ్బముల్లె పోయినట్లు గోలెడతావ్, పైగా గుల్లమంతైంది

అడపిల్ల... యిదే మొగాడైతే, ఈ పాటికి చేతికందేవాడు దాన్నేమో కాలేజీకి తోల్తావ్,- ఏం? ఎందుకూ? ఏదైనా దుకాణంలో సేల్స్ గరల్‌గా పారేస్తే అదో వంద తెచ్చిపోసేదిగా నీ చేతిలో-"

నాన్నా! యింకా మీరు దయచేసి కొట్టుకోకండి. నేను పరీక్షలు రాయడాన్కి యింకా నెల్లాళ్లే టైముంది. అంతే... ఆ తర్వాత, నా పొట్టతిప్పలు నేనే పడతాన్లే.. ప్లీజ్! నువ్వు అమ్మని చావచంపక బయటికి పో.. ఆవిడకసలే గుండె దడకూడా వుంది-" కల్పన కోపంగా కసిరింది. "ఆహా హా! గుండె నొప్పట! అయితే ఓ అయిదు రూపాయలిలా పారేయమను... రాత్రికి పాతిక చేసుకొస్తాను..."
"ఛీ... ఛీ! కన్నకూతురితోనా మీరిట్లా..."
అంటూ శారదమ్మ అడ్డురాగా, కామేశం- 'ధూ' అంటూ చీదరించుకున్నాడు.

ఆఫ్టరాల్ ఫైవ్‌రుపీస్‌కి మొహం వాచాడీ కామేశం.. లాభంలేదు. నాకు క్లబ్బులో పరువుదక్కదీవాళ. సరే, ఏదో



ఒకటిలా పారేయ్," అంటూ అరిచాడు.

అంతలో కల్పనకి బహుమతి వచ్చిన కప్పు చూసాడు వెంటనే మెత్తబడిపోయాడు "అమ్మా! కల్పా! ఏంటే యిది? వెండి పూతకాబోలు! ఔనా? మనదేనా? ఎవరేనా ఎరువిచ్చారా?" అన్నాడు వెండి కప్పుని చేతిలోకి తీసుకుని.. కల్పనకి గ్రుడ్లలోకి నీళ్లు చిప్పిలి వచ్చాయి కాని, లోపల లోపలే దుఃఖం అదుముకుని- "అది నాకివాళ కాలేజీలో యిచ్చిన బహుమతి అమ్మా!" అంది తల్లి వేపు తిరిగి

"మాామ్మే! నా తల్లే! నా అందాల బొమ్మే!" అంటూ శారదమ్మ లేచి, బిడ్డ దగ్గిరగావచ్చి తలనిమిరింది. కామేశం ఎంతో ప్రసన్నుడైనాడు...

"భలే బాగుందమ్మా! వస్తా... ఇప్పుడే మా ఫ్రెండ్స్‌కి చూపెట్టి-" అంటూ కప్పును చంకన బెట్టుకుని రివ్వున బయటికి వెళ్లిపోయాడు, కల్పన వారించే ప్రయత్నం కూడా చేయలేనంత త్వరగా ఆ అమ్మాయికి వేలాది హర్షధ్వానాలు మధ్య లభించిన 'అమూల్య' కానుకను మూల్యంగా మార్చటానికి- జూదంలో పణంగా పెట్టడాన్కి పట్టుకుపోయాడు కన్నతండ్రి!

ప్చ్! పోనీ. కర్మ . అది తాకట్టుపెట్టి తాగేస్తాడు- యీ పూట నాన్న పోన్లే అలాగేనా తండ్రికి ఈ బిడ్డ కాస్తంత ఆనందం యివ్వగలిగాననుకుంటుంది..." అంటూ దుఃఖం పట్టలేక తల్లి వొళ్లో తలదూర్చి బావురుమని ఏడ్చేసింది కల్పన.

శారదమ్మ ఏమంటుంది?

అంతా మన ఖర్మ తల్లి! యీ పాడుబుద్ధులు రోజు రోజుకీ ఎక్కువై పోతున్నాయి యీాయనకి.. మన సరళ పుట్టక మునుపు అఖరికి సిగరెట్ కూడా ముట్టి ఎరగరమ్మా, అంటూ భర్త అవలక్షణాలను కూతురు దగ్గరే దాయాలని యత్నం చేసింది

"తెస్తారులే తల్లి! కప్పు అయనేం చేసుకుంటారు. నా బంగారు తల్లికివాళ ఎంత దిష్టి తగిలిందో... లే.. ఓసారి ఉప్పు దిగదుడిచి పారేస్తా"- నంది శారదమ్మ.

కల్పన వెలితిగా నవ్వింది.

"ఎందుకమ్మా... వుండనీ... ఆ వుప్పుకూడా దండగెందుకు? పిల్లలకి మజ్జిగలోవేసి యిద్దువుగాని.. నాలాంటి మొద్దుకి రాగవిరాగేలే వుండవు.. యింక దిష్టి కూడానా?" అంది. తన కుమార్తెకి లభించిన అమూల్యమైన బహుమతిని మూల్యంగా మార్చుకునే తండ్రి కామేశం ఫొటో- అతని చిన్ననాటి దొకటి గోడకు వేలాడుతూ వుంటే దాన్ని చూసి కల్పన నోటి చివరిదాకా వచ్చిన తిట్లన్నీ అతికష్టం మీద అపుకుని బరువుగా నిట్టూర్చింది.

"నాకు దేవుడిచ్చిన కమ్మని నా కంఠం అనే బహుమతిని మాత్రం లాక్కోవులే నాన్నా!" అనుకున్నది భారంగా! ఆ కమ్మని వరానికి కామేశం దిష్టి తగలగలదా? ●



మానసికాం రుగ్మతలకు

అందుకే డోంట్

ప్రతి మానవునికి జీవితంలో వొడిదుడుకులనేవి సహజం. కాని ఆ వొడిదుడుకులను దృఢచిత్తంతో ఎదుర్కోగల ఆత్మ సంయమనాన్ని ప్రతివొక్కరూ అలవరచుకోగలగాలి. లేకుంటే మానసికాందోళనతో కృంగి, కృశించిపోతాం. ఈ మానసికాందోళన మనశ్శాంతిని, సుఖసంతోషాలను హరించివేస్తుంది. దుర్బల మనస్కులను జీవితకాలమూ ఈ మానసికాందోళన పట్టి పీడిస్తుంది. ఈ రోజుల్లో ప్రతివొక్కరూ ఏదోవొక సమయంలో తరచుగా మానసిక వత్తిడికి లోనవుతున్నారు.

మానసికాందోళన ఎన్నో రకాలుగా వుంటుంది. అన్నిరకాలు నష్టదాయకమైనవి కావు. కొన్ని సమస్యల విషయంలో పొందే మానసికాందోళన, ఆ సమస్యలను వొక ఛాలెంజ్‌గా తీసుకునేట్లు చేస్తుంది. కొన్ని సమయాల్లో పొందే మానసికాందోళనతో మనిషి కృంగిపోతాడు.

అసలు ఈ మానసికాందోళన ఎందుకు కలుగుతుంది? ఏదైనా సమస్య వచ్చినపుడు విపరీతంగా ఆందోళన చెంది, నిరాశ నిస్పృహలకు గురయి, ఇంక ఎవరూ దీని బారినుండి బయటపడేయలేరు అనే భయం, ఏమౌతుందోననే అనుమానం, ఇవి ఒక వ్యక్తికి మానసికాందోళన కలగటానికి కారణాలు. అలాంటప్పుడు ఆ వ్యక్తికి ఆ సమయంలో ఎవరు కనిపిస్తే వారితో ఆవేశంతో తన ఆవేదన వెళ్లగక్కుకుంటాడు.

మౌలికంగా అసలు మానసికాందోళన అనేది, మీ మానసిక వత్తిడికి మీ మనసు యొక్క స్పందన. కాని ఈ మానసికాందోళన అనేక ఇతర శారీరక రుగ్మతలకు కారణమవుతుంది. మానసికాందోళనతో వున్న వ్యక్తి శరీరం యుద్ధంలో సైనికుడు తుపాకీతో శత్రువును ఎదుర్కోవటానికి ఎలా సిద్ధంగా వుంటాడో, అలాంటి స్థితిలో వుంటుంది. ఈ సమయంలో రక్త ప్రసరణ త్వరితంగా జరుగుతుంటుంది. శ్వాసకూడ త్వరత్వరగా పీల్చుకుంటారు. అడ్రినలాన్ అనే హార్మోను ఎక్కువ వుత్పత్తి అయి, రక్తంలో కలుస్తుంది. కండరాలు పోరాటానికి సిద్ధంగా వుండే స్థితిలో వున్నందున, వాటికి ఎక్కువ రక్తప్రసరణ అవసరమవుతుంది. అందువలన రక్తం ఎక్కువ వుత్పత్తి అవవలసి వస్తుంది. ఈ మార్పులన్నీ శరీరంలో జరగటం, శరీరంలో ఎక్కువవేడికి కారణమవుతుంది. దానితో చెమట ఎక్కువవుతుంది. శరీరంలో తగు మోతాదులోనే రక్తం వుంటుంది కానీ కండరాలకు ఎక్కువ రక్తం అవసరమవుతుంది. మిగతా శరీర భాగాలకు తగినంత రక్త ప్రసరణ జరగదు. ఇలా ఎక్కువసేపు మిగతా శరీరభాగాలకు తగినంత రక్తప్రసరణ జరగకపోతే స్పృహతప్పి పడిపోతారు.

అలాగే ఈ మానసికాందోళన ఎక్కువకాలం వుంటే, ఎన్నో నష్టాలకు కారణమవుతుంది. మానసికంగా వత్తిడి ఎక్కువయిన కొద్దీ తీవ్రమైన తలనొప్పి, కండరాల నొప్పులు, ఛాతీనొప్పి, మొదలైనవి వస్తాయి. తల తిరగటం, నోరెండిపోవటం, శ్వాస సరిగా ఆడకపోవటం, ఆస్త్మా, చర్మ వ్యాధులు యిలాంటివన్నీ మానసికాందోళన వలన సహజంగా వచ్చే జబ్బులు. జీర్ణక్రియకు సరిపడ రక్తప్రసరణ జరగనందున కడుపునొప్పి, విరోచనాలు, అల్సర్ లాంటి వ్యాధులు రావచ్చు. అందువలనే ఒక టీనేజర్ పరీక్షలకు ముందు, మానసిక వత్తిడికి లోనయి వాంతులు చేసుకోవటం, టెన్షన్‌తో ఎక్కువ పనిచేసి, పార్టీకి కావలసిన ఐటమ్స్ తయారుచేసిన గృహిణి 'మైగ్రేన్' తలనొప్పితో బాధపడటం, ఇంట్లో ఏదైనా గొడవ జరిగి కొద్దిరోజులు అశాంతిగా వున్నప్పుడు ఆ గృహిణి విరోచనాలతో బాధపడటం లాంటివి చూస్తుంటాము. ఋతు సమయానికి ముందుకూడ చాలామంది స్త్రీలు మానసికాందోళనకు గురవుతారు. ఈ మానసికాందోళన నిద్రలేని రాత్రులకు, చికాకుకు కారణమవుతుంది. శరీరబరు

దోళన అనేక హేతువు!

వర్రీ బి హ్యాపీ



వులో తేడాలు రావచ్చు. లైంగిక కోరికలు తగ్గిపోవటం, ఎక్కువగా తినటం, ఆకలి లేకపోవటం, ఇలాంటివెన్నో రాస్తే పెద్ద లిస్టే తయారవుతుంది.

దీనికి పరిష్కారమేమిటి? ప్రతివా క్కరూ నేనెందుకింత మానసికాందోళనకు గురయ్యాను? ఎలా దీనిని అధిగమించాలి? అని దృఢంగా అనుకోవాలి. ఆ సమస్యను గూర్చి ఎక్కువ ఆలోచించి భయపడకూడదు. ఇది నా మనశ్శాంతిని, ఆరోగ్యాన్ని చెడగొట్టుకునేంత పెద్ద సమస్యా? అను కోవాలి. నిజంగానే అంత పెద్దసమస్య అయితే దానికి తగిన పరిష్కారాన్ని గూర్చి ఆలోచించాలి. అంత పెద్ద సమస్య కానట్లయితే దాని గురించి బుర్రపాడుచేసు కోవటం తెలివితక్కువ అని గుర్తించాలి.

రోజూ వారి జీవితం వొక క్రమశి క్షణతో వుండేట్లు చూసుకోవాలి. ఒక క్రమపద్ధతి కల రొటీన్‌లో మనశ్శాంతి వుంటుంది. అది అనిశ్చితంగా వున్న మీ జీవితానికి సమస్థితి కలుగజేస్తుంది. మీ రొటీన్‌లో శారీరక, మానసిక, లేక ఆధ్యాత్మికమైన చైతన్యం కలుగచేసే ఏదో వొక ప్రయత్నం తప్పనిసరిగా వుండాలి. శారీరక వుత్సాహం కలగటానికి వ్యాయామం చేస్తే మంచిది. వ్యాయామం అంటే కసరత్తులే కానక్కరలేదు. త్వరత్వరగా నడవటం, పరుగెత్తటం, బలమైన పనులు చేయటంలాంటివికూడా వ్యాయామం క్రిందకే వస్తాయి.

మీకు యిష్టమైన పనిలో అంటే అది నటకానీ, కుట్టుపనికానీ, తోటపని కానీ ఏదేనా సరే దానిలో నిమగ్నమైపోతే మీ సమస్యలను గూర్చి చింతించటం మరిచిపోతారు. మీరు ఎప్పుడూ చేయటానికి బద్ధకించే పనులు (స్టోర్ రూమ్ క్లీన్ చేయటం లాంటివి) చేస్తూ మీ మనస్సును ఆ విషయం మీదకి మరల్చండి. మీ మనసు వేరే విషయాలమీదకు మళ్లి, ఆందోళన చెందటం తగ్గుతుంది.

మీ ఆందోళన గూర్చి, మనసులో మాట ఎవరికీ చెప్పకోకుండా వుండటం గొప్పదనమూకాదు, ఆరోగ్యకరమూ కాదు. చివరకి ప్రెజర్‌కుక్కర్ కూడా, సగిలి ముక్కలవ్వకుండా వుండాలంటే మధ్య మధ్య అది గ్యాసును రిలీజ్ చేస్తుంది. కాబట్టి మీ బాధలు, ఆలోచనలు దగ్గరివారితో పంచుకోవాలి. ఎవరూ ఆత్మీయులు, చెప్పకోదగినవారు లేరనుకొంటే, వొక పేపర్‌మీదయినా మీ మనోభావాలు రాసి, తరువాత కావాలంటే చింపేయండి. ఏదో విధంగా మీలోని వత్తిడి బయటపడాలి. మీలోనే దాచుకోగూడదు.

అంతేకాదు, మానసికాందోళన నుండి పారిపోవటానికి కాఫీ, సిగరెట్, ఆల్కహాల్, మత్తుమందులు లాంటివాటికి బానిస కాకూడదు. మానసికాందోళనవలన కలుగు వ్యాధులను వాటి మూలంకముగాని నయం చేసుకోవచ్చు. మీరు ఎందుకంతగా ఆ సమస్యను గురించి, ఆ వ్యక్తిని గురించి ఆ సంఘటన గురించి బాధపడుతున్నారు? దానికి జవాబు సకారణంగా, సమగ్రంగా వుందా? లేకపోతే దానికి సమగ్ర పరిష్కారమేమిటి? అని వొకటికి నాలుగుసార్లు ఆలోచించాలి. సమస్యనుండి పారిపోవటం పరిష్కారం కాదు. ఒకటికి పదిసార్లు ఆలోచిస్తే తప్పక పరిష్కారం కనుగొంటారు.

ఒక్కటి గుర్తుంచుకోండి. మనం మానవులు జీవిస్తున్న ప్రపంచంలో వున్న మానవమాత్రులం. ఒడిదుడుకులన్నవి ప్రతి వొక్కరి జీవితంలోనూ సహజమైనవే. కాకపోతే ఎవరి సమస్యలు వారివి. ఒక ఎల్లయ్య, ఒక పుల్లయ్య వారి వారి సమస్యలు పరిష్కరించుకోగలిగినపుడు మీరు మీ సమస్యను ఎందుకు పరిష్కరించుకోలేరు? మీ సమస్యకంటె మీరు గొప్పవారు! కావలసిందల్లా మనోదృఢత్వం. అది వుంటే మీ సమస్యలను మీరు అధిగమించగలరు.

-జె. శాంతి

ఆకలి లోకం

మౌళి

కొందరి జీవితాలు కొన్నిటితో తృప్తి పడతాయి. మరికొందరి జీవితాలు ఇంకొన్నిటితో తృప్తి చెందుతాయి.

కాని అందరి జీవితాలు అన్నిటితో తృప్తి, సంతృప్తి చెందడం అనేది అసంభవం-

ఆ రోజు వుదయమే సుబ్రమణ్యంకి మెలుకువ వచ్చింది. మెలుకువ రావడంతోనే అతని మనసుకి శుభ సూచకంగా తోచింది-" ఎందుకా-?" అనే ఆలోచనలతో సతమతమవుతూ కళ్ళు తెరిచేడు-

అప్పుడే తెలతెలవారుతోంది. ఇంకా సూర్యోదయం కాలేదు- పక్షుల కిలకిలా రావాలతో కలవరం చేస్తున్నాయి.

రెండు చేతుల్ని తలక్రింద పెట్టుకుని పక్కకి తిరిగి పడుకున్నవాడల్లా వెల్లకిలా ఒరిగి, ఆ పూరి గుడిసె వాసాలని చూస్తున్నాడు సుబ్రమణ్యం.

అది పేరుకు గుడిసె అయినా కాస్త పెద్దగానే వుంది. అందులో ఓ మూలకి మంచం, అందులో పడుకుంది ముసలవ్వ- ఆగి ఆగి దగ్గుతూ తెరలు తెరలుగా దగ్గుతోంది.

అది రోజూ భరిస్తున్న అతను మళ్ళీ కళ్ళు మూసుకున్నాడు-

నిముషంపాటు నిశ్శబ్దమైన మౌనం తరువాత అతని మనసు పూర్తిగా తేలికైన భావన- తనువు సొంతం అధీనంలో వున్నట్టు...

"ఎందుకో:..." మరోసారి తనని తాను ప్రశ్నించుకున్నాడు సుబ్రమణ్యం. చాలా సేపటినుండీ ఆలోచిస్తున్నా దొరకని సమాధానం- అసలు తన జీవితంలో ఇలాంటి అనుభూతి అస్సలు ఎదురు కాలేదు.

అలాంటి ఈ రోజూ?

"అహ్హాహ్హాహ్హా... బిగ్గరగా కడుపులోని ప్రేవులు పగిలిపోయేలా దగ్గసాగింది ముసలవ్వ.

ఏం రోగమో ఏమో? అయిదు సంవత్సరాలనుంచి మంచంలో పడివుండి దగ్గుతూనే వుంది. "తొందరగా ప్రాణం పోయినా బావుండు" చాలా సార్లు తనని తాను నిందించుకుంటు అసహ్యించుకునేది ఆమె.

పొద్దున లేచింది మొదలు రాత్రి వరకు కార్పెంటింగ్ పని చేస్తుంటాడు సుబ్రమణ్యం. అందుకు ఫలితం ముట్టేది మాత్రం చాలా తక్కువ. మధ్యలో మేస్త్రీ అజమాయిషి- జీవితంలో 'పని' అనేదే అతనికి తెలుసు. ఎప్పుడో రాత్రి పది గంటల వరకు గుడిసె చేరుకుంటే, గంజి మెతుకులు సిద్ధంగా వుంటాయి- ఆవురావురుమంటు తినగానే ముంచుకు వస్తుంది నిద్ర. మరో ఆలోచనకు తావివ్వకుండానే పడుకోవడం-

మళ్ళీ వుదయం పని-పని-

ఇదీ దిన చర్య-చర్విత చరణం-

"సుబ్రమణ్యం. ఒరే సుబ్రమణ్యం..." వాకిలి వూడుస్తున్న అతని తల్లి పిలిచింది.

వాస్తవంలోకి వచ్చిన అతను తల తిప్పి గుమ్మం వయిపు చూసేడు.

తెల్లారింది.

వాకిట్లో ఏటవాలుగా పడుతున్న సూర్యకిరణాలు, రోడ్డుమీద జన సంచారం-

"...పనికి పోవట్రా... పొద్దు బాగా ఎక్కింది..." ఆమె మాటల్లో అధికారం, హెచ్చరిక, కల్లాపి చల్లుతూ అంది.

ఆ మాటలు అతని మనసులో చలనాన్ని రేపేయి. లేచి కూర్చుంటుంటే ఆలోచనలు మళ్ళీ దాడి చేస్తున్నాయి. మళ్ళీ అదే జీవితం- పనీ- పనీ గానుగెద్దు జీవితం-

"ఏమైంద్రా" ఈ సారి ఆమె కంఠంలో తీవ్రత హెచ్చింది.

"తప్పదు- ఇక తప్పదు. పనికి వెళ్లాల్సిందే" మనసులోనే మదనపడుతూ లేచి గుడిసె ముందుకు వచ్చేడు-

ఈ నాగరిక జనులు జీవన సమరంలోని పోరాటానికి పరుగులు తీస్తున్నారు.

చీపురు కట్టని ఓ మూలన పారేసి అతని దగ్గరకు వచ్చి అడిగింది ఆమె. "ఇయ్యాల నీకేమైందిరా?"

అతని మనసులోని భావం- అర్థంకాని ఆ తల్లి ఆవేదన, అందులోంచి వస్తున్న ఆప్యాయతతో మళ్ళీ అడిగింది "పని కెల్లకపోతే అవ్వకు మందులు దొరకవురా".

చెర్నాకోలతో చెళ్ళున కొట్టినట్టు అతని మనసు స్తబ్ధంగా మారింది. మరో మాటకి అవకాశం ఆమెకి ఇవ్వకుండా ముఖం కడుక్కుని గుడిసెలోకి నడిచేడు సుబ్రమణ్యం.

పది నిముషాలలో కాలకృత్యాలు తీర్చుకున్నాడు. ఉదయమే నిద్రలేచి

మూడు ఇండ్లలో పనిచేసి అక్కడక్కడ మిగిలిన సద్ది అన్నాన్ని తీసుకు వచ్చింది ఆమె- దాన్ని తిని లేచేడు అతను.

స్నానం చేయకుండానే రెండో చొక్కాని మార్చుకుంటున్నాడు మౌనంగా.

అతని మౌనాన్ని భరించలేని ఆమె తను చేస్తున్న పనిని ఆపి మరొకసారి అడిగింది- "సుబ్బు... మాట్లాడవేందిరా?" ఆమె మాటల్లో కరుణరసం హృదయం నిండా ప్రేమ నిండుకుంది.

అంతవరకు ఎంతో గాంభీర్యంగా వున్న అతను ఇక మనసు ఉబలాటాన్ని చంపుకోలేక "అమ్మా... నాకు... నాకు... సంతోషంగా వుందే" చెప్పిన అతను విసురుగా బయటకి నడిచేడు.

ఒక్కసారి నోరు తెరిచింది ఆ తల్లి.

"ఆ" అంటు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేయబోయిన ఆ ముసలవ్వ దగ్గడం మొదలెట్టింది.


* * * * *

రోడ్డు పక్కన నడుస్తున్నాడు సుబ్రమణ్యం. వాహనాలు రొద చేస్తూ వెళుతున్నాయి. నడిచి వెళుతున్న జనాలలో సైతం వేగం వుంది.

అతని మనసునిండా తేలికభావం, కొత్తగా రెక్కలొచ్చిన పక్షిలా- ఏదో తెలియని ఆహ్లాదం- అతని పద్దెనిమిదేళ్ల వయసులో ఇలా కలగడం మొట్టమొదటిసారి.

"ఎందుకూ?"- అన్న ప్రశ్నని సవాలక్ష సార్లు వేసుకున్నా సమాధానం శూన్యం.

చాలా మందికి ఎప్పుడో ఒకప్పుడు ఏదో ఒక సమయంలో సంతోషం కలగడం సంభవిస్తుంది. ఎందుకని ఆలోచించినా అర్థం కాదు- కాని కారణం అనేది అంతర్గతంగా వుండి వుంటుంది.



ఆలోచించడం వృధా ప్రయాస అనుకుని నడుస్తూనే నిక్కరు జేబులు వెతికాడు సుబ్రమణ్యం. చేతి వ్రేళ్లకి మూడు రూపాయి బిళ్లలు తగిలేయి.

ఏం చేయాలి?"

సుబ్రమణ్యంకి వయసు పెరుగుతున్నదే గాని బుద్ధి పెరగట్లేదు- తోడుగా తనువులో వస్తున్న మార్పుకి తనో మగాడి నన్న విషయం కూడా పట్టించుకోవట్లేదు- అందుకే ఇంకా నిక్కర్లు వేసుకుంటాడు-

ఉంగరాల జుట్టుని దువ్వుకోడు- ఛాయ నలుపు ముఖంలో చిన్ని కళ్లని, నిగనిగలాడే బుగ్గల్ని- నూనూ లేత మీసాల్ని పొడవాటి ముక్కుకి మెరుగులు దిద్దుకోడు-

పుట్టింది- పెరుగుతున్నది మహానగరంలోనే అయినా- ఎక్కడో

ముఠికి కూపంలో జీవన పోరాటం సాగిస్తుండడం వలన నూతన పద్ధతులు ఒంటబట్టలేదు–

అయితే ఈ మధ్యన సుబ్రమణ్యాంని ఓ సమస్య వేధిస్తోంది– రోజూ పనికి వెళుతూ వస్తున్న దారిలో చూస్తున్నాడు–

చాలా మంది– వారి వారి మిత్రులతో హోటల్ కెళ్ళి 'టీ' తాగుతూ కబుర్లు చెప్పుకుంటు సరదాగా నవ్వుకుంటు, పాన్ వేసుకుని సిగరెట్స్ త్రాగడం–

అప్పుడప్పుడు తనూ అనుకుం టుంటాడు– "–మిత్రులు లేరునాకు– అయినా సరె నేను టీ త్రాగ లేనా? కబుర్లు చెప్పే వాళ్ళు లేరు అయినా పాన్ తినలేనా–? ఆఖరికి ఒక్కసారి– కనీసం ఒక్కసారి సిగరెట్ త్రాగ గలనా–?"

"–ప్రతిరోజు సుబ్రమణ్యాం పని చేస్తుంటాడు– వారం వారం డబ్బులిస్తాడు మేస్త్రీ ఆ డబ్బులు కూడా తన చేతికి అందవు– అమ్మ వచ్చి తీసుకెళుతుంది– అవికూడా అవ్వ మందులకోసం– మరి నాకు

ఆకలి లోకం

డబ్బులెలా–?' ఆలోచిస్తుంటాడు–

"–అసలు అవ్వని బ్రతికించు కోవాలని అమ్మ కెందుకింత ఆరాటం–??" అతను చాలా సార్లు అనుకునేవాడు–

మేస్త్రీ మహా రాక్షసుడు– కనీసం ఒక్క రూపాయి కూడా (అప్పుగా కూడా) ఇవ్వడు– తోటి పనివారి బ్రతుకు తన కన్నా హీనంగా వుంది– అందుకే వారిని అడగను- చాలా సార్లు అనుకునే వాడు

దాంతో సుబ్రమణ్యాం కోరికలు కోరికలుగానే మిగిలిపోయేయి–

అలా నడుస్తూ ఆలోచనల్లో మునిగేడు అతను– ఈ మూడు రూపాయిల్ని కూడా అమ్మ చూస్తే తీసుకునేదే– కాని తనే జాగ్రత్తగా దాచుకున్నాడు– వాటిని ఎలా సంపాదించానన్నదే గొప్ప విషయం–

అది పది రోజుల కింది మాట–

ఆ రోజు రాత్రి పదిగంటల సమయం– గుడిసెకు బయలు దేరేడు సుబ్రమణ్యాం– చీకటిగా వుంది– అంతా నిశ్శబ్దం– కీచురాళ్ళ రొద తప్ప– మధ్య మధ్యన మినుగురు పురుగుల వెలుగు–

కొంత దూరం రాగానే ఓ కారు ఆగివుంది– దాని యజమాని ఎంతో శ్రమ పడుతున్నాడు– సుబ్రమణ్యాం గ్రహించి అన్నాడు– "నేను తోయనా సార్"

చప్పున తల తిప్పి చూసిన అతను –"సరె బాబు" అన్నాడు– అంత వరకు ఒక్కరు కూడా అటువైపు రాకపోవడంతో నిరాశ చెందిన అతనికి ఒయాసిస్సులో వాన చినుకులా సుబ్రమణ్యాం మాటలు అనిపించేయి–

అతను స్టీరింగ్ ముందు కూర్చున్నాడు–

సుబ్రమణ్యాం కారు తోస్తున్నాడు– కారు కదిలింది– సుబ్రమణ్యాం పట్టుదలతో తోస్తున్నాడు– కారు ముందు కెళుతోంది– ఆయాసం పెరుగుతోంది– శ్వాస భారంగా వస్తోంది– కారు అతి కష్టం మీద కదులుతోంది–

సుబ్రమణ్యాం తనువంతా చెమట

శ్రీదేవి పెళ్ళి...? వ్యవహారం



శ్రీదేవి- అశోక్- అమృతరాజ్‌ల పెళ్ళిని గురించి యిటీవల చాలా పత్రికల్లో రకరకాలుగా సమాచారం వచ్చింది ఈ వ్యవహారంగురించి శ్రీదేవిని అడాతే, 'మా అమ్మ అమృతరాజ్ వాళ్ళని యింత వరకు ఈ విషయమై కలవలేదని, వాళ్ళు కూడా ఈ విషయం ప్రస్తావించ లేదని, ఈ వివాదంలో అమృతరాజ్‌ను లాగటం చాలా బాధాకరంగా వుందని' అన్నది కాని అశోక్ అమృతరాజ్ మాత్రం శ్రీదేవిని కలసి ఐదు నిముషాలు ముచ్చటించానని చెప్తున్నాడు, అది ఏ విషయమో చెప్పకుండా ఇంతకీ అసలు సంగతి ఎవ్వరూ బయట పెట్టటంలేదు

పట్టేసింది– చేతులు కాళ్ళు వణుకుతున్నాయి– శక్తి క్షీణిస్తోంది–

దాదాపుగా రెండు వందల గజాల దూరం తోయడంతో కారు స్టార్టు అయ్యింది– ముందుకు తూలబోయి నిలదొక్కుకున్నాడు సుబ్రమణ్యం–

కారు రివర్సు తీసి– – థాంక్స్ బాబు– చిల్లరలేదు– మళ్ళీ కారు ఆగుతుందో ఏమో?– ' చెప్పిన అతను మూడు రూపాయి బిళ్ళల్ని సుబ్రమణ్యం చేతిలో పెట్టి కారుని ముందుకు పోనిచ్చేడు–

సుబ్రమణ్యం తనువు కూలబడి పోయింది నిస్సత్తువగా– కారు వయిపు చూస్తుండి పోయేడు– అతని మనసులో మనుషుల మనస్తత్వాలు– అభిమానాలు– అవసరాలు– అంతర్యాలు కదులుతున్నాయి–

* * * * * *

నడుస్తున్న సుబ్రమణ్యం ఆగి పోయేడు–

ఎదురుగా అందమైన అద్దాలతో 'హోటల్– మామూలు ఖరీదైన హోటల్–

–టీ తాగితే– – డబ్బులు ఎంతో –?'

– సిగరెట్ కూడా వస్తుందా– అంత మందిలో తనూ ఒకడుగా కూర్చుని– టీ తాగితే–? ఆలోచిస్తున్నాడు–

–"తన మేస్త్రీ చెప్పగా విన్నాడు– ఇలాంటి హోటల్లో టీ ఖరీదు రెండు రూపాయలుట– బావుంటుంది– సిగరెట్ కూడా తాగొచ్చు– – నిముషం తరువాత మంచంలోని అవ్వ గుర్తుకు వచ్చింది– అంతే– అతని మనసు స్తబ్దంగా మారింది–

రెండు నిముషాలు సంఘర్షణ జరిగిన తరువాత– ఛీ ఛీ వెధవ బ్రతుకు–! కనీసం టీ తాగాలన్నా సాధ్యంకాని బ్రతుకు–! నా బ్రతుకే వ్యర్థమైంది– అసలు నేనెందుకు పుట్టాను–?

అంతే–

అతనిలో మొదటిసారి నిర్వేదం మేల్కొంది

చాలా సేపు మౌనంగా నిల్చుండి పోయేడు–

మరో రెండు నిముషాల తరువాత గుడిసెని చేరుకుని ఎదురుగా వస్తున్న 'అతని తల్లిని అడిగేడు– "అమ్మా– నన్నెందుకు కన్నావే–

ఆ హఠాత్పరిణామానికి ఆశ్చర్య పోయిన ఆమె నిర్వీర్యంగా చూస్తుండి పోయింది–

– అమ్మా– అమ్మా– నన్నెందుకు కన్నావే– అతనిలో నిరాశావాదం మొండి పట్టు పట్టడంతో పిచ్చాడిలా అరుస్తూ ఆమెని కుదిపి వేస్తున్నాడు–

నిస్సహాయురాలైన ఆ తల్లి హృదయం సగిలి ద్రవించి పోతూంటే ఆమె రెండు కన్నుల్లోంచి నీరు ధారగా కారుతూ–

నాన్నా– నా కన్నా– ఈ దుర్నీతి లోకంలో నా కడుపు మంట చల్లార్చుకునేందుకు ఓ మగాడి వేడి ఆకలి తీర్చేనురా– ఆ ఫలితంగా నీవు నా కడుపున పడ్డావురా– అంటూ నేల మీదికి జారేయి–

మంచంలో దగ్గుతూ చావుకోసం ఎదురు చూస్తున్న ముసలవ్వ ఆ మాటలు విని తనలో తాను కుమిలి పోతూ అనుకుంది– –"అమ్మా– నా తల్లి– నన్నూ ఓ దుర్మార్గుడు బలాత్కరించేడమ్మా– ఆ ఫలితమే నీవు నా కడుపున పడ్డావు–

సుబ్రమణ్యం అలసటగా కుప్పగా కూలిపోయేడు నేల మీద– ఆ తల్లి అలాగే నిశ్చేష్టురాలై వుండిపోయింది– ఆ ఇద్దరి తల్లుల హృదయ ఘోష అతనికెలా అర్థం అవుతుంది– బహుశ అర్థం కాదేమో–?

చాలా సేపటి తరువాత సుబ్రమణ్యం లేచి కళ్ళు కడుక్కుని గుడిసెలోంచి బయటకి వచ్చి పనికోసం బయలు దేరేడు– అప్పుడనుకున్నాడు– నా బ్రతుకు వ్యర్థమైంది కాదు– దాన్ని సార్థకం చేసుకుంటాను– ధైర్యంగా నడుస్తున్నాడు–

సీరియల్

సాగరమథనం

అడివి సూర్యకుమారి

ఇంతవరకూ సాగిన కథ -7: శ్రీలంక ఉగ్రవాదులను అరికట్టడంలో తమ వంతు కర్తవ్యాన్ని నెరవేర్చి స్వదేశం తిరిగి వెళ్తున్న భారత శాంతి సేనకు వీడ్కోలిచ్చేందుకు వచ్చిన ముగ్గురు అధికారులు దుండగుల బుల్లెట్లకు బలిఅవుతారు. ట్రింకోమలిలో శక్తి నెలకొల్పిన సేవాగ్రామంలో జయసూర్య డాక్టరుగా చేరతాడు. అక్కడి ఒకామె పరిస్థితి చూసి జయసూర్య ఖిన్నుడవుతాడు. రణసింఘె పోలీసుల కస్టడీ నుంచి తప్పించుకుంటాడు. దీనికి కారణమైన పోలీసుల్ని ఇన్‌స్పెక్టర్ కాల్చిచంపుతాడు.

[గత సంచిక తరువాయి]

అతను మేఘవర్ణ వైపు ప్రశ్నార్థకంగా 'ఏమిటీపని?' అన్నట్లు చూశాడు.

అప్పటికే మేఘవర్ణ ఇంటర్‌కంలో ఎవరికో చెబుతున్నాడు.

కొద్ది క్షణాలయ్యాక అతను ఫోన్ పెట్టేశాడు. ఐ.జి.పి. అతని వైపు చూసి 'మీరు చేసిన ఈ పని సరైందనుకుంటున్నారా? దీని వలన ఎన్ని కొత్త గొడవలు బైలుదేరతాయో గ్రహించగలరా?' అన్నాడు. డి.జి.పి. అతని వైపు చూస్తూ 'ఈ మేఘవర్ణ అనవసరంగా ఏపని చేయడు. దీని ఫలితాలేమిటో ఈ సంఘటన ఎలా మారుతుందో చూస్తూండండి అన్నాడు.

తెల్లవారి 7 గంటల సమయం.

నైట్ డ్యూటీ కానిస్టేబుల్స్, ఇన్‌స్పెక్టర్ వెళ్ళిపోవడానికి రెడీ అవుతున్నారు.

డే డ్యూటీ వాళ్ళు డ్యూటీలోకి వస్తున్నారు.

దాదాపు 50 మంది కానిస్టేబుల్స్, ముగ్గురు ఇన్‌స్పెక్టర్స్‌తో స్టేషనంతా హడావిడిగా వుంది.

సహజంగా ఏ పోలీసు స్టేషన్లోనయినా అదే సమయంలో స్టేషన్ స్టాఫ్ అంతా కలిసేది. కనిపించేది కూడా. ఒకరి కష్టసుఖాలొకరు మాట్లాడుకొనేది అప్పుడే.

స్టేషన్ డ్యూటీ ఆఫీసర్ రోల్‌కాల్ తీసుకుంటూ డ్యూటీస్ ఎలాట్ చేస్తున్నాడు.

సరిగ్గా అదే సమయంలో ఒక జీపు వచ్చి ఆగి ఆగకుండానే ఐదు మూటలు స్టేషన్ ముందు దొర్లించి వెళ్ళిపోయింది.

ఆశ్చర్యంగా చూస్తూ నిలబడిపోయాడు రోల్‌కాల్ తీసుకుంటున్న డ్యూటీ ఆఫీసర్.

ఒక క్షణం తర్వాత తేరుకొని, కానిస్టేబుల్స్‌తో 'ఆ మూటలేమిటో చూడండి' అన్నాడు.

అందరూ ఆతృతగా అటుగా వెళ్ళి ఆ మూటలేమిటో విప్పి చూడటానికి తాపత్రయపడ్డారు. ఆ మూటల మూతులు విప్పారు.

ఆశ్చర్యం!!

అవి వాళ్ళ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్, నల్గురు కానిస్టేబుల్స్ శవాలు.

మొహాలు కందగడ్డల్లా, ఎర్రగా తయారయ్యాయి. చూస్తున్న కానిస్టేబుల్స్‌కి.

కళ్ళల్లో నిప్పులు చెరుగుతున్నాయి.

పిడికిళ్ళు బిగుసుకున్నాయి.

ఎవరీ దారుణాని కొడిగట్టింది?

ఎవరు? ఎందుకు చంపారు వీళ్ళని?

అందరి మనసుల్లో అదే ఆలోచన.

శవాలని తెచ్చి స్టేషన్‌లో పడుకోబెట్టారు. డ్యూటీ ఆఫీసర్ సాలోచనగా అన్నాడు. "ఇది ఆ పి.వి.పి. వాళ్ళపనే అయి వుండాలి. మనం ఈ దారుణానికి సహించి ఊరుకోరాదు. ఈ రోజు వీళ్ళయినారు, రేపు మనం, వీళ్ళ అరాచకాలకి అడ్డు అవూ లేకుండాపోయింది. వీళ్ళ అంతం చూడాలి" చివర చివరలో చాలా ఆవేశంగా అన్నాడతడు.

ఇంతలో స్టేషన్ హౌస్ ఆఫీసర్ అక్కడికి వచ్చాడు. వస్తూనే అక్కడి శవాలని చూసి తలమీది టోపీ తీసి పట్టుకొని శవాలకి సెల్యూట్ చేశాడు.

'ఈ పరిస్థితుల్లో మా డ్యూటీ ఏమిటి సార్?' ఎంతో నిబ్బరంగా అడిగాడొక కానిస్టేబుల్ ధైర్యం చేసి.

'ముందు ఈ విషయాన్ని సూపర్నెంట్‌కి తెలియజెయ్యాలి. ఆ తర్వాత వాళ్ళ ఇన్‌స్ట్రక్షన్స్ ప్రకారం చెయ్యాలి' బాధగా అన్నాడతను.

"మనల్ని మనం రక్షించుకోలేకపోయామని అలాంటి స్థితిలో ప్రజల్ని మనమేం రక్షించగలమని ప్రశ్నించవచ్చు. మనల్ని



హేళన చేస్తారు కూడా. ఇది తప్పక ఆ పి.వి.పి. వాళ్ళ పనే అయ్యుండాలి. వాళ్ళ లీడర్‌ని మనం ఏదో చేశామనే అను మానంతో వాళ్ళే తప్పకుండా ఈ పని చేసుంటారు. మీరు ఎస్.పి.తో మాట్లాడి మరికొంత ఫోర్స్‌ని తీసుకొని రండి వాళ్ళ స్థావరాన్ని, వాళ్ళ మనుష్యుల్ని సింపథైజ ర్స్‌ని అంతం చేద్దాం" ఆవేశంతో అన్నా ఆ కానిస్టేబుల్.

తర్వాత పోలీసులు వాళ్ళని చంప నికి గల కారణాల గురించి ఆలోచి సాగారు.

వారి లీడర్ని వారు ఎత్తుకెళ్ళ కూడా ఈ అఘాయిత్యం ఎందుకు పినట్లు?

మరి పి.వి.పి. వాళ్ళ లీడర్ రాలేద పోలీసులే చంపి వుంటారని ఎందుకన్నట్ల

అంతా ట్రాష్.

గుండాలకి, సంఘ వ్యతిరేక శక్తు నీతి, నిజాయితీలు, మానవత, ప్రా విలువ ఏం తెలుసు? పి.వి.పి. వాళ్ళం పరమ కిరాతకులు-వాళ్ళనంతం చేయ ల్సిందే!

చనిపోయిన సబ్ ఇన్‌స్పెక్టర్, సెం ఆత్మలకి శాంతి చేకూర్చాలి.

కానిస్టేబుల్స్ ఈ రకంగా చనిపోయి వారి గురించి మాట్లాడుకోసాగారు.

అయితే మేఘవర్ణ కంతుపట్టని వి యమేమిటంటే 'సమరసింఘే'ని ఎవరె కెళ్ళారు? పి.వి.పి. కాకపోతే మరెవరు

అహింసావాద పి.వి.పి. వాళ్ళ ఉహూ! వాళ్ళకంత ధైర్యం ఎక్కడిది?

టెర్రరిస్టులా? వాళ్ళకేం అవసరం

'సింహళ సపోర్టర్సా!'

మేఘవర్ణ ఒక్క క్షణం ఆలోచిం ఫోన్ చేశాడు. అట్నించి వచ్చిన సమ ధానం విని ఆశ్చర్యపోయాడు.

మరతన్ని ఎవరు తీసికెళ్ళారు?

సింగపూర్ రౌడీయా! వాడికేం వ

అసలీ సింగపూర్ రౌడీ ఎవరు?

అన్నీ ప్రశ్నలే. జవాబురానివి. కం రీగల తుట్టెలా కదిలిస్తే చాలు, సవాల ఒకదాని కొకటి గొలుసులా తగుల్తున్నాయ

అతనికి చాలా చిరాగ్గా అన్పించిం

దేశంలోని ఈ పార్టీల వాళ్ళంద ఏదో మిష మీద ఒక చోట చేర్చి బాంబేసి చంపెయ్యాలన్నంత ఆవేశం వుంది. ఏదో ఒక కొలిక్కిరాని ఆలోచన మెదడును కొరికేస్తున్నాయి.

అదే సమయంలో-

"ఓజోన్" పరిరక్షణపై

ప్రపంచదేశాల అంగీకారం

'మాంట్రియల్ ప్రోటోకాల్'ని సవరించడానికి 50కి పైగా దేశాలకు చెందిన పర్యావరణ శాఖల మంత్రులు అంగీకరించారు మనిషి తయారు చేసి వినియోగిస్తున్న క్లోరిన్ రసాయనాల వల్ల దక్షిణ, ఉత్తరార్ధగోళాల వాతావరణంలో భూమికి రక్షణ కవచంలా వున్న ఓజోన్ పొర క్షీణించిపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు.

1987 నాటి 'మాంట్రియల్ ప్రోటోకాల్' కి సవరణలు జరిపేందుకై ఇటీవల సమావేశమైన వివిధదేశాల విదేశాంగ మంత్రులు, ఉన్నతాధికారులు 'ఓజోన్' క్షీణింపునకు కారణమవుతున్న క్లోరోఫ్లోరో కార్బన్ల' వినియోగాన్ని 2000 సంవత్సరం నాటికి పూర్తిగా నిలిపివేయాలని ఏకగ్రీవంగా తీర్మానించారు వర్ధమాన దేశాలు ఈ రసాయనాల వినియోగాన్ని నిలుపు చేయడంలో తోడ్పడేందుకై ఒక ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయాలని కూడా వారు నిర్ణయించారు



1998 నాటికి 'క్లోరోఫ్లోరో కార్బన్ల' వినియోగాన్ని 50 శాతం తగ్గించాలని 'మాంట్రియల్ ప్రోటోకాల్' నిర్దేశించింది కాగా ఇప్పుడు దానిని సవరించి 2000 సంవత్సరానికి ఈ రసాయనాల వినియోగాన్ని పూర్తిగా నిలిపివేయడానికి వివిధ దేశాలు అంగీకరించడం హర్షదాయకమని చర్చలలో పాల్గొన్న అమెరికన్ ప్రతినిధి వర్గం నాయకుడు విలియం రీలీ అన్నారు

రెఫ్రిజిరేషన్, ఎయిర్ కండిషనింగ్, ఎయిరోసోల్ స్ప్రేస్, సాల్వెంట్స్ మొదలైన వాటిలో వినియోగించే క్లోరోఫ్లోరో కార్బన్లతో పాటు అగ్నిమాపక సాధనాలలో వినియోగించే 'హాలన్స్' వాడకానికి కూడా స్వస్తి చెప్పాలని వివిధదేశాలు ఇప్పుడు నిర్ణయించాయి ఈ 'హాలన్స్' అనేవి క్లోరోఫ్లోరో కార్బన్ల కంటె 10 రెట్లు ఎక్కువ హానికరమైనవని భావిస్తారు

ఇప్పుడు ప్రపంచంలో స్కిన్ (చర్మపు) క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయని, అదే విధంగా ఈ ఓజోన్ పొర తరుగుదల అనేది చివరికి ప్రపంచ ఆహార ఉత్పాదన మీద కూడా దుష్ప్రభావాన్ని చూపవచ్చునని పరిశీలకులు పేర్కొన్నారు

తొలుత 'ఒరిజినల్ ప్రోటోకాల్'లో చేరడానికి నిరాకరించిన చైనా, ఇండియా ప్రతినిధి వర్గాలు సమావేశం చివరిదశలో తమ వైఖరిని మార్చుకుని నూతన ఒప్పందాన్ని ధృవీకరించవలసిందిగా తమ ప్రభుత్వాలకు సిఫారసు చేయదలచినట్లు చెప్పడం ఒక విశేషం నూతనంగా ఏర్పాటు చేస్తున్న ప్రత్యేక నిధి క్లోరోఫ్లోరో కార్బన్ల స్థానంలో తాము ప్రత్యామ్నాయ రసాయనాలను వినియోగించడం వల్ల ఉత్పన్నమయ్యే ఆర్థిక అవసరాలను తీర్చగలదని భావిస్తున్నట్లు ఈ రెండు దేశాల ప్రతినిధులు పేర్కొన్నారు

క్లోరోఫ్లోరో కార్బన్లకు ప్రత్యామ్నాయంగా వినియోగించే సురక్షిత రసాయనాలకు సంబంధించిన పరిజ్ఞానాన్ని అభివృద్ధి చెందిన దేశాలు అభివృద్ధి చెందుతున్న దేశాలకు నేరుగా, రాయితీలపై, ప్రాధాన్యతా ప్రాతిపదిక మీద అందజేయాలని భారత పర్యావరణ విషయాల మంత్రి శ్రీమతి మేనకాగాంధి కోరారు

సాగర మథనం

అనురాధపురా నుండి వచ్చేదారిలో రొడ్డు [illegible] న్నాయి సిటి ఇంకా 40 కి.మీ. దూరంలో ఉండగానే ఒక అంబులెన్స్ డోర్ తెరచుకొని ఓ మొండెం మైలురాయిదగ్గర పడింది.

ఆ మొండానికి చేతులు నరికివేయబడ్డాయి. తల తీసి వేయబడింది.

రెండో మైలు రాయి రాగానే అలాంటి మొండెమే మరొకటి మైలురాయిదగ్గర పడింది.

వెనుకనుండి జీపొకటి వస్తున్నది.

అంబులెన్స్‌లో నుండి మైలు రాయి దగ్గర ఏదో పడటం గమనించాడు డ్రైవర్.

అతను స్పీడు పెంచాడు.

అంబులెన్స్‌లని దాటుకొని పోయింది జీప్. అంబులెన్స్ కనుచూపుమేర దాటగానే మైలురాయి దగ్గరకొచ్చి ఆగింది జీప్.

జీప్ దిగి వచ్చిన అతను ఆశ్చర్యంగా చూశాడా మొండాన్ని.

మహా భయంకరంగా ఉందది.

అతనొక క్షణం ఆలోచించి జీపెక్కి ముందుకు వెళ్ళాడు ఆ తర్వాతి మైలు రాయి దగ్గర అటువంటిదే ఏదో మొండెం పడి వుంది

జీప్ రివర్స్ చేసుకొని మ్యాక్జిమమ్ స్పీడుతో అంబులెన్స్‌లను కలుసుకొనేందుకు ప్రయత్నిస్తున్నాడు

దారిలో ప్రతి మైలురాయి దగ్గర ఓ శవం పడి వుంది మహా దారుణంగా చంపివేయబడినవి

అతని క్రింద పెదవికొస పంటికింద నలుగుతోంది కనుబొమలు ముడిపడ్డాయి ఆలోచనలతో

35 మైళ్ళ దూరంలో 35 మైలు రాళ్ళొచ్చాయి మైలు రాయికో శవం చొప్పున 35 శవాలనతడు చూశాడు

అంబులెన్స్‌లు ప్రభుత్వ గవర్నమెంటు హాస్పిటల్‌వి

మొండాలు వాటిలో కెలా వచ్చాయి?

ఎవరి శవాలు? ఎందుకు చంపారు?

అంబులెన్స్‌లు ఊళ్ళోకి ప్రవేశించాయి

జీప్ వాటిని వెన్నంటి వస్తోంది వాటికి తెలీకుండా నేరుగా హాస్పిటల్ ముందాగాల్సిన అంబులెన్స్‌లు పోలీసు స్టేషన్ ముందాగాయి

అంబులెన్స్‌ల డ్రైవర్లు ముగ్గురూ స్టేషన్‌లో కెళ్ళారు.

రెండు నిమిషాలు గడిచాయి.

బైటికెవరూ రాలేదు.

పోలీసు లెవరూ బైటలేరు.

జనం ఎవరి పనుల మీద వారు బిజీగా వెళ్తున్నారు.

జీప్‌లో నుండి దిగాడతను.

అంబులెన్స్‌ల వైపొచ్చాడు.

వాటిల్లో ఒకదాంట్లో రెండు గోతాలు కన్పించాయి.

గోతాల మీద ఎర్రటి మరకలు నిండు ఎరుపు రంగు పులిమినట్లుగా వున్నాయి.

అట్టలుగా కట్టి ఉన్నది.

తనిందాక చూసినవి మొండాలు కాబట్టి ఇవి బహుశ తలకాయలై ఉండొచ్చని భావించాడతడు.

బహుశ మొండాలెవరివో తెలియకుండా ఉండేందుకే తలకాయలు వేరు చేశారని స్ఫురించటానికి అతనికి ఎక్కువ సేపు పట్టలేదు.

వెంటనే ఆ అంబులెన్స్ డ్రైవర్ సీటులో కూర్చొని స్టార్ట్ చేసుకొని వెళ్ళిపోయాడు.

స్టేషన్ లోపలికెళ్ళిన ముగ్గురు డ్రైవర్లు పది నిముషాల్లో తిరిగొచ్చారు.

బైట అంబులెన్స్‌లు రెండే ఉండటం చూసి ఖంగారుపడి మూడో దాని కోసం చూడసాగారు. ఉన్న రెండు అంబులెన్స్‌లని వెనకడోర్స్ ఓపెన్ చేసి చూశారు. ఖాళీగా ఉన్నాయవి. తలలు ఉన్న అంబులెన్స్ పోయిందని అర్థమైంది.

పక్కలకు చూడగా ఇరవై గజాల దూరంలో ఒక జీప్ ఆగి వుండటం చూశారు.

దాని దగ్గర కెళ్ళి చూశారు.

'అరె! ఇది ఇందాక మనకెదురైంది కదూ!' అన్నాడొక డ్రైవర్.

'ఔను, మరా డ్రైవర్ ఏమయ్యాడు?' రెండో వాడి ప్రశ్న.

'వాడుగాని ఈ అంబులెన్స్ తీసుకుపోలేదు గదా!' అనుకొంటూ స్టేషన్ లోపలకి పరిగెత్తారు ముగ్గురూ. లోపల ఉన్న ఎస్.హెచ్.ఓ.కి చెప్పారు.

అతను, అతన్తోపాటు స్టాఫ్ కొందరు, పరిగెత్తుకుంటూ వచ్చి ఉన్న అంబులెన్స్‌ని, జీప్‌ని శల్యపరీక్ష చేయసాగారు.

'ఈ జీప్‌లో వచ్చిన వాడే అంబులెన్స్ తీసికెళ్ళాడనటానికి రుజువేంటి?' గద్దించాడు. ఎస్.హెచ్.ఓ.

"ఈ జీప్ మాకు అనురాధపుర రెండవ మైలు రాయి దగ్గర ఎదురైంది. ఆ తర్వాత పది నిముషాలకది మాకు సైడ్ మిర్రర్‌లో మా వెనక వస్తూ కన్పించింది. కాని.... తర్వాత కవబడలేదు. మేం కూడా ఇక దాన్ని గురించి ఆలోచించలేదు.

'స్టుపిడ్స్! ఎవడో మీకెదురై, తిరిగి పది నిముషాల్లో మీవెనకే మిమ్మల్ని వెన్నాడితే పట్టించుకోని మీరెందుకు పనికొస్తారు? లోపలకి నడవండి' అన్నాడు.

వాళ్ళు ముగ్గురూ ఆందోళనగా తల లొంచుకొని లోపలకెళ్ళారు.

ఎస్.హెచ్.ఓ. జీప్ నెంబర్ చూసి లోపలకి వచ్చాడు.

ఎస్.హెచ్.ఓ. డిస్ట్రిక్ట్ ట్రాన్స్‌పోర్టు అధారిటీకి టెలిఫోన్ చేసి నెంబర్ నోటు చేసుకోమన్నాడు. ఆగంతకుడు వదిలి వెళ్ళిన జీప్ నెంబర్ చెప్పాడతడు.

"నాకు పది నిముషాల్లో ఈ జీప్‌కి సంబంధించిన పూర్తి డిటెయిల్స్ కావాలి!"

'ఓ.కె.సర్' అని ఫోన్ పెట్టేశాడు ట్రాన్స్‌పోర్టు ఆఫీసర్.

ఎస్.హెచ్.ఓ. ఫోన్ పెట్టేసి డ్యూటీలో వున్న సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌ని పిలిచాడు.

అతనొచ్చి సెల్యూట్ చేసి నిలబడ్డాడు.

'ఆ అంబులెన్స్‌ల డ్రైవర్లు ముగ్గురిని సెల్‌లో వెయ్యి. ఈ సంగతి ఐ.జి. పి. కి తెలియపరిచి ఆయన ఇన్‌స్ట్రక్షన్స్ ప్రకారం ఫాలో అవుదాం' అన్నాడు.


ముగ్గురు డ్రైవర్లనీ సెల్‌లో వేశారు. వాళ్ళు తమకేమి తెలియదని ప్రాధేయపడ్తున్నా విన్పించుకోలేదు. ఎస్.హెచ్.ఓ. అతనేదో అనబోయేంతలో ఫోన్ మోగింది.

అది ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ నుండే. 'ఎస్' ఫోన్ ఎత్తాడు. ఎస్.హెచ్. ఓ. అవతల నుండి "ఆ జీప్ మీ ఐ.జి.పి. గారిదే సర్" అన్నాడు.

[ఇంకా వుంది]


దర్శకురాలిగా మళ్ళీ జయబాధురి

చాలా సంవత్సరాల తర్వాత జయబాధురి మళ్లీ చిత్రరంగంలోకి ప్రవేశించబోతోంది. అదీ నటిగా కాకుండా దర్శకురాలిగా. బాలల సినిమాసంస్థ అధ్యక్షురాలిగా చాలా కాలం పనిచేసి రాజకీయాలతో విసిగి వేసారి ఆ పదవిని పరిత్యజించి కొన్నాళ్ల విరామం తర్వాత మళ్లీ పిల్లలకోసం ఒక చిత్ర నిర్మాణాన్ని చేబట్టబోతున్నది. ఇన్నాళ్లూ ఆమె ఖాళీగా కూర్చోకుండా జుహూలోని ఉత్పల్ సంఘ్వీ పాఠశాలలో నటనను గురించి విద్యార్థులకు తెలియజేస్తూ కాలం గడిపింది.













ఏ వ్యక్తి ముఖంలోనైనా కళ్లో, పళ్లో, ముక్కో, నోరో, మొత్తం ముఖమో కాస్త అతిశయోక్తి జోడించి చిత్రించడం 'క్యారికేచర్'లో ప్రధానంగా కనిపించే లక్షణం.

ట్రాగ్ బ్రిటిష్ కార్టూనిస్ట్. 'రాయల్ లైఫ్' మీద ఎన్నో క్యారికేచర్స్ గీసి ప్రసిద్ధి చెందాడీయన. ఎలిజబెత్ రాణి, ప్రిన్స్ ఛార్లెస్‌ల బొమ్మలు ఎంత సన్నని, ఎంత తక్కువ గీతల్లో చిత్రించాడో చూడవచ్చు!

ఇండియన్ కార్టూనిస్టుల్లో క్యారికేచర్స్ గీసి పేరుతెచ్చుకొన్నవాళ్లు చాలా తక్కువ. రాజకీయ వ్యంగ్యంమీద మనవాళ్లకి బహూశా అంత మోజు లేకపోవటమే దీనిక్కారణం కావచ్చు.




క్యారికేచర్స్ అంటే ఇలా ఉంటాయి !

చంద్రశేఖర్, గాంధీ, జిమ్మీ కార్టర్, ఇందిరాగాంధీ







జగ్జీవన్ రామ్

అబూ అబ్రహాం చిత్రించిన జయవర్ధనే (శ్రీలంక), ఆర్. కె. లక్ష్మణ్ చిత్రించిన వివిధ ప్రముఖుల క్యారికేచర్స్ ఇవి. ప్రస్తుతం 'ఇలస్ట్రేటెడ్ వీక్లీ ఆఫ్ ఇండియా' ఇవి ఎక్కువగా వేస్తోంది.

కపిల్ దేవ్ క్యారికేచర్ కి బహుమతి



ప్రముఖ దినపత్రిక 'హిందూస్తాన్ టైమ్స్' ప్రతి యేటా క్యారికేచర్స్ కార్టూన్స్ పోటీలు నిర్వహిస్తుంది. 1988 లో ఈ పత్రిక నిర్వహించిన క్యారికేచర్స్ పోటీలో బొంబాయికి చెందిన గురునాధ్ బందేకర్ గీసిన "కపిల్ దేవ్" వ్యంగ్య ముఖం ఐదువేల రూపాయల బహుమతి పొందింది.

* * * *

ప్రయివేటు సంస్థలతో పాటు భారత ప్రభుత్వం వారు జాతీయస్థాయిలో క్యారికేచర్స్ పోటీ నిర్వహిస్తున్నారు.

- బి. హెచ్.ఎస్.

ఒక ఓ.సి. వేధ

బోడా వేణుగోపాల్

నేను ఆరవ తరగతిలో వున్నప్పుడు మా సైన్సు మాస్టారు వల్ల నాకు మొట్టమొదటిసారి 'తరగతుల' మధ్య భేదం తెలిసింది. తరగతిలో చేరిన నెల రోజులకి మా క్లాస్ లీడర్‌ని ఎన్నుకోవాల్సి వచ్చింది. మరి ఆ నెల రోజుల్లో నా మంచితనం ఏం తెలిసిందో ఏమో అందరూ తమ లీడర్‌గా నన్నే సపోర్టు చేసి ఎన్నుకున్నారు. ఇదంతా మా ఇంగ్లీషు మాస్టారి ఆధ్వర్యంలో జరిగింది. తరువాత పీరియడ్‌లో వచ్చిన సైన్సు మాస్టారు 'క్లాస్ లీడర్'గా ఎవర్ని ఎన్నుకున్నారని అడిగాడు. నేను ఆనందంగా లేచి నిల్చున్నాను.

నన్ను చూడగానే "నువ్వా!" అన్నాడాయన నిరసనగా.

"మీ నాన్న ఏం పని చేస్తాడు?" అడిగాడాయన.

"ఫలానాఫీసులో గుమాస్తా సార్?" అన్నాను వినయంగా నేను.

"ఈ తవిటి మొహమోడ్ని కాకపోతే వేరే వాడ్ని ఎన్నుకోకూడదా?" అన్నాడాయన అకారణంగా మిగతా వాళ్ళతో.


నా కళ్ళలో నీళ్ళు తిరిగాయి.

రాము, శ్యాములను లేపి "మీరు నిలబడి వుంటే తప్పకుండా గెల్చేవారు కదా?" అని ఆప్యాయంగా అన్నాడు.

వాళ్ళు వేసే ఖరీదైన బట్టలు, వాళ్ళ "క్లాస్"- ఆయన ప్రవర్తనకు కారణమనే సంగతి నాకు అర్థం కావడానికి కొంత కాలం పట్టింది.

నేను పదవ తరగతిలో వున్నప్పుడు మా కుటుంబం అనుభవించిన దారిద్ర్యం నా జీవితంలో మర్చిపోలేను. తీవ్ర అనారోగ్య కారణంతో మా నాన్న మంచ మెక్కడంతో ఆయన మందులకే ఎక్కడి డబ్బూ చాలేది కాదు. ఉన్న డబ్బుతో అమ్మ సంసారాన్ని గుట్టుగా లాక్కొచ్చేది. నూకలన్నం. ఏదో ఒక పచ్చడితో రోజు గడిచిపోయేది. మేము నలుగురు పిల్లలం. ఇద్దరు మగ, ఇద్దరు ఆడ. మాలో ఎవరైనా ఒక రోజు కడుపు నొప్పితోనో, కాలు నొప్పితోనో అన్నం వద్దంటే ఆ అన్నం కోసం మిగిలిన ముగ్గురు పోటీ పడేవాళ్ళు. అప్పుడు నా జీవితంలో మొదటిసారి అనుకున్నాను. 'నేను పెద్దయ్యాక డబ్బు కోసం, తిండి కోసం ఈ విధంగా బాధ పడకూడదు' అని.

నేను ఇంటర్మీడియెట్ కొచ్చేసరికి నూనూగు మీసాలొచ్చాయి. రంగు రంగుల చొక్కాలు, రకరకాల ప్యాంట్లు వేసుకొని మా ఫ్రెండ్సందరం గ్రూపుగా కాలేజికి వెళ్ళే వాళ్ళం. అప్పుడు మా స్థితి కాస్త మెరుగులో వుంది. నా ఫ్రెండ్సందరూ అమ్మాయిలకు తలా ఒక ముద్దు పేరు పెట్టుకొని పిలుచుకునే వారు. ప్రతి శుక్రవారం అందరూ గుడికి వెళ్ళేవారు. భక్తితో కాదు అమ్మాయిల మీద రక్తితో. అందంగా అలంకరించుకొని వయ్యారంగా వెళ్ళే అమ్మాయిల వెనుక బాడీగార్డుల్లా వెళ్ళి, మళ్ళీ జాగ్రత్తగా వాళ్ళను ఇంటి దగ్గిర దిగబెట్టి ఆనందంగా తిరిగి వచ్చే వారు. వాళ్ళ పిచ్చి ఆనందం చూసి నాకు ఆశ్చర్యమేసేది.



కానీ ఆ విధంగా అమ్మాయిలను చూడడంలో కలిగే "థ్రిల్" 'డిగ్రీ'లో చేరిన తర్వాతగానీ నాకు అర్థం కాలేదు. అప్పుడప్పుడే వికసిస్తున్న మొగ్గలు, అందమైన ఆడపిల్లలు సమానమన్న నగ్నసత్యాన్ని అంత ఆలస్యంగా తెలుసుకున్నందుకు నన్ను నేనే తిట్టుకున్నాను. అప్పటి నుండి నా కళ్ళు అమ్మాయిల కేసి అతుక్కుపోయేవి. కొందరికి అందం కళ్ళల్లో వుంటుంది. కొందరికి పెదవుల్లో వుంటుంది. కొందరికి ఎత్తైన వక్షద్వయంలో వుంటుంది. కొందరికి అందమైన నడుములో, మరికొందరికి విశాలమైన జఘనంలో వుంటుంది. టోటల్‌గా చెప్పాలంటే అందంలేని ఆడదే భూమి మీద లేదనిపించేది.


నేను కేవలం చూపులకే పరిమితమైపోయేవాడిని. అందరూ చెట్టాపట్టాలేసుకొని 'చల్ మోహనరంగా!' అంటూ క్లాసులెగ్గొట్టి సినిమాలకు వెళ్ళేవారు. నేను మాత్రం చకోరపక్షిలా ఒంటరిగా తిరిగే వాడ్ని. ఒకరోజు ధైర్యం చేసి ఒక అమ్మాయిని సినిమాకి పిలిచాను. ఆ అమ్మాయి వెంటనే ఒప్పుకుంది. రికార్డు కొనాలని చెప్పి అమ్మదగ్గర పదిరూపాయలు తీసుకొని ఆ అమ్మాయితో సినిమా హాలు చేరుకున్నాను. ఇంకా టైముండడంతో "హోటల్ కెళ్దాంరండి" అంటూ ఆ అమ్మాయి నన్ను హోటల్‌కి లాక్కెళ్ళింది. అక్కడ ఆ పదిరూపాయలు హారతి కర్పూరం అయ్యింది.

మళ్ళీ సినిమా హాలు దగ్గరికెళ్ళేసరికి టికెట్లు ఇస్తూ వున్నారు. "తొందరగా వెళ్ళి టికెట్లు తీసుకురండి" అంటూ ఆ అమ్మాయి నన్ను తొందరజేసింది. ఏం చెప్పాలో అర్థం కాలేదు నాకు. నెమ్మదిగా చెప్పాను "నా దగ్గర డబ్బులు లేవని". అప్పుడు ఆ అమ్మాయి చూసిన చూపు నా జీవితాంతం మర్చిపోలేని, మరపురాని చూపు.

"డబ్బుల్లేకుండా నన్ను సినిమాకెందుకు పిలిచావ్?" ఆ అమ్మాయి వురిమింది.

"అది...అది" తడబడ్డాను నేను.


"జేబులో చిల్లిగవ్వ వుండదు గానీ పెద్ద పోజులు..ఛీ" అంటూ ఆ అమ్మాయి విసురుగా వెళ్ళిపోయింది. నా తల పాతాళంలోకి కూరుకుపోయింది. నేను మళ్ళీ అనుకున్నాను 'లెక్కలేనంత డబ్బు సంపాదించాలని.'


చిత్తరువులాటి ముఖానికి తేజస్సు నిచ్చే చిహ్నం!
ఐటెక్స్
బంగారు తేజస్సు
వనితల ఘనత వృద్ధిచెంద -
భారతీయ సంస్కృతి మరింక
విస్తరించ....
ఐటెక్స్
పూర్ణిమ కుంకుం
మంగళదాయకమైన సౌభాగ్య చిహ్నం
అరవింద్ లాబరేటరీస్,
మద్రాసు 600 033

నేను డిగ్రీ ఫస్ట్ క్లాస్‌లో పాసయినప్పుడు ప్రపంచాన్ని జయించిన చక్రవర్తిలా ఎంతో ఆనందించాను. అప్పుడు అమ్మ తను దాచిపెట్టిన డబ్బు తీసి కొత్త వాచీ, కొత్త బట్టలు కొన్నప్పుడు ఆశ్చర్యపోయాను. వెంటనే మంచి ఉద్యోగంలో చేరి అమ్మా, నాన్నలను సుఖపెట్టాలనే ఆశ(యం) నాలో బలపడింది.

ఉద్యోగాల వేటలో పడ్డాను. ఉద్యోగం దొరకలేదు కానీ రోజా టౌన్ బస్సులో కనిపించే అమ్మాయి ప్రేమలో పడ్డాను. మా ప్రేమతోపాటు నా నిరుద్యోగ సీనియారిటీ పెరుగుతూ వచ్చింది. ఒక రోజు ఆ అమ్మాయి పెళ్ళి ప్రసక్తి తెచ్చింది. నా గుండె గతుక్కుమంది. ఉద్యోగం వచ్చేవరకు ఆగమన్నాను. ఉద్యోగం ఎప్పుడొస్తుందని అడిగింది. సమాధానం నాకు తెలిస్తేగా చెప్పడానికి-మౌనంగా వుండిపోయాను.

తరువాత కొన్ని రోజులు ఆమె నా కంట పడలేదు. నెల రోజుల తర్వాత కనిపించి చెప్పింది తనకు పెళ్ళని. నా మనసు మూగవోయింది. "మన ప్రేమ...." అతి కష్టం మీద పలికాను. "నాకూ ఈ పెళ్ళి ఇష్టంలేదు. కానీ కేవలం ప్రేమతిని, ప్రేమ త్రాగి బతకలేం కదా! నీకు ఉద్యోగం వచ్చే వరకూ ఆగితే పెళ్ళి చేసుకునే వయసు దాటిపోతుంది. వయసైపోయాక చేసుకొని



ఏం లాభం? ఇందుకే ఇష్టం లేకున్నా ఈ పెళ్ళికి ఒప్పుకున్నాను గుడ్‌బై"- అంటూ ఆ అమ్మాయి వెళ్ళిపోయింది నేను చేతుల్లో ముఖం దాచుకున్నాను


"వయసైపోయాక పెళ్ళి చేస్కొని ఏం లాభం?" ఆ అమ్మాయి అన్న మాటలు నా చెవుల్లో గింగిర్లెత్తుతూ వున్నాయి ఇప్పుడు నా వయస్సు ఇరవైనాలుగు సంవత్సరాలు గవర్నమెంట్ లెక్క కంటే మూడు సంవత్సరాలు మించి పొయ్యాయి. ఈ దేశంలో కట్నకానుకలు లేకపోతే అమ్మాయిల పెళ్ళిళ్ళు కావు ఉద్యోగం లేకపోతే అబ్బాయికి పెళ్ళి అర్హత లేదు నా పెదాలపై శుష్కమైన నవ్వు విరిసింది

ఉద్యోగాల వేటలో విసిగివేసారిన నేను స్వయం ఉపాధి పథకాలపై దృష్టిసారించాను. గ్రామోదయ పథకంపై కలలు కన్నాను కానీ తల్లిదండ్రుల ఆదాయం పన్నెండు వేల రూపాయలకు మించకూడదని దాని రూలు ఇప్పుడు ప్యూనుకు కూడా సంవత్సరానికి పన్నెండు వేలు వస్తున్నాయి. మా నాన్న క్లర్కు నాకు ఆ పథకంలో అర్హతలేదని తేల్చేశారు వేరే ఏ పథకంలోనైనా అప్పివ్వమని బ్యాంకుల చుట్టూ తిరగసాగాను ఏదైనా స్థిరాస్తి వుంటే మాపివ్వమని, లేదా ఎవరైనా ష్యూరిటీ ఇవ్వాలనీ అన్నారు మేముండేదే అద్దె ఇంట్లో-ఇక స్థిరాస్తి ప్రసక్తేలేదు ఇక ష్యూరిటీ ఇచ్చేంత పెద్ద మనుషులతో పరిచయమే వుంటే ఇంతవరకూ ఉద్యోగం లేకుండా ఎలా వుంటాను ?

బ్యాంకుల చుట్టూ తిరిగి తిరిగి విసిగి వేసారిన నేను ఒక బలహీనక్షణంలో "నా లాంటి వాళ్ళకి కాక ఋణాలు ఇంకెవరికి స్తారంటూ" మేనేజరు చొక్కా పట్టుకున్నాను

తరువాత అరగంటకి నేను పోలీస్ స్టేషన్ లాకప్‌లో వున్నాను మధ్యాహ్నానికి నాన్న వచ్చాడు నన్ను విడిపించడానికి. ఆయన ముఖంలోకి చూడడానికి నాకు ధైర్యం చాలలేదు ఆయన మానసిక స్థితిని నేనూహించగలను తల్లిదండ్రులు తమ బిడ్డలు తమకన్నా వున్నతమైన పదవుల్లో వుండాలని కోరుకుంటారు కానీ నేను ?

ఇంటి దగ్గర అమ్మ నన్ను చూడగానే భోరుమని ఏడవసాగింది ఆఫీసరవుతాడనుకున్న కొడుకు నేరస్థుడైతే ఏ తల్లి మాత్రం



ఒబెరాయ్ హోటళ్లు

ఒక సామాన్య గుమస్తాగా జీవితాన్ని ప్రారంభించి 31 హోటళ్లకు అధిపతి అయిన శ్రీ మోహన్‌సింగ్ ఒబెరాయ్ పేరు వినగానే మనకు ఫైవ్ స్టార్ హోటళ్ళు జ్ఞాపకం వస్తాయి 90 సంవత్సరాల వయసులో కూడా ఆయన ఎంతో ఉత్సాహంగా తన వ్యాపారాలను పర్యవేక్షిస్తున్నారు ఈయన ఆధిపత్యంలోని హోటళ్లలో 15 వేల మంది సిబ్బంది పనిచేస్తున్నారట సిమ్లాలోని సిసిల్ హోటల్లో నెలకు 40 రూపాయల వేతనంతో గుమస్తాగా జీవితాన్ని ప్రారంభించిన ఒబెరాయ్ అనతి కాలంలోనే హోటల్ యజమానిగా మారి 1938లో కలకత్తాలోని గ్రాండ్ హోటల్‌ని స్వాధీనం చేసుకుని తన వ్యాపారాన్ని కొనసాగించాడు అలా ప్రారంభించిన వ్యాపారం యీనాడు మూడు పూలు ఆరు కాయలుగా భాసిల్లుతోందంటే ఒబెరాయ్ కృషి ప్రశంసనీయమే!

ఒక "ఓ.సి." కథ

తట్టుకోగలదు?

మంచం మీద వెల్లికిలాపడుకున్న నా తల్లో ఆలోచనలు సుళ్ళు తిరుగుతున్నాయి తప్పెవరిది? మధ్య తరగతిలో వున్న నా తండ్రిదా? అసమర్థుడని ముద్రవేసుకున్న నాదా? లేక ఆర్థిక అసమానతల్ని రూపుమాపలేకపోతున్న ప్రభుత్వానిదా?

నా కోరికలన్నీ గాలిలో పెట్టిన దీపాల్లా అణగారిపోవడానికి కారణమెవరు? సమాజమా? పరిస్థితులా? ఎవరు ఎవరు కారణం?


పదిహేనేళ్ళు చదివిన చదువుకు విలువలేదు ఏదో సాధిస్తాడని చదివించిన తల్లిదండ్రుల ఋణం తీర్చుకునే దారిలేదు నచ్చిన అమ్మాయిని పెళ్ళాడే ధైర్యం లేదు ఏమిటీ దౌర్భాగ్యం? ఈ లోపాలన్నీ నా పుట్టుకతో వచ్చాయా? పుట్టాక నేను సృష్టించుకున్నవా?

మరి పేదవాడైతే కూలి పనికిపోవచ్చు ధనవంతుడైతే జల్సాగా బ్రతకొచ్చు కాని తను మధ్య తరగతి వాడు అటు కూలి పనికి పోలేడు ఇటు జల్సాగా తిరగనూలేడు అటూ ఇటూ వూగే గా పటంలా తయారయ్యింది నా పరిస్థితి.

కాస్సేపటికి నా బుర్రలో ఒక ఆలోచ మెరిసి స్థిరంగా నిలిచిపోయింది మంచ మీద నుండి లేచి నేరుగా రిక్షా ఓనర్ సాంబయ్య దగ్గరికెళ్ళి రిక్షా ఒకటి బాడుగ తీసుకొని ఊర్లోకి బయలుదేరాను బ్రతుకుపోరాటంలో ఇది నా తొలిమెట్టు ఇప్పుడు నాకు డబ్బు సంపాదించాలనీ తల్లిదండ్రులను సుఖపెట్టాలనే పిచ్చి ఆ యాలేం లేవు పుట్టాను కాబట్టి బతకాలి బ్రతకడానికి ఏదో ఒక పని చెయ్యాలి

నేను మధ్యతరగతిలో పుట్టాను అక్కడి నుండి కిందికి దిగి రిక్షా తొక్కుతున్నాను 'రేపు పుట్టబోయే నా పిల్లలు ఏ తరగతికి చెందుతారు? ఏ పని చేస్తారు?' అన్న ఆలోచన రాగానే నాకు చెమట్లు పట్టాయి తల విదిల్చి ఆ క్షణం నుండే భవిష్యత్తు గురించి ఆలోచించడం మానేయాలని ఒట్టేసుకున్నాను

రిక్షా పెడల్‌పై నా కాళ్ళు యాంత్రికంగా కదులుతున్నాయి రిక్షా భారంగా సాగుతోంది గమ్యం తెలియని నా జీవితంలా



రామోజీరావు నిర్మించే ప్రతి చిత్రం వినూత్నంగా, విశిష్టంగా ఉంటుంది. ఆ కోవలో నిదే ఉషా కిరణ్ మూవీస్ వారు వర్తమాన సమాజంలోని సంఘటనల ఆధారంగా నిర్మిస్తున్న "పీపుల్స్ ఎన్‌కౌంటర్". భానుప్రియ, వినోద్ కుమార్, చరణ్‌రాజ్, శివకృష్ణ, రాళ్ళపల్లి, కాకరాల, మల్లికార్జున రావు, కిరణ్, సంధ్య, నిర్మల, నవ నటుడు శ్రీకాంత్‌తో పాటు రచయిత పరుచూరి వెంకటేశ్వరరావు, నృత్య దర్శకుడు రఘురాం నటిస్తున్నారు. పరుచూరి సోదరుల రచన, కీరవాణి సంగీతం, డి. ప్రసాద్‌బాబు ఛాయ, కె. వి. ఎస్. ఆర్. కె. ప్రసాద్ నిర్వహణ, శ్రీనివాస రాజు శిల్పం, గౌతం రాజు కూర్పుతో ఎగ్జిక్యూటివ్ నిర్మాత అయిన అట్లూరి రామారావు "సెప్టెంబర్ 15 నుంచి నవంబర్ 15 వరకు షూటింగ్," అన్నారు.

"సరి కొత్త కథ. కొంగ్రొత్త కథా సంవిధానం అవడం వల్ల కొత్తవారినే నాయికా నాయకులుగా పరిచయం చేయడానికి నిశ్చయించాం. సంప్రదాయ– పాశ్చాత్య నృత్యాల పరిజ్ఞానంతో పాటు చక్కని అభినయం, స్పష్టమైన వాచకం గల యువతీ యువకుల కిది మహదవకాశం," అన్నారు ప్రముఖ రంగస్థల ప్రయోక్త, కళాకారుడు ఎస్. టి. రాజా. ఉత్తమ దర్శకుడుగా, ఉత్తమ నటుడుగా ఎన్నో అవార్డులు పొందిన ఈయనే శ్రీదేవి కళామందిర్ తొలి చిత్రానికి దర్శకత్వం వహించడం మరో

"పీపుల్స్ ఎన్‌కౌంటర్"లో ఒక దృశ్యం





"మహాయజ్ఞం"లో సుమన్

"హిమబిందు" టి. వి. సీరియల్‌ను అందించి వంశీ- బర్కిలీ అవార్డు పొందిన యువదర్శకుడు ఉమా మహేశ్వరరావు దర్శకత్వంలో ఫిల్మ్ ఇండియా ఆర్ట్స్ క్రియేషన్స్ తొలి సినిమా స్క్రాప్ చిత్రం త్వరలో ప్రారంభ మవుతోంది. ఈ చిత్రానికి కథ- స్క్రీన్‌ప్లే బాధ్యతలు శ్రీ ఉమామహేశ్వరరావు వహిస్తున్నారు. సెప్టెంబరు 24న పాటల రికార్డింగ్‌తో ఈ చిత్రం ప్రారంభ మవుతుంది.

ఈ చిత్రంలో బహు భాషా నటి రేవతి కథానాయిక. జాతీయ స్థాయి అవార్డు గ్రహీత మధు అంబట్ ఛాయాగ్రహణం. సిరివెన్నెల సీతారామశాస్త్రి పాటల్ని సమకూర్చిన ఈ చిత్రానికి సంగీతం హంసలేఖ అందిస్తున్నారు. భరణి సంభాషణలు వ్రాసిన ఈ చిత్ర నిర్మాత కె. వి. సురేష్‌కుమార్.

"ఓ నిరుద్యోగికి, వ్యాపారవేత్తకు మధ్య జరిగే సంఘటనలు, న్యాయానికి- అన్యాయానికి మధ్య జరిగే "అగ్రిమెంట్' ప్రధాన ఇతివృత్తం." అన్నారు మణివణ్ణన్. ఈయన కథ సమకూర్చి దర్శకత్వం వహించే జి.ఎం.టి. ప్రొడక్షన్స్ "అగ్రిమెంట్" చిత్రంలో నాగేంద్రబాబు, శరత్‌కుమార్, వేలు, అనూష, డబ్బింగ్ జానకితో పాటు దర్శకుడు కూడా నటిస్తున్నారు. ఆకెళ్ళ మాటలు, వేటూరి పాటలు, కీరవాణి సంగీతం, పి. శంకర్ ఛాయ, సుందరం నృత్యాలు, పి. కళై శిల్పం, కాటా సుబ్బారావు సంయుక్త దర్శకత్వంతో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్న జి. మట్టయ్య "సెప్టెంబర్ 13 నుంచి విశాఖపట్నం, అరకులో యల్లో నిరవధికంగా జరిగే ఒకే షెడ్యూల్‌తో షూటింగ్ ముగుస్తుంది." అన్నారు.

-జి.వి.జి.

షం. "నవంబర్‌లో విశా
ట్టణం ప్రాంతాలలో నెల రోజుల ఒకే
డ్యూల్లో షూటింగ్ పూర్తవుతుంది."
న్నారు అభ్యుదయ భావాలు గల ఎస్.
గరాజు నాయుడు. ఈయన.
త్తమాభి రుచిగల ఎస్. శ్యామలాదేవి ఈ
త నిర్మాతలు.

సీరియల్

మోహినీ తాండవం

డా. కొత్త రవీంద్రబాబు

ఇంతవరకూ సాగిన కథ -5: ప్రణవనాధ్‌ను మోహిని హత్యచేస్తుంది. మాతా మోటారు కంపెనీలో పనిచేసే తారానాధ్, రుస్తుంజీ ప్రయాణిస్తున్న మొబైక్ పెట్రోల్ టాంక్ విస్ఫోటనకు గురై యిద్దరూ మరణిస్తారు. జస్వంత్, నళినీల ప్రేమ సఫలమవుతుంది. కాని ఉషోదయకు జరిగిన ప్రమాదంలో చిక్కుపడతారు. విలాస జీవితం గడపాలనుకున్న విరోబా మరణిస్తాడు. ఈ విషయాన్ని కపర్ది కుడిభుజమైన నరసింహకు-ముని తెలియజేస్తాడు.

(గత సంచిక తరువాయి)

బ్యూటీషియన్,"సౌందర్య హెయిర్ స్టయిల్ మార్చమంటావా?" అని అడిగింది.

"ఊ-కాని వసంతగారి హెయిర్ స్టయిల్‌లా వుండాలి."

"అలాగే. రండి. హెయిర్ కట్‌చేసి రింగ్స్‌సెట్‌చేస్తా."

"ఉండండి క్షణం యిక్కడ కూర్చుంటాను. వసంతగారి హెయిర్‌స్టయిల్ ఒకసారి పర్సనల్‌గా చూచి- అది నాకు నచ్చుతుందో లేదో నిర్ధారించుకుంటాను." వెయిటింగ్ రూంలో కూర్చుంటూ అంది రేఖ.

తలూపింది సౌందర్య.

వసంత వచ్చాక తనను పిలుస్తుందని అనుకుంటూ క్లినిక్‌కు వచ్చేవాళ్లను పరీక్షగా చూడసాగింది రేఖ.

సరిగ్గా నాలుగ్గంటలకు సౌందర్య "రండి వసంతాజీ" అంటూ వాకిట్లోదాకా వచ్చి ఒకామెను లోపలకు తీసుకువెళ్లడం గమనించింది రేఖ.

బాబ్డ్‌హెయిర్, స్లీవ్‌లెస్ జాకెట్, జరీ కంచిపట్టుచీరె, జారిపోతున్న యవ్వనాన్ని నిలిపివుంచాలని విశ్వప్రయత్నం చేస్తున్నట్లుంది వసంత.

అరగంట వున్నాక మేకప్ మెరుగులు పూర్తిచేయించుకుని బయటకువస్తున్న వసంతతో-

"మేడం నేను వైట్‌రోజ్ సోప్స్ కంపెనీ తరవున మిమ్మల్ని యింటర్వ్యూ చేయటానికి వచ్చాను" అంది విజిటింగ్ కార్డ్ యిస్తూ.

మనసులోని ఆనందాన్ని కప్పిపుచ్చుకుంటూ "వైట్‌రోజ్ సోప్. పేరు వినలేదే?" అంది వసంత.

"మేడం మేము కొత్తగా సోప్స్ కంపెనీ పెట్టాం. మీరు దయతలచి మా సోప్ వాడుతున్నట్లు స్టేట్‌మెంట్ యిచ్చారంటే మా సేల్స్ యింప్రూవవుతాయి... ప్లీజ్!"

క్లినిక్ బయటకు నడుస్తూ "నో... నెవర్" అంది వసంత. ఆమెవెంటే వెళ్తూ "మేడం-మేడం మిమ్మల్ని యింటర్వ్యూ చేసి మీ దగ్గర స్టేట్‌మెంట్ తీసుకువస్తానని బాస్‌కు ప్రామిస్ చేసాను. ప్లీజ్ నా మాట వినండి. మీరు కోరినంత డబ్బు యిస్తాం."

"వీధిలో ఏమిటీ నస?" విసుగు నభినయిస్తూ అంది వసంత వెళ్లి కార్లో కూర్చుంటూ.

"మేడం....మేడం- ప్లీజ్- నేను మీతోపాటు మీ యింటికి వస్తాను. అయిదంటే అయిదు నిముషాలు యింటర్వ్యూ యివ్వండి. పాతికవేలు డబ్బు యిస్తాము. ప్లీజ్."

వసంత మాట్లాడలేదు. రేఖ కారు ముందు తలుపు తీసుకుని కూర్చుంది డ్రైవర్ ప్రక్కన.

కారు కదిలింది, కారువెనకే మారుతీ జీప్సీ కూడా కదిలింది.

"వైట్ రోజ్‌సోప్‌కు బాగా ఎడ్వర్టయిజ్‌మెంట్ చేస్తున్నారా?" కుతూహలాన్ని అణచుకోలేక అడిగింది వసంత.

"ఇస్తున్నాం మేడం-ఇంగ్లీషు పేపర్లన్నింటిలో ప్రకటనలు వేస్తున్నాం. ముఖ్య భాషలలో వచ్చే దినపత్రిక లన్నింటిలోనూ, టి.వి.లోను, రేడియోలోను ప్రకటన లివ్వబోతున్నాం."

"మీ ఇంటర్వ్యూ అయ్యాక పెద్దయెత్తున పబ్లిసిటీ ప్రోగ్రాం లాంచ్ చేయబోతున్నాం."

"అలాగా! నేను మీ ప్రకటన చూడలేదే?"

"ఇదుగో" పర్సులో వెతుకుతూ "సారీ-పేపర్ ఎడ్వర్‌టయిజ్‌మెంట్ వుండాలి. ఇంటిదగ్గరవుంది. రేపు తెచ్చి చూపుతాను."

కారు తాజ్‌హోటల్ ముందు ఆగింది. డోర్ తెరుచుకుని విలాసంగా నడుచుకుంటూ వెళ్లింది వసంత హోటల్ రూం దగ్గరకు. ఆమె వెంటే రేఖ కొంచెం దూరంగా వీడియో ఎక్విప్‌మెంట్ తెస్తున్న యిద్దరు యువకులు ఫాలో అయ్యారు.

అయిదో అంతస్తులో నాలుగో రూం

ుమీద సన్నగా ట్యాప్ చేసింది వసంత. తలుపు తెరిచిన నడివయసు వ్యక్తి
వసూ" అంటూ వెళ్లి సోఫాలో ర్చున్నాడు.
వసంతతోపాటే రేఖ, విడియోబా గదిలోకి వచ్చారు.
"ఎవరు వీళ్లంతా?" చిరాకుగా అడి తను.
"సారీ డియర్. అయిదు నిముషాలు ుకో" అంటూ అతని దగ్గరకు వెళ్లి టిమీద పడుతున్న జుట్టును సరిచేస్తూ ుగా "సోప్ కంపెనీవాళ్లు నన్ను యింట ్యూచేయటానికి వచ్చారు. అయిదు ుషాలు యింటర్వ్యూచేసి పాతికవేలు ్తామన్నారు."
"అలాగా-కాని యిదంతా ఏమిటి?" మో కెమెరా ఫ్లాష్‌బల్బ్ వెలగడంచూచి కుగా అడిగాడు.
"మీ యిద్దరూ ఎంచక్కా పటౌడీ బు-షర్మిలాలలా మేడ్ ఫర్ యీచ్ ర్ ఫెయిర్‌లా వున్నారు."
"మా అడ్వర్‌టయిజ్‌మెంట్స్‌లో మీ ద్దరూ కలసివున్న ఫొటో వేస్తాం" ఉత్సా గా అంది రేఖ.
ఎర్రతేలు కుట్టినవాడిలా చివాలున సోఫాలోంచి లేచాడు సుందర్‌లాల్.
"ఎవరు నువ్వు? ఏమిటి నువ్వ నేది?"
"కోపం తెచ్చుకోకండి సార్. మీ అనుకూల దాంపత్యానికి కారణం వసం తాజీ వైట్‌రోజ్ వాడటమేనని భారతదే శమంతా మారు మ్రోగేలా న్యూస్‌పేపర్స్ లోనూ, టి.వి.లోనూ రేపేపాటికి ఎడ్వర్ టయిజ్‌మెంట్ యిస్తాము."
"సైతాన్‌కీ బచ్చీ-నిన్ను చంపేస్తా."
"దటీజ్ నాట్ పాసిబుల్ మిస్టర్ సుందర్‌లాల్" పిస్టల్ గురిచూపుతూ బదులిచ్చింది రేఖ.
"ఎవరు నువ్వు?" మొదటిసారిగా సుందర్‌లాల్ గుండె దడతో భయం మొద లయింది.
"నేనెవరయితే నీ కెందుకు? నువ్వు వసంతా యీ హోటల్‌గదిలో సరసాలు ఆడుతున్నట్లు వీడియో ఫిల్మ్‌లోను, ఫొటో లలోను కావలసినంత సాక్ష్యంవుందిప్పుడు నా దగ్గర."
"ఆ! ఎంత మోసం!" వీడియో కెమెరా లాక్కోవాలని ముందుకురికాడు సుందర్‌లాల్.
వీడియో కెమెరామెన్ దగ్గరకు వెళ్లే లోపల అతని కుడి మోకాలిమీద తన కుడిపాదంతో తన్నింది రేఖ.
బిత్తరబోయి బొక్కబోర్లాపడిపోయాడు సుందర్ లాల్.
"యూ........!" పళ్లు నూరుతూ రేఖమీదకు దూకింది వసంత. అంత కష్టపడి చేయించుకున్న మేకప్ ఆమె వయసును దాయలేకపోయాయాక్షణాన.
రేఖ ముఖాన్ని గోళ్ళతో రక్కాలని ముందుకురికిన వసంతకు భంగపాటు ఎదు రయింది.
చప్పున పక్కకుతప్పుకున్న రేఖ కుడి చేతిని చాకులా జాపి మెడమీద యిచ్చిన కరాటే దెబ్బకు బొక్కబోర్లపడిపోయింది వసంత!
"ఏమిటీ ఘోరం? నన్ను బ్లాక్‌మె యిల్ చేస్తున్నావని పోలీసులకు ఫోన్ చేస్తా" ఫోన్‌వైపుగా వెళ్లబోయిన సుంద ర్‌లాల్ రేఖ మాటలకు భయంతో నిలు వుకాళ్లమీద నిలబడిపోయాడు.
"తప్పకుండా చెయ్యి సుందర్‌లాల్! వారం రోజుల్నుండీ నువ్వు వసంత యిక్కడ రూంలో బసచేసిన విషయం,



హోటల్ రిజిస్టర్‌లో మారుపేర్లతో నమోదు చేయించుకున్న విషయం పరిశీలించి వెళ్లారు."

హతాశుడైన సుందర్‌లాల్ నేలమీద నుండి లేచి రేఖమీదకు దూకబోతున్న వసంతను "వద్దు డియర్" అని వారించి "మీ కేం కావాలి?" అని రేఖ నడిగాడు.

"ఇవిగో కాగితాలు. సంపూర్ణ టైల్స్ మేనేజింగ్ డైరెక్టర్‌గా సురేష్ బాబును ఎపాయింట్ చేస్తున్నట్లు సంతకం పెట్టండి. ఇదిగో మీ పేరవున్న లక్ష షేర్స్ ఆయనపేర బదిలీచేస్తూ కాగితం."

"అన్యాయం. నేను సంతకం పెట్టను" కోపంతో బుసపెడుతూ అన్నాడు సుందర్‌లాల్.

"సరే మీ యిష్టం! నేను వెళ్తున్నాను. రేపీపాటికి పేపర్లలో మీ ఫొటోతోపాటు మీ రాసలీలల వివరాలుంటాయి."

"వద్దు వద్దు-కాగితాలు తే సంతకం పెడతాను." హీనస్వరంతో పలికాడు సుందర్‌లాల్.

* * * * * *

"డాడీ - యివిగో డాక్యుమెంట్స్. సంపూర్ణా టైల్స్ మేనేజింగ్ డైరెక్టర్‌గా

మోహినీతాండవం

మిమ్మల్ని అపాయింట్ చేస్తున్నట్లు సుందర్‌లాల్ వ్రాసియిచ్చిన డాక్యుమెంట్. ఇదిగో మీ షేర్స్ సర్టిఫికెట్!"

"వండర్‌ఫుల్ రేఖా - ఎలా సాధించావివి? అయినా సుందర్‌లాల్ నన్ను మోసం చేసాడని నీ కెవరు చెప్పారు?"

"నువ్వు చెప్పకపోతే నాకు తెలీదా డాడీ?"

"ఇంతమంది మనుష్యులున్నారు నా కంపెనీలో - వాళ్లెవరూ సాధించలేనిది ఆడపిల్లవు నువ్వెలా సాధించావు?"

"అదంతా నువ్వడగకు డాడీ - నీ తలనొప్పి పోగొట్టటానికి ఏదో ప్లాన్ వేశాలే" తేలికగా కొట్టివేస్తూ బదులిచ్చింది రేఖ.

"రేఖా నీకు త్వరలో పెళ్లిచేసి అత్తారింటికి పంపాలి. లేకపోతే యిలాగే ఏదో అఘాయిత్యపు పనులు చేస్తూంటావు."

"పో డాడీ." అంటూ అక్కడనుండి పరుగెత్తుకు వెళ్లిపోయింది రేఖ.

కింద గ్యారేజిలో రేఖ కారు స్టార్టయిన శబ్దం వినపడింది సురేష్‌బాబుకు.

పక్కనే నిలబడివున్న పి.ఎ. మాధవతో "రేఖ వెళ్లిందా చూసి చెప్పు" అన్నాడాయన.

కిటికీలోంచి రేఖ డాట్సన్ కారు వెళ్లడంచూసిన మాధవ "అమ్మాయిగారు వెళ్లిపోయారు సార్" అన్నాడు.

"అమ్మయ్య. ఇప్పటికి గుండె ప్రశాంతపడింది. మనం అనుకునే మాటలు అమ్మాయి వింటే ఏదో అఘాయిత్యానికి పూనుకుంటుంది. రోజులు బాగాలేవు."

"అవున్సార్."

"రేఖ పుణ్యమా అని సుందర్‌లాల్‌గాడి బెడద తప్పింది. కాని మనకు యిలాంటి సమస్య లెన్నోవున్నాయి. ఆ పెద్ద పారిశ్రామికవేత్తలందరూ రిటైరైన పోలీసాఫీర్లనో, సీక్రెట్ ఏజెంట్లనో ఉద్యోగాలిచ్చి తమ కంపెనీలలో అట్టిపెట్టుకొని అవాంతరాలెదురైనప్పుడు ఉపయోగించుకుంటారు."

"అవున్సార్. ఆ విషయమే నేనూ ఆలోచించాను."

"మనకు పనికివచ్చే వాడెవడైనా వున్నాడా?"

"ఉన్నాడుసార్. రవితేజ అని చాకులాంటి యువకుడు వున్నాడు. అతను రెండే

ఇప్పటివరకు సీక్రెట్ ఏజెంట్‌గా పనిచేసి ఎంతో పేరుతెచ్చుకున్నాడు శత్రువులకు సింహస్వప్నంగా వుంటాడు ”

“మరింకేం! వెంటనే అతన్ని రమ్మని కబురుచేయి.”

“సార్!”

“ఏమిటి మాధవా?”

“అతనెక్కడవున్నాడో, ఎవరికీ తెలియదుసార్ అతన్ని చంపినవాళ్లకు పదిలక్షలిస్తామని పాకిస్తాన్ సీక్రెట్ సర్వీస్ హెడ్ చాలామందికి రహస్యంగా కబుర్లుచేసాడు ”

“అలాగా?!”

“అందుకే అతను ఉద్యోగం మానుకుని కనపడకుండా పోయాడు ఉద్యోగంలోనే వున్నట్లయితే యీపాటికి అతన్ని ఖతంచేసి వుండేవాళ్లు ”

“అలజడి తగ్గాక బయటకు వద్దామనుకుంటున్నాడేమో! ఒకపని చెయ్యి అతని పేరేమిటన్నావు?”

“రవితేజ అయితే అందరూ అతన్ని ప్లూటో అని పిలుస్తారు.”

“ప్లూటో అంటే యముడని అర్థం!”

“అవున్సార్! అతనిపేరు వింటేనే శత్రుదేశాల గూఢచారులు గడగడలాడుతారు. అప్పగించినపని ఎంతకష్టసాధ్యమైనా సాధించి తీరుతాడు ”

“ఎంత ఖర్చయినా సరే అతన్ని గాలించి వెతకండి. కనపడగానే కోరిన డబ్బిస్తాను - మనకు కావలసిన పనిచేసిపెట్టాలని చెప్పండి ”

“అలాగే సార్ ”

సురేష్‌బాబు పి ఏ మాధవతో మాట్లాడిన విషయాలన్నీ డాట్సన్ కారును నడుపుతున్న రేఖ విన్నది.

తండ్రి సురేష్‌బాబు గదిలో ఏర్పాటుచేసిన ఎలక్ట్రానిక్ బగ్ ట్రాన్స్‌మిట్ చేస్తున్న శబ్దాలను కిలోమీటర్ దూరంలోపల రిసీవర్‌ద్వారా వినగలదామె. అందుకే కారును కిలోమీటర్ దూరంలోపలే తిప్పుతూ సంభాషణ వినసాగింది

“గూఢచారి ప్లూటో నువ్వు ఎక్కడున్నాసరే వెదికి పట్టుకుంటాను” మనసులో అనుకుంది రేఖ.

* * * * * *

ఉదయపూర్‌వచ్చిన దగ్గర్నుండి కాలు కాలిన పిల్లిలా తిరుగుతూనే వున్నాడు నందికేశ్వర.

అరున్నర అడుగుల పొడవు రెండొందల పౌన్ల బరువున్న అతని శరీరం



ప్రాగా కవితోత్సవంలోపాల్గొన్న కొందరు కవులమధ్య డా. సి నారాయణరెడ్డి

ప్రాగా కవితోత్సవం

ప్రాగా పొయిట్రీ ఫెస్టివల్ అంతర్జాతీయ స్థాయిలో జరిగే కవితోత్సవం ప్రాగా 'సోషలిస్టు ఫెడరల్ యుగోస్లావియా' దేశంలోని 'మెసిడోనియా సోషలిస్ట్ రిపబ్లిక్'లో వుంది ప్రాగా పొయిట్రీ ఈవినింగ్స్ అధ్యక్షులు పెట్రె బకెవిస్కీ, డైరెక్టర్ జొవాన్ స్ట్రెజో విస్కీ. ఇండో-యుగోస్లావియా సాంస్కృతిక వినిమయ కార్యక్రమం క్రింద భారతదేశం గత అరు సంవత్సరాల నుంచి ఈ కవితోత్సవానికి ఏటా ఒక ప్రతినిధిని పంపుతోంది.

ఈ సంవత్సరం ఆగస్టు 23 నుంచి 27వరకు జరిగిన 29వ కవితోత్సవానికి భారత ప్రభుత్వం తరఫున డా. సి. నారాయణరెడ్డిని ప్రతినిధిగా పంపింది

ఈ ఉత్సవంలో 30 దేశాలనుండి సుప్రసిద్ధ కవులు పాల్గొన్నారు. అందులో కొన్నిదేశాలు-ఆస్ట్రేలియా, అల్బేనియా, బ్రిటన్, అర్జెంటీనా, బెల్జియం, గ్రీసు, జర్మనీ, ఇరాన్, ఇటలీ, యుగోస్లావియా, కెనడా, పోలెండ్, రొమేనియా, అమెరికా, టర్కీ, హంగరీ, ఫ్రాన్స్, చెకొస్లావేకియా, స్వీడెన్, స్పెయిన్, టునీషియా.

మనసు రసికత్వంతో పొంగిపొరలుతుంది కాని 'వచ్చినపని ముందు' అని తనను తాను హెచ్చరించుకుంటూ ఎలర్ట్‌గా వుండిపోసాగాడు

లేకపోతే నీలంరంగు తివాచీ పరచినట్లున్న పిచోలా సరస్సు పక్కన అల్లంత దూరంలో ఆకుపచ్చరంగుతో కనపడే కొండల వరుస చూస్తూ అందమైన ఆడపిల్లలను వెంటవేసుకు కాలక్షేపంచేసి వుండేవాడు

సందులు గొందులు తిరిగి గాలించిన మీదట అతనికి సలీంఖాన్ పరిచయం అయ్యాడు.

ఉదయపూర్‌లోని రౌడీలలో సలీం ముఖ్యుడు అని విని అతనితో పరిచయం చేసుకుని బార్‌కు తీసువెళ్లాడు

“సలీంభాయ్ - నీ వలన వొక పని కావాలి ఎవరిని అడిగినా నీ పేరే చెప్పారీ వూర్లో!”

“ఏమిటి - చెప్పు బాస్ ”

“మోహిని యీ వూర్లోనే ఎక్కడో వుందట?”

చుట్టూరా జాగ్రత్తగాచూసి గొంతు తగ్గించి “డేంజరస్” అన్నాడు సలీం

“ఆడపిల్లను చూచి భయపడుతున్నావా? ఆడపిల్ల ఎంత పొగరుబోతు అయితే అనుభవం అంత రుచిగా వుంటుంది ”

కొంతసేపు తటపటాయించాడు సలీం.

“పోనీ మోహిని ఆచూకీ చెప్పు - నీకు భయమైతే నువ్వు నా వెంట రావద్దులే!”

“బాస్ - సలీం జీవితంలో భయం ఎరుగడు. అనవసరంగా తకలీఫ్‌లో పడతావని సందేహిస్తున్నా ”

“సలీంభాయ్. నీకు నా సంగతి తెలియక అలా అనుకుంటున్నావు ఇందయిదివుంచు” అంటూ వందరూపాయల నోట్లుకట్ట అతని చేతిలో వుంచాడు

సలీం మనసులోని బెరుకుపోయింది. నోట్లకట్ట జేబులో వుంచుకుంటూ "సరే నీ యిష్టం బాస్" అన్నాడు.

* * * * * *

పిచోలా సరసులో వొక పక్కన అద్భుతమైన హావేలీ వుంది. రాచబంధువుల నుండి కొంతకాలం క్రితం చవకగా కొనుక్కుని భవనాన్ని తన అవసరాలకు అనుకూలంగా మార్చుకుంది జులేఖా.

"ఏమిటి సలీం! రాజుగారి పాలెస్‌కు తీసుకువచ్చావు?, ఇక్కడ...." మెల్లెక్కుతూ అడిగాడు నందికేశ్వర.

మాట్లాడకు బాస్ అన్నట్లు నోటిమీద వేలుంచి సైగచేసాడు సలీం.

"ఆయీయే మహారాజ్. ఆయీయే" వంగి నమస్కరిస్తూ వచ్చిందో స్త్రీ. మదనుడు వదలివెళ్లిన దేహాన్ని పై మెరుగులుపూసి మరింత వికృతం చేసిందామె.

"జులేఖాబీ - కుబేరుడిని నీ హావేలీకి తీసుకువచ్చాను - ఎలా మర్యాదచేస్తావో ఏమో!"

"మహారాజ్ అడుగుపెట్టిన దగ్గర పేదరికం నిలవగలదా? సలీంభాయ్. నీ ఋణం తీర్చుకోలేను."

జులేఖా ముందు దారితీయగా వెనుక నడువసాగారు నందికేశ్వర, సలీంలు.

పెద్దహాల్లో హార్మోనియం, మద్దెలల మోత కనుగుణంగా నృత్యంచేస్తున్నదో అమ్మాయి. ఆ అమ్మాయి వంటిమీద వలువలు విప్పుతున్నాడో యువకుడు!

అందమైన ఆ అమ్మాయి సెక్సీగా వుండి కవ్విస్తూ యువకుడిని రెచ్చగొట్టసాగింది. హాలులో అనేకమంది యువకులు, నడివయసువాళ్లూ, వృద్ధులూ వున్నా అంతా నిశ్శబ్దంగా వున్నారు.

"బాస్ రా వెళ్దాం" సలీం పిలుపు వినబడలేదు నందికేశ్వరకు.

జాడించి కొరడాతో బాదుతున్న మదనుని దెబ్బలు సూటిగా అతని మనసుకే తగుల్తున్నాయి.

చేయిపట్టుకు గుంజుతూ "ఆ పిల్ల తలదన్నే వాళ్లెందర్నయినా నీ రూముకు పంపుతుంది జులేఖా - రా బాస్."

"ఒక్కక్షణం."

హాలులోని జనం వూపిరి పీల్చడం ఆపి చూడసాగారు. డ్యాన్స్‌చేసే అమ్మాయి లోపావడాతప్ప మరేం ఆచ్ఛాదన లేకుండా వుంది.

"బాస్" చేయిపట్టుకు లాక్కువెళ్లాడు సలీం.

"నేను చెప్పినవిషయం గుర్తుందా నీకు?" అడిగాడు నందికేశ్వర.

"ఏమిటి బాస్?"

"మోహిని."

తలూపుతూ మాట్లాడవద్దని సైగ చేసాడు. జులేఖా పెద్ద పడకగదిలోకి దారి తీసింది. విశాలమైన పందిరిమంచం, పట్టు పరువులు, బాలీసులు - సన్నని అగరు ధూపం గదిని పరిమళవంతం చేస్తున్నది. వెళ్లి మంచంమీద కూర్చున్నాడు నందికేశ్వర.

స్కాచ్ విస్కీ గ్లాసులోకి వంపి చల్లని నీళ్లు కలిపి నందికేశ్వర చేతికందించింది జులేఖా.

"జులేఖాబీ -"

"చెప్పండి మహారాజ్."

"నీకు మోహిని తెలుసా?"

సమాధానం చెప్పకుండా తలవంచుకుని నెమ్మదిగా వెళ్లిపోయింది జులేఖా.

"మోహిని విషయం అడగ్గానే సమాధానం చెప్పకుండా వెళ్లిపోయింది - సూవర్ కా బచ్చీ" తిట్టుకుంటూ గ్లాసులోని ద్రవాన్ని రుచిచూడసాగాడు.

"ఏమిటీ ఘాటువాసన?" రూం నాలుగువైపులా కమ్ముకుంటున్న అగరు ధూపాన్ని చూస్తూ అనుకుంటున్న నందికేశ్వర జాగ్రత్తకోసం హిప్‌హోల్డర్‌లోని పిస్టల్‌ను తడిమి చూసుకున్నాడు.

"పిచ్చివేషాలేస్తే నంది దెబ్బలు రుచి చూస్తారు!" తనలో తను అనుకుంటున్నట్లు గొణిగాడు.

పొగ యెక్కువై వుక్కిరిబిక్కిరి అవుతు "అరే సలీం" అని అరిచాడు. బదులుగా అడుగుల సవ్వడి వినవడింది.

పరీక్షగా చూసాడు. పొగ కమ్ముకున్న మనిషి ఆకారం దగ్గరకువస్తూ కనపడింది.

"అరే సలీం - మాట్లాడవేం?"

ఆకారం మరింత దగ్గరవసాగింది. పిస్టల్ తీయబోయాడు. మెరుపువేగంతో కుడిచేతి మణికట్టుమీద పడిన కరాటేచాప్‌తో పిస్టల్ వెళ్లి దూరంగా పడింది.

"ఎవడ్రా నువ్వు?" లేచి నిలబడేలోపల చేతిని బలవంతంగా మెలితిప్పేసాడు అదృశ్యవ్యక్తి.

భుజందగ్గర ఎముక విరిగింది.

"అబ్బా!"..... మూలుగు పైకిరాకుండా దవడమీద పడ్డ పంచ్‌కి పళ్లు కదిలి ముక్కు చెదిరి రక్తం రాసాగింది.

"ఊ....ఊ" మూలగసాగాడు. జీవితంలో మొదటిసారి భయం అతన్ని వణికింపజేసింది.

"మోహిని కావాల్రా నీకు?!" ఎవరో బుసపెట్టినట్లు వినవడింది.

భయం ఎక్కువై మూల్గు ధ్వని పెరిగింది.

"విరిగిన ఎముకలు అతికించుకుని తొలగిన కీళ్లు సరిచేయించుకుని బుద్ధిగా బతుకు! మళ్లీ జన్మలో మోహిని వూసెత్తకు" పిస్టల్ మీదకు విసిరేస్తూ అన్నాడా అదృశ్యవ్యక్తి.

ఎడమచేతితో పిస్టల్ తడిమిచూచాడు. కార్ట్రిడ్జెస్ ఛేంబర్ ఖాళీగావుంది. ఆ క్షణాన స్పృహ తప్పిందతనికి.

మర్రోజు ఉదయం ఎయిర్‌పోర్ట్ లాంజ్‌లో మెలకువ వచ్చిందతనికి. కుంటుకుంటూ వెళ్లి ఎయిర్‌టికెట్ కొనుక్కుని బొంబాయి ప్లేనెక్కాడు నందికేశ్వర.

* * * * * *

రేఖ కాగితాలమీద సంతకం పెట్టించుకువెళ్లాక సుందర్‌లాల్‌కు కోపం నసాళానికంటింది.

"ఆ పిల్లను యిక్కడకెందుకు తెచ్చావ్

మోహినీతాండవం

జవాబు లేని ప్రశ్న?

"ఆడ-మగ" యను
రెండు పుట్టెను-
ఆకలి-శోకము
కూడ బుట్టెను....
"ఆ నాలుగు
అసలెందుకు పుట్టెను?
ఆ పుట్టించిన
వాడెవరికి పుట్టెను?!"
అని యోచించిన
వాడు చచ్చెను!
ఆ యోచన
లేనివాడు చచ్చెను!!
తనువులు వెళ్ళిందెక్కడకు?!
తిరిగొస్తే గా మరి ఇక్కడకు?!?!

-రాపోలు పరమేశ్వరరావు

అని వసంతమీద అరిచాడు.

"నాకేం తెలుసు డియర్. సోప్ కంపెనీ ఎడ్వర్‌టయిజ్‌మెంట్ కావాలని వెంటబడి వచ్చింది!"

"నీ ముఖానికి ఎడ్వర్‌టయిజ్‌మెంట్ పొకటే తక్కువ. నీ వెర్రిబాగులతనం చూచి బాగా సోప్‌వేసి తోమిందా అమ్మాయి."

"అంతమాటనకు డియర్."

"డియర్‌లేదు గియర్‌లేదు - నా బిజినెస్ ప్లాన్లు తల్లకిందులు చేసావు.' '

"నన్నా అమ్మాయి మోసంచేసింది!" హీనస్వరంతో పలికింది వసంత.

"నీలో అందగత్తెనని అహం బలిసిందని గ్రహించి, చిన్న ట్రిక్‌తో నిన్ను బోల్తాకొట్టించి నా పుట్టి ముంచింది."

ముఖంమీద చేతులుంచుకుని ఏడ్వసాగింది వసంత. "చేసే తప్పుడు పనులన్నీ చేసి ఏడుస్తావెందుకు?" కోపంతో విసురుగా హోటల్ రూం నుండి వెళ్లిపోయాడు సుందర్‌లాల్.

* * * * * *

హోటల్‌రూం నుండి వెళ్లడంవెళ్లడం ఆఫీసుకు వెళ్లిపోయాడు సుందర్‌లాల్.

అవుటాఫ్ టైం కావడంతో ఆఫీస్‌స్టాఫ్ ఎవరూ లేకపోయారు.

వాచ్‌మన్ మాత్రం అయిదో అంతస్తులోని ఆఫీస్‌రూం తలుపు తెరచి కూర్చునే సోఫా శుభ్రంచేసి వెళ్లిపోయాడు.

ఎ.సి. ఆన్‌చేసుకుని ఫ్రిజ్‌నుండి కూల్ బీర్ తీసి గ్లాసులో వొంపుకుని తాగసాగాడు.

పరధ్యానంగా వుండడంవలనా, ఎ.సి. శబ్దంవలన తలుపు తెరచి లోపలకు వచ్చిన వ్యక్తులను గమనించలేదతను.

ఎదురుగా వచ్చి నిలబడిన వ్యక్తులిద్దరినీ చూడగానే అతని గుండె గుభేల్‌మంది.

"హల్లో అర్ధముఖా - సారీ రుద్రాక్షా -యతనెవరు?" శాండోలాటి వ్యక్తివంక సగముఖం పోగొట్టుకున్న వ్యక్తివంక మార్చి మార్చి చూస్తూ అడిగాడు సుందర్‌లాల్.

"కాగితాలమీద సంతకా లెందుకు పెట్టావు?" వున్న వొక్క కన్నూ నిప్పులు కక్కుతుంటే గర్జించాడు అర్ధముఖ.

అతని అర్ధముఖంలో వ్యక్తమవుతున్న క్రౌర్యానికి విచలితుడయి "ఏం చెయ్యను భాయ్ - ఆ సురేష్‌గాడు నన్ను బ్లాక్ మెయిల్ చేయించి సంతకాలు పెట్టేట్లు చేసాడు."

"బ్లాక్‌మెయిల్ చేస్తే బెదిరిపోయావా?" పళ్లు నూరుతూ గర్జించాడు అర్ధముఖుడు.

"పెళ్లాం పిల్లలు కలవాడిని - నలుగురిలో నగుబాటుపాలవుతాననే భయంతో సంతకం పెట్టాను."

"బేవకూఫ్ - వసంత నువ్వు ఒక హోటల్‌రూంలో మారుపేర్లతో వున్నారని నలుగురికి తెలిస్తేనేం? నిన్నేం పోలీసులొచ్చి అరెస్టుచేయలేదుగదా?"

"అపవాదుకి వెరచి!" నీళ్లు నమలసాగాడు సుందర్‌లాల్.

"వారం రోజులక్రితమే నీ షేర్లన్నీ కపర్దిగారి కమ్మినట్లు యీ కాగితాలమీద సంతకంపెట్టు."

"ఎలాభాయి - ఫ్రాడ్‌చేసానని నన్ను సురేష్‌బాబు అరెస్టుచేయిస్తాడేమో?"

కొనదేలిన పిడిబాకు అర్ధముఖుని చేతిలో మెరసింది.

సుందర్‌లాల్ వంట్లోంచి వస్తున్న వణకుని అణచుకుని ఎలాగో కాగితాలమీద సంతకం పెట్టాడు.

అర్ధముఖ తల ఆడించడం చూడగానే, బృహదీశ్వర ప్యాంట్‌జేబులోని సీసాలో ద్రవం దూదిమీద పోసి సుందర్‌లాల్ ముఖమ్ముందుంచాడు.

"ఏమిటిది?" అంటూనే స్పృహకోల్పోయాడు సుందర్‌లాల్.

అరనిముషం తర్వాత అయిదో అంతస్తు వరండాలోంచి నేలమీదకు సుందర్‌లాల్ దేహాన్ని బంతిని విసిరినట్లు విసిరివేసాడు బృహదీశ్వర!

రేఖ చెప్పకుండా ప్లూటో అచూకీ కోసం బయల్దేరిందగ్గర్నుండీ సురేష్‌బాబుకు ఆందోళన ఎక్కువైంది.

"రోజులేం బాగాలేవు మాధవా. సంపూర్ణ టైల్స్ ప్రొప్రయిటర్ సుందర్ లాల్ ఆత్మహత్య చేసుకున్నాడు. చచ్చేవాడు చావకుండా తన కంపెనీ షేర్లన్నీ బ్యాక్‌డేట్ వేసి పారిశ్రామికవేత్త కపర్దికి అమ్మివేసాడు."

"రేఖ కష్టపడి అతనిచేత సంతకం పెట్టించుకొని తెచ్చిన డాక్యుమెంట్స్ యిక ఎందుకూ కొరగావు. బయట చిక్కులకుతోడు రేఖ చెప్పకుండా యింట్లోంచి వెళ్లిందన్న దిగులు మరీ కృంగదీస్తున్నది!"

"సార్.....అమ్మాయిగారు ప్లూటో... అదే రవితేజ్‌ను వెదకటానికి వెళ్లారేమో?"


"నా భయమూ అదే మాధవా! వొంటరిగా బయల్దేరి వెళ్లింది. ఎక్కడేం కష్టాలు పడుతుందో? అమ్మాయి ఎక్కడున్నాసరే వెతికి తీసుకురమ్మని దేశదేశాలకూ మనుష్యులని పంపు."

"మర్చిపోయా - ఆ ప్లూటోగాడికోసం వెతికించు. అతను వున్న ప్రదేశంలోనే అమ్మాయీ వుండొచ్చు!"

"అవున్సార్."

(ఇంకావుంది)

అనూరాధపై వదంతులు



టి.వి.లో 'రంగ్ తరంగ్' కార్యక్రమం ద్వారా ప్రేక్షకులకు అనూరాధ సుపరిచితురాలే. మనదేశ స్వాతంత్ర్యాన్ని ప్రబోధించే లలిత సంగీతం యీమె ప్రేక్షకులకు టి.వి. ద్వారా అందించారు. ఆమె గురువుగారు గుల్షన్ కుమార్‌కు- యీమెకు మధ్య 'ఏదో' వుందని వదంతులు వ్యాపింపచేస్తున్నారట పనిలేని వాళ్లు. ఇటువంటి వదంతులవల్ల నష్టం ఏమీలేదని, అది జీవితంలో ముందుకు పోవటానికి సహకరిస్తాయని గాసిప్‌లు లేవదీసే వారికి జవాబిస్తోంది అనూరాధ. నాకున్న మెరిట్‌మీదే గుల్షన్ కుమార్ నాకు అవకాశాలిప్పిస్తున్నారని కూడా అంటోందామె. మరి వదంతులువల్ల వచ్చే ప్రయోజనమేమిటో?

ఈవారం లో మీ యోగం

28-9-90 శుక్రవారం మొదలు 4-10-90 గురువారం వరకు

మేషం: ధనలోపం లేదు. వ్యాపారం అధిక లాభదాయకంగా జరుగుటకు ఆస్కారం. వ్యవహారరీత్యా మేలైన సమయం. రాజకీయ మిత్రానుకూలం. ఇష్టబంధు సమాగమం. స్త్రీలకు: సదవకాశాలు, అభివృద్ధి.

వృషభం: యోగదాయకమైన వారం. 'గురు, శుక్ర' గ్రహాలు అనుకూలించనున్నారు. ఆదాయం వృద్ధి చెందనున్నది. రాజకీయంగా పెంపు చేకూరనున్నది. బహుదూరం వెళ్లవలసిన అగత్యం ఏర్పడనున్నది. స్త్రీలకు: ఒకానొక వ్యవహారం సానుకూలంకావటం, ఆదాయమందు పెంపు గమనించండి.

మిధునం: గురుని స్థితి సర్వవిధాలా మేలుగా ఉన్నది! ధనస్థానస్థితి. ధన విద్యాయోగ్యతకు అవకాశం. ఆప్తమిత్రుల రాక, ఆరోగ్యభాగ్యం. వృత్తిలో పెంపు, వ్యాపారానుకూల్యతకు సదవకాశం. రాజకీయంగా అనుకూలత. స్త్రీలకు: చిత్ర రంగానుకూలత, సభాగౌరవం.

కర్కాటకం: రాజకీయంగా మేలున్నది. సభాగౌరవమున్నది. వృత్తియందు అనుకూలత గలదు. ఎంతో కాలంగా యోగప్రదంగాని ఒకానొక వ్యవహారం సానుకూలం కావటం మీకు వార యోగమని గ్రహించాలి. సభా మర్యాదయున్నది. స్త్రీలకు: వృత్తియందు అనుకూలత.

సింహం: విద్యావేత్తల సహాయమున్నది. ధనవంతుల ప్రాపకంరానున్నది. రచయితలకు, గాయకులకు, చిత్ర రంగాన శ్రమించు వారికి అనుకూల సమయంగా గ్రహించండి. దూరప్రాంతాల నుండి బంధువులో, పరిచితులో, మిత్రులో రానున్నారు. 'శ్రమ యింతా అంతా' అని చెప్పవీలులేదు. స్త్రీలకు: శుభసమయం, ఉద్యోగవృత్తులందు అనుకూలం.

కన్య: రాజకీయంగా కొందరకు అనుకూలం. 'జాయింటు' వ్యాపారమందు కొందరకు చెప్పదగిన అనుకూల మార్పులు రానున్నాయి. సాధుసజ్జన సాంగత్యమున్నది. అయినవారి సంబంధంనిశ్చయింపబడనున్నది. స్త్రీలకు: వృత్తియందు పెంపు, అధికవ్యయం. నాల్గవ యింట స్థితుడు, వక్రించిన 'శని' ఆరోగ్యరీత్యా భంగకారకుడు, జాగ్రత్త!

తుల: 'శని' అనుకూలుడు. ఈవారమంతా మీకు యోగప్రదుడు. విద్యావేత్తల, ధనవంతుల సహాయమున్నది. వృత్తియందు పెంపు చెప్పదగిన సమయం. ఇరుగుపొరుగు వారి సహాయమున్నది. అప్రయత్నంగా ధనలబ్ధి. సజ్జనసాంగత్యం, లాభప్రదం. స్త్రీలకు: యోగాధ్యమైన వారం. వస్తుసంపద, నగలు కొనుగోలు చేయుటకు ఆస్కారం.

వృశ్చికం: 'ఏడున్నర సంవత్సర శని బాధ' తగ్గినదని ఆనందింపరాదు. ఇంకా కొన్ని వారాల పాటు లేక పోలేదు. అవకాశాలు చిక్కినట్లే చిక్కి మాయమవుతాయి. అధికంగా వ్యయం కూడ చెప్పవచ్చు. స్త్రీలకు: సంగీత, రంగాన అనుకూలత, చిత్రరంగానుకూల్యత, ఉద్యోగరీత్యా సదవకాశాలున్నాయి, గ్రహించాలి.

ధనుస్సు: రాశియందలి 'వక్రశని' అపవాదులకు, అనవసరంగా దారితీయగలదు. ఆప్తమిత్రులతో వృధా భేదాభిప్రాయాలు రావచ్చు. వృత్తియందు పెంపు చెప్పవీలుగాదు. మీ ప్రతిభ రాణించుటకు అవకాశం లేదు. రాజకీయపు ఎత్తులు సాగిరావు. స్త్రీలకు: ఆదాయమందు వృద్ధి, సాంకేతిక నిపుణులకు, సంగీత నిపుణులకు సదవకాశాలు. స్త్రీలకు: ధనలబ్ధి, వృత్తివికాసం.

మకరం: మీ పలుకుబడి పుంజుకుంటుంది. అయితేనేం, చెప్పరాని వ్యయం చేయవలసిన సమయం, వృత్తియందు పెంపు. రచయితలకు, రాజకీయ వాదులకు, గాయకులకు, పంపిణీదారులకు, భారీ వ్యాపారస్తులకు, పాత్రికేయులకు మేలు. స్త్రీలకు: శుభసమయం, ధనవసతి.

కుంభం: దూరప్రాంతాల నుండి వచ్చిన బంధుమిత్రులకు సర్వ సౌకర్యాలు చేయవలసిన అగత్యమున్నది. పత్రికా నిర్వహణ యందు మీకు సంభవించిన యిబ్బందులు, అనవసరంగా తెచ్చుకొన్న వ్యవహారాలు సానుకూలం కాగలవని, వ్యవహారం లాభప్రదమని గ్రహిస్తారు. స్త్రీలకు: వృత్తి వికాసం, ధనలబ్ధి.

మీనం: 'గురుడు' అనుకూలుడు. 'రాహు కేతువులు' 'రవి' మేలు చేయనున్నారు. ఇక యోగానికి ఏ లోపం లేదు. కొందరకు అప్రయత్న ధనలబ్ధి. నూతనోద్యోగానికి అవకాశాలు, 'జాయింటు' వ్యాపారం లాభప్రదం అగుటకు ఆక్షేపణ లేదు. స్త్రీలకు: సర్వానుకూలత, శుభయోగం, గ్రహించండి.


-విద్వాన్ కోటసత్యరంగయ్యశాస్త్రి

మూడు తరాల నటులు

ఒకే కుటుంబంలోని మూడు తరాలకు చెందిన ముగ్గురు నటులు 1951 లో నిర్మించిన 'ఆవారా' చిత్రంలో నటించారు. వారు కపూర్ కుటుంబానికి చెందిన దివాన్ బద్రినాధ్, పృధ్వీరాజ్‌కపూర్, రాజ్‌కపూర్. ఈ సినిమాలో రాజ్‌కపూర్ సహోదరుడు శశికపూర్ కూడా నటించారు. కాగా–1971 లో నిర్మించిన 'కల్ ఆజ్ ఔర్ కల్' హిందీ చిత్రంలో పృధ్వీరాజ్‌కపూర్, రాజ్‌కపూర్, రణధీర్‌కపూర్ ముగ్గురూ కలసి నటించారు.

ఎద మ్రోగిన వీణ

– చీకటి సుబ్రహ్మణ్యం



"సార్!" అన్న పిలుపుతో తలెత్తి చూశాడు పోస్టుమాస్టర్ రమణయ్య. అతనే– ఆ యువకుడే– నెలలో కనీసం మూడుసార్లు ఆ సబ్ పోస్టాఫీస్‌కు విధిగా వస్తుంటాడు. స్ఫురద్రూపి– ఉంగరాల జుట్టు– కౌంటర్ అడ్డంగా వుంది గాని– లేకుంటే టక్ చేసుకున్న తీరు కూడ అందంగా కన్పించేది రమణయ్యకు. వచ్చిన ప్రతిసారీ అతని చేతిలో ఓ బ్రౌన్ కలర్ ఎన్వలప్ వుంటుంది. అందులో ఏవో కాగితాలు– ఆ కవరు మీద ఏదో అడ్రసు– ఎప్పుడూ రమణయ్య ఆ అడ్రసును చూడలేదు.

ఆ యువకుడి చేతిలోని కవరును తీసుకుని వెయిట్ చూశాడు. తూకానికి సరిపడా లెఖ్ఖలు కవరు మీద వేస్తూ– అడ్రసును చూశాడు. ఏదో పత్రిక తాలూకు అడ్రసు అది.

"మీరు... మీరు రచయితా?"

... వద్ద మరెవ్వరూ లేకపో ... అడిగాడు రమణయ్య ఆ యువకుడ్ని.

అవునన్నట్టు తలూపాడు గాని– ఆతని మొహంలో మాత్రం అసంతృప్తి తొంగి చూస్తోంది. దాన్ని బట్టి 'తిరుగు టపా' రచయిత అని స్పష్టమైంది రమణయ్యకు–

"ఒకమాట... ఏమీ అ... అడుగుతాను!"

రమణయ్య అన్నాడు స్టాంపు లందిస్తూ ఆ యువకుడితో– కొద్దిగా జంకాడు ఆ యువకుడు ఆయన మాటలకు– 'మీ కథలెన్ని అచ్చయ్యాయి? ఎందులో పడ్డాయి?' అని ఆయన అడిగితే జవాబు అతని దగ్గర లేదు.

"అడగండి!" అన్నాడు బెదురుతూనే.

ఆ యువకుడు అనుకున్నట్టు ఆయన ఆ ప్రశ్నలు వేయలేదు.

"మీ అభిమాన రచయిత ఎవరు?" అని అడిగాడు–

ఇంటర్వ్యూ కొత్త మలుపు తిరిగినందుకు సంతోషబడ్డాడు యువకుడు.

... జమ్స్ హా... ...

"వాడెవడు?"

వస్తున్న నవ్వును పళ్ళ బిగువున అదిమేశాడతను.

"ఆంగ్ల రచయిత!"

"బావుంది! మన తెలుగు వారి జబ్బే యిది. తెలుగులో ఎవరూ లేనట్లు ఆయనెవరో– నాకు తెలీని ఇంగ్లీష్ రైటర్ పేరు చెప్తావేమబ్బాయ్?"

"ఉన్నారండీ– ఒకే ఒక రచయిత్రి– ఆమె పేరు సౌమిత్రి!"

ఆ మాటలు చెప్తున్నప్పుడు అతనిలో ఆమె రచనల పట్ల ఎంత ఆసక్తి వుందో ఉచ్చారణలోనే ద్యోతకమౌతుండడం గమనించాడు రమణయ్య. అంతలో ఎవరో కౌంటర్ దగ్గరికి రావడంతో ఆ సంభాషణ అంతటితో ఆగిపోయింది. ఆ యువకుడు స్టాంపు లంటించిన కవరును పోస్టు డబ్బాలో వేసి వెళ్ళిపోయాడు.

★ ★ ★ ★

"సార్!" అన్న పిలుపుతో తలెత్తి చూశాడు రమణయ్య. ఆ యువకుడే చేతిలో బ్రౌన్ కలర్ ఎన్వలప్‌తో నిలబడి వున్నాడు.

"మొన్న మీరు పంపిన కథ అచ్చయిందా?" కవరును అందుకుంటూ అడిగాడాయన.

"ఆ వివరాలు అప్పుడే తెలియవు సార్. దాదాపు ఓ రెండు మాసాలు తర్వాత విషయం తెలుస్తుంది. ఇది మరో పత్రికకు పంపిస్తున్న కథ!"

ఎద మ్రోగిన వీణ

"ఉద్యోగం చేస్తున్నావా?" వెయిట్ చూస్తూ అడిగాడాయన.

"లేదండి! డిగ్రీ పూర్తయింది. ఇంకా నిరుద్యోగినే–!"

"అయితే– అనవసరంగా డబ్బులు పోస్టాఫీస్‌కు తగలెడుతున్నావన్న మాట!"

"అంటే–!"

ఈసారి సూటిగా అడిగాడాయన ఆ యువకుడ్ని 'ఎన్ని కథలు అచ్చయ్యాయ'ని–

తత్తర పడ్డాడా యువకుడు.

"సాహిత్యం మీది చాపల్యం అలాంటిది సార్! మీకు తెలీదనుకుంటాను. కొన్ని కథలు చదువుతూ వుంటే– ప్రేరణ కల్గుతూ వుంటుంది. ఆ స్పందనలే కాగితం మీదికి ఎక్కించాలని ప్రయత్నించి ప్రతిసారీ ఓడిపోతున్నాను సార్! రాసిన ప్రతి కథా తిరిగి వస్తూంది!"

అతని కంఠంలో నిస్పృహ – నిరుత్సాహం.

"తొందర పడకబ్బాయ్! పుట్టిన పిల్లవాడు ఒకేసారి నడవడు. నడక నేర్చుకోడంలో ఎన్నోసార్లు క్రింద పడి– దెబ్బలకు గురవుతాడు. అలాగని నడవడం మానుకోడుగా. ఎన్నో తప్పటడుగులు వేసిన ఆ శిశువు, కొద్ది రోజులకు నడక నేర్చుకుంటాడు. అలాగే కథ రాయడం కూడ– కథలు తిరిగొస్తున్నాయని నిరుత్సాహ పడకుండా– ప్రయత్నించాలి"

ఆయన మాటలు ఆ యువకుడ్ని సంతృప్తిపర్చాయి. ఇన్నాళ్ళూ తను ఎడిటర్ల మీద దురభిప్రాయం కల్గి వుండేవాడు. కాని తన కథలో ఏవో లోపాలున్నాయని మొట్ట మొదటి సారిగా అతనికి అర్థమైంది. అందుకే 'సాహిత్య' మనే తీరాన్ని పూర్తిగా తను చేరలేక పోతున్నానని వూహించుకో గల్గాడు.

కవరుకు స్టాంపులంటించి, పోస్టు డబ్బాలో వేసి వెళ్ళి పోయాడా యువకుడు–

★ ★ ★ ★ ★

"సార్!"

అన్న పిలుపుతో తలెత్తి చూశాడు రమణయ్య. ఆ యువకుడే– అతని చేతిలో ఇప్పుడు బ్రౌన్‌కలర్ ఎన్వలప్ లేదు. పత్రికాఫీసు నుండి వచ్చిన కాంప్లిమెంటరీ కాపీ వుంది.

"నా కథ అచ్చయ్యింది సార్!"

అతనిలో సంతోషం– పాసయినట్లు పరీక్షా ఫలితాలు తెల్సినప్పుడు కూడ అతనంతగా సంతోషించ లేదు. చేతిలో చుట్ట చుట్టుకుని వున్న ఆ కాంప్లిమెంటరీ కాపీ డిగ్రీ కాగితానికంటే ఎంతో విలువైన దానిలా భద్రంగా అతడి చేతిలో బంధించబడి వుంది–

"తెల్సు– అయితే నీ పేరుతో అచ్చయిన ఆ కథ కొద్ది మార్పులు, చేర్పులకు గురయింది!"


రమణయ్య అన్న ఆ మాటలకు ఆశ్చర్య పడ్డాడా యువకుడు. ఆ విషయం ఆయన కెలా తెల్సిందనే సందేహంతో.

"నిజమే సార్! ప్లాట్ నాదే– కాని... శైలిలో, భాషలో మార్పు వుంది. మార్పులకు లోనయిందని మీ కెలాతెల్సు?"

నవ్వాడు రమణయ్య.

"ఆ కథను మార్చింది మరెవ్వరో కాదు. సౌమిత్రి !

"వ్వాట్?"



సునీల్ కొత్త హీరోయిన్

సునీల్ దత్ ఎం పి అయిన సమయంలో విడుదలైన "కాలాధంధా గోరే లోగ్" చిత్రం తనకు మంచి గుణపాఠం నేర్పిందట అందులో స్మగ్లర్ పాత్ర ధరించిన సునీల్ ఎం పి అయి అనేక యిబ్బందులు ఎదుర్కొన్నాడట. ప్రస్తుతం దేశంలో రగులుతున్న వరకట్న సమస్యపై "ఏ అగ్ కబ్ బుఝేగి" అనే చిత్రం నిర్మిస్తున్నాడు ఇందులో లండన్ అమ్మాయి షిబా హీరోయిన్‌గా నటిస్తోంది ఎన్నికల ప్రచారంలో ఈ అమ్మాయి తనకు బాగా సహకరించిందట కూడా ఆగస్టులో విడుదల చేయాలనుకున్న ఈ చిత్రం డింపుల్, రేఖల మూలంగా ఆలస్యమై దీపావళికి విడుదలవుతోందట మరి కొత్త హీరోయిన్ భవిష్యత్తు ఎలా వుంటుందో?



'అవును ఆ అమ్మాయి నా కూతురే పోస్ట్ డబ్బాలో మరో కవరువేసి వెళ్ళాక— ఆ కవరును తీయించి మా అమ్మాయికి యిచ్చాను నీ ప్లాట్‌ను ఎంతో మెచ్చుకుంది కాని శైలి, శిల్పం అందులో లేవు ప్రాణం వున్న మనిషికి గాలి, నీరు ఎంత అవసరమో— మంచి ప్లాట్‌కు శైలి, శిల్పం అవసరం అవి లేకనే మీ కథలు వెనక్కు వస్తున్నాయి మా అమ్మాయి సరిదిద్ది మీ పేరుతో పత్రికకు పంపించింది!'

తనకు పరోక్షంగా సహకరించినందుకు సంతోషపడ్డమేగాక— తన అభిమాన రచయిత్రి వున్న వూరే అయినప్పటికీ చాలా రోజులకు తెల్సుకున్నందుకు చింతించాడా యువకుడు

ఎన్నో యేళ్ళ నుండి ఆమె రచనల్ని చదువుతున్నప్పటికీ— ఆమె ఎడ్రస్‌ను తను తెల్సుకోలేక పోయాడు తెల్సుకోవాలని ప్రయత్నించినా సాధ్యపడలేదు కొందరు రచయిత రచయిత్రుల్లాగే ఆమె ఫోటో ఎక్కడా ప్రచురింపబడలేదు కొందరు నన్నా నాలకు, పబ్లిసిటీకి సుముఖత చూపుతే— కొందరెందుకో అజ్ఞాతంలో వుండిపోతారు అలాంటి వారిలో సౌమిత్రి ఒకతేమో!

ఉన్న వూరు— అంతేగాక— పోస్టు మాస్టర్ కూతురు గనుక ఆ యువకుడికి 'సౌమిత్రి' అడ్రస్ తెల్సుకోడం అట్టే కష్టం కాలేదు పోస్టాపీస్‌ను కట్టేశాక రమణయ్యను పాలో అవుతూ— ఆయన ఇంటిని తెల్సుకున్నాడు అందుకు దొంగలా — గిల్టీగా పీలయినందుకు బాధపడినా— 'సౌమిత్రి' అడ్రస్ తెల్సుకున్నందుకు కొంత థ్రిల్‌ను గూడ పొందాడు

తను నిర్ణయించుకున్న రోజు ప్రకారం శనివారం ప్రొద్దున్నే నిద్రలేచాడు రేడియోలో 'శ్రీ వేంకటేశ్వర సుప్రభాతం' వస్తూంది నవ్వుకున్నాడు తనకు జ్ఞాపకం వున్నంత వరకూ ఏనాడూ సుప్రభాతం వినేంతటి టైమ్‌లో నిద్ర లేవలేదు

త్వరగా డ్రస్సప్ అయి — సౌమిత్రి ఇంటిని చేరుకున్నాడు చుట్టూ కాంపౌండు వున్న ఆ యిల్లు— పెద్ద యిల్లేమీ కాదు ఓ పెంకుటిల్లు కాంపౌండ్‌లోని ఖాళీ స్థలంలో పూలమొక్కలు, వంగ మొక్కలు క్రోటన్స్— ఇరువైపులా వుండి మధ్యలో సన్నటి నడవా—

కాంపౌండ్ గేట్ తెరచుకుని నడవా మీద నడవబోతూ ఠక్కున ఆగిపోయాడు లోపలి నుండి— మృదు మధుర సంగీతాన్ని విన్పిస్తున్న వీణ ఆ వీణ నుండి వచ్చే సంగీత తరంగాల లయకు ఆ కాంపౌండ్‌లోని ప్రతి మొక్కా, చెట్టూ ఎంతో ఆసక్తిగా వింటున్నట్లు అతనికి అన్పించింది

సౌమిత్రి రచయిత్రే కాదు మంచి సంగీతాభిరుచి గలది— ఆ యువకుడి గుండెల్లో ఆమెను ఎంతో వేగంగా కలుసుకోవాలనే ఆరాటం —

వీణా వాయిద్యంలో భూపాల రాగం ఆలాపిస్తున్నది సౌమిత్రి ఆ

దుర్గా భవానీ



దయగనవమ్మా- దుర్గా- భవానీ
జయముల నొసగీ- కాపాడు జననీ

భర్గునిరాణివి- బంభరవేణివి
నిర్గుణ మాతవు- నిర్మల వాణివి
అమల యశస్వివి- అర్థిజనమోదినీ
శ్యామల మూర్తివి- కాత్యాయినీ — దయ

విజ్ఞాన దాత్రివి- వినయశీలివి
అజ్ఞానమును బాపు- ఆర్త రక్షణివి
ఆశ్వయుజ మాసాన- అవతారములు దాల్చి
విశ్వమోహనముగ- వెలిగేటి దేవి — దయ

సుక్షేత్రమగు దివ్య- ఇంద్రకీలాద్రిని
అక్షయముగ వెలసి- ఆదరించే తల్లి
రక్షణ దుర్గము- నీ దివ్యరూపము, శుభ
లక్షణముల నొసగి-వోద్రోలు పాపము — దయ

పి. వి. సీతారామమూర్తి

ఆలాపనలోని రసానుభూతిని పొందిన ప్రకృతి- ఇంకాస్త అలుముకుని యున్న చీకటిని చీల్చుకుంటూ- వెలుగు రేఖలు పూర్తిగా విచ్చుకున్నాయి. అలసిపోయిన ఆమె చేతి వ్రేళ్ళు కూడా వీణా తంత్రులను మీటను మానేశాయి.

ఆ యువకుడి అడుగులు ముందుకు పడ్డాయి. ఓరగా తెరచియున్న తలుపులను నెట్టాడు. కిర్రుమని చప్పుడు చేశాయి. కాని... ఆమె తలతిప్పి చూడలేదు. గుమ్మాని కభిముఖంగా వున్న ఆమె ముఖాన్ని అతను చూసే అవకాశం మరికొన్ని క్షణాల్లో జరగబో తూంది-

"ఏమండి....!"

సన్నగా పిలిచాడు ఆ యువకుడు.

తలత్రిప్పి చూడలేదామె.

ఇంకాస్త గట్టిగా పిల్చాడు.

గదిలో కెవరూ రానట్టే- ఏమీ జరుగనట్టే ఆమె అలాగే వుండిపోయింది.

ఒళ్ళోని వీణను ప్రక్కన పెట్టి వెనుదిరిగి చూసిందామె. అతని

ఎద మ్రోగిన వీణ

పిలుపుతో కాదు- కాజువల్‌గా-

అంతే-

ఆ యువకుడు అప్రయత్నంగా రెండడుగులు భయంతో వెనక్కి వేశాడు. ఆమె అనుమతి లేకుండ లోనికి ప్రవేశించినందుకు కాదు.

ఎన్నో సుందర దృశ్యాలను తన కలంతో అద్భుతంగా మలచిన సౌమిత్రి-

'విధి' కలాన్ని ఆకర్షించలేక పోయింది.

ఎన్నో కథలకు జీవం పోసి- పాఠకుల హృదయాలను స్పందింప జేసిన సౌమిత్రి- ఓ పాఠకుని హృదయంలో భయంకర రూపాన్ని ముద్రిస్తూంది.

కథలలో విశిష్టతను చూపిస్తూ- పుష్టికరమైన కవనాన్ని అల్లిన ఆమె- షష్టిపూర్తి చేసుకున్నట్టున్న వదనంలో కన్పిస్తుందని ఆ యువకుడు వూహించలేదు.

ముఖంనిండా స్ఫోటకపు మచ్చలు- వాటిలో నల్లబడ్డ ముఖం- ఏ కోణంలో నుంచి చూసినా- ఆమెలో అందంకంటే- అందవికారం అధికంగా కన్పిస్తూంది.

ఎన్నో చక్కటి కథలు రాసిన ఆమె-

ఎంతో అందమైన పేరున్న ఆమె-

అందంగా వుంటుందనుకున్న అతని అంచనాను తారుమారు చేసింది.

"నేను... నేను...!"

ఆమె పలుక లేదు. అసలు అతని మాటలు వినిపించినట్టు లేదు. ముఖంలోని భావాలు మాత్రం "మీ రెవరు?" అని మాత్రం ప్రశ్నించాయి.

దిక్కుతోచక గోడలవేపుకు చూశాడు. డమ్ అండ్ డెఫ్ స్కూల్లో మెరిట్ సర్టిఫికెట్‌ను ఓ ఉన్నతాధికారి నుండి అందుకుంటూన్న సౌమిత్రి-

అంటే 'సౌమిత్రి'- మూగది కూడానా?

క్షణకాలం అతని హృదయం విచిత్రానుభూతికి గురైంది.

ఆమె నిర్జీవమైన ముఖం కలదైనా- జీవమున్న రచయిత్రి. ఆమె హృదయంలో ఉన్నత భావాలు- ఆ భావాలే ఆమె రచనల ప్రతీకలు-

అందమున్న తనకు- ఆమె భావాల్లో వీసమంత కూడా లేవు.

నెగటివ్ ఒకరు- పాజిటివ్ ఒకరు.

అప్రయత్నంగా అతని కళ్ళ నుంచి చప్పుడుకాని కన్నీళ్ళు రాలాయి.

నెమ్మదిగా అడుగులు ముందుకు వేశాడు.

అతని పెదవుల కదలిక- ఆమెలో ఆనందాన్ని విరజిమ్మాయి.

విచ్చుకున్న లతాంతాల్లా ఆమె కళ్ళు వెడల్పయ్యాయి.

మరుక్షణంలో ఆ యువకుడి ఛాతి మీద ఆమె తల- అతను నిమురుతూ మృదువైన అతని చేతులు- బందీగా- ఓ ప్రేమమూర్తి కౌగిలిలో 'భార్య'లా సొంత హక్కు అతనికున్నదన్నట్టు గదిలో ప్రశాంతత- నిశ్శబ్దం.

వారిప్రేమను అర్థం చేసుకున్నట్టు రెండు పిచ్చుకలు- ఒకటి ఆడ- ఒకటి మగ- కిచకిచమంటూ- బర్రున వారిపై నుండి బయటకు దూసుకు పోయాయి సరసాలాడుతూ.

మళ్ళీ డాక్టర్ నేనేం చెయ్యాలి?



డా. కొత్త రవీంద్రబాబు

ఎన్. రాములు, కర్నూలు

నాకు 40 సంవత్సరములు. 20 సంవత్సరముల క్రితం గనోరియా వచ్చింది. ఇద్దరు పిల్లలు. బీజాలు వాచి వున్నవి.ఎడమ బీజం తీసివేయించుకుంటే దాంపత్య జీవితానికి ఆటంకమా?

సర్జన్‌కు చూపించుకోండి. బీజం తీసివేసి నందువలన దాంపత్య జీవితం భగ్నంకాదు.

ఎ. వెంకట్రావు, కావలి

20 సంవత్సరములు. మీసాలు రాలేదు.

డాక్టరు గారికి చూపించుకోండి. శారీరక లోపం లేకపోతే పెరాన్‌డ్రెన్ బిళ్ళ రోజుకొకటి చొప్పున మూడు నెలలు వాడి చూడండి.

వి. శంకర్, ద్రాక్షారామం

తొడలు పిరుదులు లావుగా వున్నాయి.

ఆహారంలో కొవ్వు పదార్థాలు తీపి వస్తువులు తగ్గించి తినండి. వ్యాయామం చెయ్యండి లేదా రోజూ 10 మైళ్ళు సైకిల్ తొక్కండి లేదా మూడు మైళ్ళు నడవండి.

పి. రాము, ప్రొద్దుటూరు

వివాహం కాబోతుంది. కాబోయే భార్యకు రొమ్ములు ఎక్కువగా వున్నాయి. ఏమైనా లోపమా? మొదటి రాత్రి ఎంతవరకు చొరవ తీసుకోవచ్చు.

రొమ్ము లెక్కువగా వున్నందు వలన జబ్బు వున్నదనుకో నవసరంలేదు. మొదటి రాత్రి తొందర కూడదు.

విజయ్, విజయవాడ

పురుషాంగం వృషణాలు సరిగా ఎదగలేదు. సెక్స్ స్పెషలిస్ట్‌ను సంప్రదించాలను కుంటున్నాను.

సెక్స్ స్పెషలిస్ట్‌ను సంప్రదించే బదులు డాక్టరు గారిని సంప్రదించండి. పురుషాంగ ప్రమాణానికి ఆ సామర్థ్యానికి సంబంధం లేదు.

కె. లక్ష్మి, విజయవాడ

47 సంవత్సరములు. బహిస్టు ఆగిన దగ్గర నుండి కాళ్ళు నొప్పులు, వళ్ళు నొప్పులు. మందులు వాడితే తగ్గి మళ్ళీ వస్తున్నవి. తలలో బాధ. మర్మావయవం చుట్టూ పేలు. ఈ బాధలు పేల వలనా? ముట్టు ఆగినందు వలనా నాకు ఎముక కాన్సరు వ్యాధి వుందా?

పేలు లేకుండా వుండేందుకు ప్రయత్నించండి. లాజిన్, లోరెక్సిన్ లాటి మందులు రాసినందువలన పేలు పోవచ్చు.

ముట్టు ఆగినందు వలన వచ్చే బాధలు క్రమేపీ తగ్గుతవి.

మీకు ఎముక కాన్సరు వ్యాధి లేదనుకుంటున్నాను. అనుమానం తీరటానికి డాక్టరు గారిని సంప్రదించండి.

ముట్టు పోయే సమయంలో కొన్ని బాధలు నిద్రలేమి కొంతకాలం బాధిస్తుంటాయి. మీకు లైమ్ డిసీజ్ వచ్చిందనుకోవటం లేదు.

పి. ఎస్. రావు, బాపట్ల.

బి. ఎస్. సి. చదువు తున్నాను. పెద్దలతో, ఫ్రెండ్స్‌తో మాట్లాడాలంటే భయపడతాను. వ్రాసేప్పుడు భయపడుతాను. ఈ భయం నా జీవితం మీద ప్రభావం చూపుతున్నది.

జవాబు:- ఆడపిల్లలు తిరిగి మగపిల్లలు తిరుగక చెడుతారంటారు!


నలుగురిలో కలసి తిరగటం అలవాటు చేసుకోండి. ఒంటరిగా ప్రయాణాలు చేస్తుండండి. క్రమేపీ భయం పోయి నలుగురిలో మాట్లాడటం అలవాటవుతుంది. డెప్సొనిల్ 25 మిల్లీ గ్రాముల బిళ్ళ రాత్రిపడుకో బోయే ముందు రెండు నెలలపాటు వాడి చూడండి.

బి.జి.లీ, రామచంద్రాపురం.

మా అక్క వయసు 25 సంవత్సరములు. బియ్యం తింటుంది. ఎంత చెప్పినా అలవాటు మానలేక పోతున్నది. పరిష్కారం ఏమిటి?

జవాబు:- రక్తహీనత వలన బియ్యం, బూడిద, విబూది, సుద్ద తింటుంటారు.

మెబెక్స్ బిళ్ళలు ఉదయం సాయంత్రం మూడు రోజుల పాటు వాడండి. జింకోఫర్ గొట్టాలు రోజు కొకటి రాత్రి భోజనానంతరం రెండు నెలల పాటు వాడండి.



తిమిర సంహారణం
తిమిర సంహారణం

తిమిర సంహారణం

తిమిర స
తిమిర స

మొత్తానికి నేను కోరుకున్నట్టే హైదరాబాదుకి ట్రాన్స్ఫర్ వచ్చేసింది. ఈ బ్రాంచిలో ఎక్కువ స్టాఫ్ లేరు. మేనేజరుతో కలిపి మొత్తం పదిమంది ఉంటారు అంతే. జాయినయిన వారానికే బాగా అలవాటుపడ్డాను. ఇక్కడ పని అంతగా లేదు. కాలక్షేపం బాగానే ఉంది. ఓ చిన్న రిక్రియేషన్ క్లబ్ కూడా ఉంది.

అసలు ఇన్నాళ్ళూ ఆ పల్లెటూర్లో ఎలా ఉద్యోగం చేశానా అని ఆశ్చర్యంగా ఉంది. ఛీ!ఛీ! ఎక్కడ చూసినా మురికి. చదువూ సంధ్యాలేని వాళ్ళందరూ కష్టమర్లు అక్కడ. నూటికి తొంభైమంది వేలుముద్ర గాళ్ళే. వాళ్ళకి అన్నీ అర్థమయ్యేట్టు వివరించేసరికి తలప్రాణం తోకకొచ్చేది.

"సార్! మీకు క్యారేజీ తెచ్చాను." అటెండర్ నాగరాజు పిలుపుతో ఆలోచనల్లోంచి ఈ లోకంలో కొచ్చాను. క్యారేజ్‌తో పాటు ఓ లెటర్ కూడా తెచ్చాడు. ఎక్కడి నుంచి అయ్యుంటుంది? ఇంకెక్కడి నుంచి అయ్యుంటుంది? అమ్మ దగ్గరి నుంచే వచ్చుంటుంది. ఎప్పుడూ డబ్బే డబ్బే! ఇంతకంటే ఏమీ ఉండదిక! అయిష్టంగానే తీసుకుని చదవడం మొదలు పెట్టాను.

చిరంజీవి గోపీకి,

మీ అమ్మ ఆశీర్వదించి వ్రాయునది. ఇక్కడ మేమంతా క్షేమం. అక్కడ నీవు కులాసాగా ఉన్నట్లు తలుస్తాను. అక్కడ నీకు ఎలా ఉంది? అసలే క్రొత్త ప్రదేశం. ఆరోగ్యం బాగా చూసుకో. నిన్ననే చెల్లాయికి ఓ సంబంధం చూశాను. అబ్బాయి బాగానే ఉన్నాడు. పిల్ల కూడా నచ్చిందన్నారు. కానీ మిగతా విషయాలు నీతో సంప్రదించాక చెబుతానన్నాను. ఎందుకంటే నా దగ్గరున్నది కాక ఇంకా కనీసం పదివేలయినా అవసరమౌతాయి. ఇక ఇప్పుడు నీ ఇష్టం. నువ్వు సరేనంటే



వెంటనే వాళ్ళతో వెళ్ళి చెబుతాను. నువ్వు ఆలోచించుకుని ఏ సంగతీ ఉత్తరం వ్రాయి. చెల్లాయి నిన్ను అడిగినట్లు వ్రాయమంది. నీ ఆరోగ్యం జాగ్రత్త. ఉంటాను మరి.

ఆశీర్వచనములతో.....

మీ అమ్మ.

ఉత్తరం పూర్తయ్యేసరికి నాకు అరికాలి మంట నెత్తికెక్కింది. పదివేలంటే పదిరూపాయలు లాగా కనబడతాయేమో

— పారుపూడి విశ్వేశ్వరరావు

రణం తిమిర సంహారణం తిమిర సంహారణం తిమిర సంహారణం తిమిర సంహారణం తిమిర సం

అమ్మకు! అనుకుంటూ క్యారేజీ తీసుకుని డైనింగ్ రూములోకి దారితీశాను. అప్పటికే అక్కడ మా కొలీగ్స్ అంతా చేరి లంచ్ మొదలుపెట్టారు. మా బ్యాంక్ దగ్గరే ఓ చిన్న మెస్ ఉంది. చాలా మంది అక్కడి నుంచే క్యారేజీ తెచ్చుకుంటారు. నేను కూడా అదే పద్ధతి మొదలు పెట్టాను. భోజనం బాగానే వుంటోంది. మా డైనింగురూము చాలా విశాలంగా ఉంటుంది. ఇదే ఆ పల్లెటూర్లో అయితే ఎవరి సీటు దగ్గర వాళ్ళు తినాలే తప్ప వేరే గది అంటూ వుండేది కాదు.

క్యారేజీ విప్పుతూ ప్రక్కకి చూసేసరికి నాగరాజు తన బాక్సు తీసుకుని బయటికి వెళ్ళిపోతున్నాడు.

"అదేమిటి నాగరాజా! నువ్వు ఇక్కడ తినవా!" అన్నాను నేను.

"లేదు సార్! నేను తెచ్చుకున్నదీ...." అంటూ మిగతాది ముక్కు మూసుకుని అభినయించాడు.

"అతను ఎప్పుడైనా ఎన్.వి. తెచ్చుకుంటే అలా బాల్కనీలోకి వెళ్ళి తింటా ఉండి. అది అతని పద్ధతి" అన్నాడు మా కొలీగ్ ప్రభాకరం. ఓహో అదన్న మాట సంగతి అనుకొన్నాను.

సాయంత్రం బ్యాంక్ నించి బయలు దేరుతూ ఉండగా మళ్ళీ అమ్మ వ్రాసిన ఉత్తరం గుర్తొచ్చింది. అయినా 'ఏదో గంతకు తగ్గ బొంతలాంటి సంబంధాలు చూడకుండా పదేపివేలు కట్నాలు ఎందుకు? పరిస్థితులు చూసుకోఖర్లా! ఆ తర్వాత నేనేమై పోవాలి! లాభంలేదు. దీనికి ఏదో ఉపాయం ఆలోచించాలి' అనుకున్నాను.

* * *

బ్యాంకు తెరిచినప్పటినుంచీ రద్దీగానే ఉందిరోజు. చాలా మంది గోల్డులోన్ కోసం వచ్చారు. అంత రద్దీలోనూ అమ్మకి ఏం సమాధానం వ్రాయాలా అని ఆలోచిస్తూనే వున్నాను. కాసేపయాక ఓ ఆలోచన వచ్చింది. బానే వుంది కానీ కొంచెం ఆడ్గా ఉంటుందేమోననిపించింది. అయినా ఫరవాలేదు. అమ్మలాంటి అమాయకురాలు అది గ్రహించలేదు అనుకున్నాను. ఇంతలో కరెంటు పోయింది. కానీ ఇక్కడ ఉక్కపోతలో మ్రగ్గిపోవాల్సిన అవసరం లేదు. మా బ్యాంక్‌కు జనరేటరు ఉంది. అదే ఆ పల్లెటూళ్ళో అయితే ఇక ఇంతే సంగతులు. సాయంత్రం దాకా చెమట కంపు భరించాల్సిందే. ఎప్పుడు కరెంటు పోతుందో మళ్ళీ ఎప్పుడొస్తుందో తెలీదు. నిజంగా నేను చాలా అదృష్టవంతుణ్ణి కాబట్టే కోరగానే ఇక్కడికి ట్రాన్స్‌ఫర్ వచ్చింది.

పన్నెండయ్యేసరికి దాదాపు కష్టమర్లందరూ వెళ్ళిపోయారు. కాగితం తీసుకుని అమ్మకు ఉత్తరం వ్రాయడం మొదలు పెట్టాను.

ప్రియమైన అమ్మకు,

గోపీ నమస్కరించి వ్రాయునది.

ఉత్తరం అందింది. చెల్లాయి పెళ్ళి సంబంధం గురించి నీవు వ్రాసినది చదివి చాలా ఆనందించాను. కానీ ఒక్క విషయం వ్రాయడానికి నాకు చాలా బాధగా ఉంది. నేను ఇక్కడ చేరిన రెండో రోజే నాకు అపెండిసైటిస్ వచ్చింది. మా కొలీగ్స్ వెంటనే ఆస్పత్రిలో చేర్పించారు. ఆపరేషన్‌కి మూడువేలు ఖర్చయ్యింది. ఇంకా కొంతకాలం మందులు వాడమన్నారు. ఇప్పుడు బాగానే ఉంది. నీకు తెలిస్తే కంగారు పడతావని వ్రాయలేదు. మొత్తం చాలా ఖర్చయింది. అయినా వాళ్ళనీ వీళ్ళనీ అడిగి ఓ నాలుగువేల దాకా సర్దుబాటు చేస్తాను. అవసరమైనప్పుడు సహాయ పడలేకపోతున్నందుకు నాకు చాలా బాధగా ఉంది. చెల్లాయిని అడిగినానని చెప్పు.

ఇంతే సంగతులు.

సత్యం.


ఉత్తరం ముగించి తృప్తిగా నిట్టూర్చాను. ఇక ఇంతకు మించిన బ్రహ్మాస్త్రం ఉండదు. ఇంతలో నాగరాజు క్యారేజ్ తెచ్చాడు. క్యారేజ్ తీసుకుని డైనింగ్ రూములోకి వెళ్ళాను. ఇంతలో నాగరాజు బాక్సు తీసుకుని వరండాలోకి వెళ్తున్నాడు. ఓహో! ఇతను ఇవాళ కూడా ఎన్.వీ. అన్నమాట అనుకున్నాను. నేను కూడా నాన్ వెజిటేరియన్‌నే. కానీ మా బ్యాంక్‌లో అందరూ వెజిటేరియన్సే కావడంతో మొహమాటంగా ఉంది. కానీ వారానికోరోజయినా ఎన్.వీ. లేకపోతే ఏం బావుంటుంది? ఒక అటెండరే వారానికి నాలుగు రోజులు ఎన్.వీ దెచ్చుకుంటుంటే నేను తెప్పించుకోలేకపోతే ఎంత ఇన్సల్టు! మంచి మెస్ ఎక్కడుందో అడగాలి. అనుకుంటూ నాగరాజు కోసం వరండాలోకి వెళ్ళాను.

నాగరాజు పిట్టగోడ దగ్గర ఉన్నాడు.

ఓహో! ఇదన్నమాట. ఈ సెక్షను అనుకుంటూ 'నాగరాజూ!' అని పిలిచాను.

ఉలిక్కిపడి వెనక్కి తిరిగాడు నాగరాజు.

ఒక్కసారిగా నిర్ఘాంతపోయాను. నాగరాజు టిఫిను బాక్సులో ఏమీలేదు. కేవలం ఖాళీ బాక్సు, మంచినీళ్ళు ఉన్నాయంతే. అంటే ఇతను ఎన్.వీ. అని చెప్పి ఇక్క-



...డక రావడానికి కారణం....? నాకు తల తిరిగిపోతోంది.

"ఏమిటి నాగరాజూ! ఇదేనా నీ భోజనం!"

అతను చెప్పిన సమాధానం విన్న తరువాత నేను పూర్తిగా భూమిలోకి కూరుకుపోయినట్లనిపించింది నాకు. అతనిది చాలా పెద్ద కుటుంబంట. తండ్రి చిన్నప్పుడే పోతే తల్లి కష్టపడి పెంచి పెద్దచేసిందిట. ఇంకా పెళ్ళి కావలసిన ముగ్గురు చెల్లెళ్ళున్నారట. అతను ఇంకా చెప్తున్నాడు...

"మా చెల్లాయిలకి మంచి సంబంధాలు చూసి పెళ్ళి చేయాలిసార్! మా అమ్మను కష్టపెట్టకుండా చూసుకోవాలి. ఇదేసార్! ఇంతకంటే నాకింకే కోరికలు లేవు. అందుకని తిండికూడా సరిగ్గా తినకుండా డబ్బు దాచుకుని కష్టపడుతున్నానంటే అందరూ జాలి చూపిస్తారు సార్? అది నేను భరించలేను. దయచేసి ఈ విషయం ఎవరితో చెప్పకండిసార్!"

నా కళ్ళ ముందు నాగరాజు రూపం ఎంతో ఉన్నతంగా ఎదిగిపోయింది. నేను పూర్తిగా కుంచించుకు పోతున్నాను. ఆ

తిమిర సంహారణం


క్షణాన నాగరాజు నాకు పాలసముద్రంలో విష్ణుమూర్తిని మోసే ఆదిశేషువులా కనబడ్డాడు. ఇంక అక్కడ ఒక్క క్షణం కూడా ఉండలేకపోయాను. కళ్ళ ముందున్న చీకటి తెరలు తొలగిపోయినట్లనిపించింది. ఛీ...ఛీ...! ఏం బ్రతుకునాది? ఒక్కణ్ణే కొడుకునని అమ్మ నన్ను ఎంత గారాబం చేసేది? తను చెల్లాయితో పోట్లాడినా చెల్లెలినే తిట్టేది. అన్నయ్యకయితే అన్ని పండుగలకీ క్రొత్త డ్రస్సులు కొంటావు. నాకెందుకు కొనవు అని చెల్లాయి దెబ్బలాడితే, రేపొద్దున అన్నయ్య మంచి ఉద్యోగం తెచ్చుకుని నీకు కొనిపెడతాడులే అని నచ్చచెప్పేది. తననెప్పుడూ పొడి అన్నం తిననిచ్చేది కాదు. ఒక్కరోజు స్కూలు నుంచి రావడం ఆలస్యమయితే వాకిట్లోనే కూర్చుని ఎదురు చూస్తుండేది. ఆ అలవాటు పెద్దయ్యాక కూడా పోలేదు. పల్లెటూళ్లో బ్యాంకు నుండి రావడం లేటయినా బయటే ఎదురు చూస్తూ వుండేది.


కానీ తనే అహంకారంతో విసుక్కుంటూ వుండేవాడు. అటువంటి అమ్మ దగ్గర్నుంచీ బ్యాంకులో ఫ్యాన్లు లేవనీ, సౌకర్యాలు లేవనీ ఇక్కడికి ట్రాన్స్ఫర్ చేయించుకున్నాడు. ఇప్పుడు చెల్లి పెళ్ళి గురించి అమ్మ ఎంతో ఆశతో ఉత్తరం వ్రాస్తే అపరేషనవీ ఛీ!ఛీ!.... నన్నా దేవుడు కూడా క్షమించడు.

వెంటనే జేబులోంచి నేను వ్రాసిన ఉత్తరాన్ని తీసి ముక్కలు ముక్కలుగా చింపేశాను.

కాగితాలు తీసుకుని రెండు ఉత్తరాలు వ్రాశాను. ఒకటి అమ్మకి స్వచ్ఛమైన మనస్సుతో. రెండవది మా యూనియన్ లీడరుకి- నన్ను మళ్ళీ మా పల్లెటూరికి ట్రాన్స్ఫర్ చేయించమని.

ఇప్పుడు నా మనసు తేలికపడింది. దట్టంగా పేరుకున్న చీకటిని ఒక్కో ఉషా కిరణం చీల్చి జగత్తును కాంతితో నింపినట్టు, ఈ రోజు నాగరాజులోని నిస్వార్థమైన తల్లి ప్రేమ నాలోని స్వార్థమనే చీకటిని తునాతనకలు చేసి తిమిర సంహారణం చేస్తోంది.







అడ్వొకేట్: బి.భాస్కరరావు ఎం.ఎ.,ఎల్.ఎల్.బి.

ఎస్.ఎమ్. బాషా, కువైట్.

ప్రశ్న: నేను 1987లో కోర్టులో రెండు ఇళ్లు కొన్నాను. 7 భాగాలు కొన్నాను. 2 భాగాలు మా చిన్నాన్నవి, 3 భాగాలు మా అత్తగార్లవి, 2 భాగాలు మా అమ్మగారివి. ఈ 7 భాగాలు ఇప్పుడు నా స్వాధీనంలోనే ఉన్నవి. మా చిన్నాన్న మరణించడంతో మా చిన్నమ్మకు ఇవ్వవలెనని మా అత్తగార్లు ఒక ఇల్లు తీసుకున్నారు. ఒక ఇంటిలో మేము ముందు నుండి ఉన్నాము. మా తండ్రి కూడా మరణించారు. ఆ తర్వాత మా చిన్నమ్మ సబ్ కోర్టుకు పోయి డిక్రీ తెచ్చుకున్నారు. కోర్టు తీర్పు ఈ విధంగా ఉంది. రెండు ఇళ్లు కాలిఫ్ ధర ఒక లక్ష రూపాయలు. ఏడు భాగాలు చేశారు(ముస్లిం లా ప్రకారం). మా తండ్రి రెండు భాగములు మా తల్లికి ఇచ్చారు. రెండు భాగములు మా చిన్నమ్మ మరియు చిన్నమ్మ యొక్క మైనర్ పిల్లలకు ఇచ్చారు. ఒక్కొక్క అత్తకు ఒక్కొక్క భాగము ఇచ్చారు. ఒక షేర్‌కు 14,285 రూపాయలు ఇవ్వాలని తీర్పు ఇచ్చారు. కాని మా చిన్నమ్మ ఇందుకు అంగీకరించలేదు. పబ్లిక్‌గా వేలము వెయ్యమని కోరింది. నేను అప్పుడే కువైట్‌నుంచి వచ్చి వున్నాను. అందరి అంగీకారముతో సంతకములు తీసుకొని కాంప్రమైజ్ పిటిషన్ దాఖలు చేశాను. అప్పటికి నాకు మైనర్ చెల్లెలు, మరియు మైనర్ తమ్ముడు వున్నారు. కాని కోర్టు తీర్పు వచ్చినప్పటికి ఇద్దరూ మైనర్లుకారు. కోర్టు నా పిటిషన్ అంగీకరించారు. అందరికి డబ్బు చెల్లించిన తర్వాత రెండు ఇళ్లు కోర్టు నా స్వాధీనము చేసింది. మా తండ్రిగారి సంతానము ముగ్గురు ఆడపిల్లలు, మరియు ముగ్గురు మగపిల్లలు. ముగ్గురు ఆడపిల్లలకు వివాహములు జరిగినవి. ఇద్దరు మగపిల్లలకు కూడా వివాహము జరిగినది. ఒక తమ్ముడు ఉన్నాడు. ఇంకా పెళ్లికాలేదు. పెళ్లి అయిన తమ్ముడు ఇంట్లో అర్ధభాగము ఇమ్మని రోజూ తగువు పెడుతున్నాడు. ఏమి చెయ్యాలో మీరు సలహా ఇవ్వవలెను.

జవాబు: మీరు కోర్టులో డబ్బు చెల్లించిన తర్వాత కోర్టు మీకు రెండు ఇళ్లు స్వాధీనము చేసింది. మీరు సంపాదించిన ధనముతో మీరు కోర్టులో ఇళ్లు కొన్నారు. కోర్టులో మీరు కొన్న ఇంటి మీద మీ తమ్ముడికి హక్కు లేదు.

జి.యస్.ఆర్.మూర్తి, విశాఖపట్నం.

ప్రశ్న: మా పెద్ద అమ్మాయి సూర్యకాంతం బి.కామ్. ప్యాస్ అయినది. కంప్యూటర్‌లో కోబాల్ లాంగ్వేజ్‌లో ట్రయినింగ్ తీసుకొని డేటా ఎంట్రీ ఆపరేషన్‌లో ట్రయినింగ్ అయినది. విశాఖపట్నం ఎల్.ఐ.సి. వారు కంప్యూటర్ సెక్షన్‌లో డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా 1986లో నియమించారు. 110 రోజులు పని చేయించుకొని జీతము ఇచ్చినారు. తరువాత తీసివేశారు. ఈ విధంగా తొలగింపబడినవారు ట్రిబ్యూనల్‌కు వెళ్లినట్లు 90 రోజులు 1985లో పనిచేసిన వారికి ఉద్యోగం ఇవ్వవలసినదిగా ట్రిబ్యూనల్ ఆదేశాలు ఇచ్చినట్లు తెలిసినది. మీరు ఆంధ్ర సచిత్ర వారపత్రికలో ఇచ్చిన జవాబులు 1986లో చేరినవారుకూడా హైకోర్టునకు వెళ్లవలసినదిగా సలహా ఇచ్చినారు. ఇక్కడ ఎల్.ఐ.సి.వారు ట్రిబ్యూనల్ తీర్పు తెలియనట్లు మాట్లాడుతున్నారు. ట్రిబ్యూనల్ ఎప్పుడు తీర్పు వచ్చినది తెలియపరచవలెను.

జవాబు: నేను ఇచ్చిన సమాధానం ఆంధ్ర సచిత్ర వారపత్రికలో వచ్చినదన్నారు. బహుశా 27-4-90 సంచికలో పడివుంటుంది. ఆ సంచిక నాకు అందలేదు. ఎల్.ఐ.సి.లో 1982 నుండి 1985 లోపల ఎవరైనా 85 రోజులు పనిచేసి వుంటే అటువంటి వారిని పెర్మనెంట్ చెయ్యమని ట్రిబ్యూనల్ ఎవార్డ్ ఇచ్చినట్లు తాడేపల్లిగూడెం నుంచి చీరాల నళినీకాంతారావు ప్రశ్న పంపారు. ట్రిబ్యూనల్ వివరాలు తెలియజెయ్యలేదు. మచిలీపట్నం డివిజినల్ ఆఫీసు వారికి వ్రాసి మీరు వివరాలు పొందవచ్చును. 1985లో పని చేసిన వారికి ఉద్యోగం ఇచ్చి 1986లో పని చేసినవారికి ఉద్యోగం ఇవ్వకపోవడం వివక్ష చూపినట్లు అవుతుంది. రాజ్యాంగములోని 14, 16 అధికరణములకు విరుద్ధము కూడా. మీరు హైకోర్టులో పిటిషన్ పెట్టవచ్చును.

ఆంధ్రసచిత్ర వారపత్రిక
న్యాయ చట్టం-ప్రశ్నలు జవాబులు


ప్రశ్న: ....

పేరు: ....

పూర్తి చిరునామా: ....


....

వెండి తెర మీద వెలుగుతున్న కుటుంబ సభ్యులు!



తారల కుమారులు తారల కుమార్తెలు ఎంతమందో?


1980 జనవరి 9న "రౌడీ రాముడు-కొంటె కృష్ణుడు" చిత్రం ప్రారంభోత్సవంలో ఎన్.టి. రామారావు, బాలకృష్ణలపై క్లాప్ ఇస్తున్న కె. రాఘవేంద్రరావు.



నాగేశ్వరరావు-నాగార్జున

తెలుగు చలన చిత్రరంగంలో ఇటీవలి కాలంలో వారసుల ప్రవేశం ఎన్. టి. రామారావు కుమారుడు నందమూరి బాలకృష్ణ సినీరంగ ప్రవేశంతోనే ప్రారంభమైందని చెప్పవచ్చును.

బాలకృష్ణ 1974 లో తాతమ్మ కల చిత్రంతో నటుడిగా ప్రవేశించినప్పటికీ



విద్యాభ్యాసం ముగిసిన పిదప బయటి చిత్రాల్లో నటించటం ప్రారంభించి 1984 లో 'సాహసమే జీవితం' చిత్రంతో హీరోగా పరిచయమై అనతికాలంలోనే ప్రముఖ కథానాయకులలో ఒకరుగా విశేషమైన ఫాలోయింగ్ సంపాదించుతున్నాడు. బాలకృష్ణ నటించిన మంగమ్మగారి మనవడు, ముద్దుల కృష్ణయ్య, కథానాయకుడు, ముద్దుల మావయ్య మొదలైన చిత్రాలు బాక్సాఫీస్ వద్ద ఘన విజయం సాధించాయి.

శ్రీ ఎన్. టి. రామారావు గారి మరో కుమారుడు హరికృష్ణ శ్రీకృష్ణావతారం, తల్లా? పెళ్ళామా, రామ్- రహీమ్, దాన వీర శూర కర్ణ మొదలైన చిత్రాల్లో నటించి ప్రస్తుతం నిర్మాతగా


స్థిరపడ్డారు హరికృష్ణ కుమారుడు శ్రీ కళ్యాణ్ 'బాలగోపాలుడు' చిత్రంలో నటించాడు

నాగార్జున ప్రవేశం

అమెరికాలో ఎం. బి. ఏ. చదివిన అక్కినేని నాగార్జున బాలనటునిగా పెద్దలు మారాలి సుడిగుండాలు చిత్రాల్లో నటించినప్పటికీ 'విక్రమ్' చిత్రంతో తన తండ్రి అక్కినేని నాగేశ్వరరావు వారసునిగా చలన చిత్రరంగ ప్రవేశం చేశాడు. కలెక్టర్ గారి అబ్బాయి, సంకీర్తన, ఆఖరి పోరాటం, గీతాంజలి, శివ తదితర విజయవంతమైన చిత్రాల్లో నటించి తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్నాడు


శ్రీ అక్కినేని నాగేశ్వరరావు మరో కుమారుడు, ప్రముఖ నిర్మాత వెంకట్ అక్కినేని 'విక్రమ్' చిత్రంలో ఒక్క క్షణం వెండి తెరపై తళుక్కుమని తన ముచ్చట తీర్చుకున్నాడు

కృష్ణ తనయులు



రమేష్

పవర్ స్టార్ కృష్ణ తనయుడు రమేష్ బాలనటుడిగా దేవుడు చేసిన మనుషులు, అల్లూరి సీతారామరాజు, దేవదాసు, నీడ తదితర చిత్రాల్లో


మహేష్


కృష్ణ

నటించి 'సామ్రాట్' చిత్రంతో కథానాయకుడుగా మారాడు. హీరో కృష్ణ మరో కుమారుడు మహేష్. ముగ్గురు కొడుకులు. గూఢచారి 117, కొడుకు దిద్దిన కాపురం తదితర చిత్రాల్లో నటించి ప్రేక్షకుల్లో చక్కని ఇమేజ్ ఏర్పరచు కున్నాడు హీరో కృష్ణ కుమార్తె ప్రియదర్శిని బాలనటిగా సూర్యచంద్ర, శంఖారావం చిత్రాల్లో నటించింది


రామానాయుడు-వెంకటేష్

తాను నిర్మించే ప్రతిచిత్రంలో నూ ఏదో ఒక సన్నివేశంలో ప్రేక్షకులకు కనిపించటం అనవాయితీగా పెట్టుకున్న 'స్టార్ ప్రొడ్యూసర్' డి. రామానాయుడు దొరబాబు, చక్రవాకం చిత్రాలలో మంచి పాత్రలనే ధరించాడు ప్రస్తుతం అభిసారిక, ప్రేమఖైదీ చిత్రాల్లో నటిస్తున్నాడు

శ్రీ రామానాయుని పుత్రుడు

శ్రీ రామానాయుడు కుమారుడైన వెంకటేష్ 'కలియుగ పాండవులు' చిత్రంతో హీరోగా చలన చిత్ర రంగ ప్రవేశం చేశాడు. అంతకుముందు వెంకటేష్ ప్రేమ్‌నగర్ చిత్రంలో బాలనటునిగా కన్పిస్తాడు. వెంకటేష్ రక్తతిలకం, బ్రహ్మపుత్రుడు తదితర చిత్రాల్లో నటించి మాస్ హీరోగా పేరు గడించాడు. 'ప్రేమ' చిత్రంలో రాష్ట్ర ప్రభుత్వంచే ఉత్తమ నటునిగా పురస్కారం పొందాడు

త్రివిక్రముని తనయుడు

ప్రముఖ నిర్మాత ఎన్. త్రివిక్రమరావు పెద్దకుమారుడు నందమూరి కళ్యాణ చక్రవర్తి తొలుత 'అత్తగారూ! స్వాగతం' చిత్రంలో నటించాడు. కళ్యాణ చక్రవర్తి నటించిన మొదటి చిత్రం 'మేనమామ' అయినప్పటికీ మొదట అత్తగారూ స్వాగతం విడుదలైంది. అతడు నటించిన ఇంటిదొంగ, తలంబ్రాలు, లాయర్ భారతీదేవి తదితర చిత్రాలు కూడా విజయ వంత మయ్యాయి. కళ్యాణ చక్రవర్తి 'మనుమల్లో దేవుడు' చిత్రంలో చిన్నప్పటి ఎన్టీఆర్‌గా కనిపిస్తాడు కళ్యాణ చక్రవర్తి సోదరుడు హరీన్ చక్రవర్తి మామాకోడళ్ళ సవాల్, పెళ్ళి కొడుకులొస్తున్నారు చిత్రాల్లో ఇద్దరు హీరోల్లో ఒకనిగా నటించాడు.

నరేష్ రంగప్రవేశం

నటి, దర్శకురాలు విజయనిర్మల కుమారుడు నరేష్ పండంటి కాపురం చిత్రంలో బాలనటునిగా సినీ జీవితాన్ని


విజయనిర్మల

ప్రారంభించి ప్రేమసంకెళ్ళు చిత్రంతో హీరోగా మారి నాలుగు స్తంభాలాట, శ్రీవారికి ప్రేమలేఖ మొదలైన విజయవంతమైన చిత్రాల్లో నటించి మంచి గుర్తింపు పొందాడు. ఇటీవల


నరేష్

పోలీస్ భార్య చిత్రం ఘనవిజయం సాధించటంతో నరేష్ నటజీవితం చక్కని మలుపు తిరిగింది నరేష్ స్వయంగా నిర్మించిన 'దిగ్విజయం' చిత్రం విడుదల కావలసి వుంది

నటుడు, నిర్మాత, దర్శకుడు బాలయ్య కుమారుడు తులసీరామ్ పసుపు తాడు, మా యింటి మహరాజు చిత్రాల్లో నటించాడు నట ప్రపూర్ణ కాంతారావు కుమారుడు మనుషులు- మట్టి బొమ్మలు' చిత్రంలో నటించాడు

అలనాటి నటుడు కే శే అమరనాథ్ కుమారుడు రాజేష్, కుమార్తె శ్రీలక్ష్మి (హాస్యనటి) మంచి గుర్తింపు పొందారు స్వర్గీయ కె వి చలం కుమార్తె దేవి దేవాలయం మొదలైన చిత్రాల్లో నటించింది ప్రస్తుతం ఒక హిందీ

... కుటుంబ సభ్యులు


చిత్రంలో అమీర్‌ఖాన్ సరసన కూడా నటిస్తోంది

ఏడిద నాగేశ్వరరావు ఆత్మబంధువు, సర్కార్ ఎక్స్‌ప్రెస్, ఆస్తులు-అంతస్తులు, చిన్ననాటి స్నేహితులు తదితర చిత్రాల్లో నటించి ఆ తర్వాత నిర్మాతగా మారి శంకరాభరణం, సాగర సంగమం, స్వాతిముత్యం వంటి చిత్రాలను నిర్మించి అంతర్జాతీయ ఖ్యాతి నార్జించాడు బంగ్రోతు భార్యలో ఆయనకు ఒక పాట కూడా వుంటుంది ఆయన కుమారుడు ఏడిద శ్రీరామ్ తొలుత స్వాతి ముత్యం చిత్రంలో నటించి 'స్వరకల్పన'తో హీరోగా మారాడు


విలన్‌గా విశేషమైన ఖ్యాతి నార్జించిన స్వర్గీయ ఆర్ నాగేశ్వరరావు కుమారుడు జయమోహన్ దొంగలకు దొంగ, రహస్య గూఢచారి, దొంగలు బాబోయ్ దొంగలు తదాది చిత్రాల్లో దుష్ట భూమికల్లో నటించాడు

సుహాసిని

చారుహాసన్‌కు 1986 లో జాతీయ స్థాయిలో ఉత్తమ నటుడి అవార్డు లభించింది చారుహాసన్ తెలుగులో శుభోదయం చిత్రంలో నటించాడు చారుహాసన్ కుమార్తె ప్రముఖ నటి సుహాసిని కూడా జాతీయ స్థాయిలో ఉత్తమ నటిగా ఎన్నికైంది తెలుగు, తమిళ, హిందీ, మళయాళ రంగాలలో విశేషమైన పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్న కమల్‌హాసన్ చారు

చారుహాసన్


హాసన్ సోదరుడే కమల్‌హాసన్ జాతీయ స్థాయిలో ఉత్తమ నటునిగా రెండు పర్యాయాలు ఎన్నికయ్యాడు' యాక్షన్ హీరో అర్జున తండ్రి స్వర్గీయ శక్తిప్రసాద్


కమల్

కన్నడంలో 200 లకు పైగా చిత్రాల్లో నటించాడు.

ఒకే కుటుంబానికి చెందిన వారు నటులుగా రాణించటం తెలుగు చిత్ర


సుహాసిని

పరిశ్రమలో మొదటి నుండీ వుంది

ప్రముఖ నటి లక్ష్మి తల్లి కె టి రుక్మిణి బందిపోటు దొంగలు మొదలైన చిత్రాలలో నటించింది లక్ష్మి కుమార్తె ఐశ్వర్య ఇటీవల 'అడవిలో అభిమన్యుడు' చిత్రంలో హీరొయిన్‌గా నటించింది ఆమె నటించిన 'ప్రేమా జిందాబాద్' విడుదల కావలసి వుంది నటి సంధ్య కుమార్తె జయలలిత అనేక తమిళ, తెలుగు చిత్రాల్లో నాయకిగా నటించి ప్రేక్షకులను అలరించింది కాంచన చెల్లెలు విజయ గిరిజ భలేతమ్ముడు చిత్రంలో ఎన్ టి రామారావు సరసన కథానాయకిగా నటించింది నటి జయచిత్ర అలనాటి నటి జయశ్రీ (అమ్మాజీ) కుమార్తె.



రుక్మిణి



లక్ష్మి



ఐశ్వర్య



భాషిణి

జయసుధ

నటి జయసుధ చెల్లెలు సుభాషిణి 'శివరంజని' చిత్రంలో కథానాయకిగా చలనచిత్ర రంగంలో ప్రవేశించి, పెక్కు చిత్రాలలో నటించి ప్రస్తుతం గృహిణిగా స్థిరపడింది. షావుకారు జానకి, ఆమె చెల్లెలు కృష్ణకుమారి చక్కని నటీమణులుగా పేరుపొందారు జానకి మనుమరాలు వైష్ణవి కూడా నటిగా మారింది.

ప్రముఖ నర్తకి' జ్యోతిలక్ష్మి చెల్లెలు జయమాలిని "ఆడదాని అదృష్టం' చిత్రంతో సినిమాలలో ప్రవేశించి అనేక చిత్రాలలో శృంగార భూమికలు పోషించి యువతరాన్ని ఉర్రూతలూగించింది

ప్రముఖ హాస్యనటి గిరిజ తల్లి దాసరి తిలకం కూడా వరూధిని, వరవిక్రయం మొదలైన చిత్రాల్లో నటించింది గిరిజ కుమార్తె సలీమా మేఘసందేశం చిత్రంలో అక్కినేని కుమార్తెగా నటించింది









గిరిజ

శర్మ కుమారుడు

నటుడు పి జె శర్మ కుమారుడు సాయికుమార్ 'దేవుడు చేసిన పెళ్లి' చిత్రంతో చలనచిత్ర రంగంలో ప్రవేశించి స్నేహం, జేబుదొంగ మొదలైన చిత్రాల్లో బాలనటుడిగా నటించి ఇటీవల విడుదలైన యుగకర్తలు, ఇదా ప్రపంచం, కర్తవ్యం చిత్రాల్లో ప్రాధాన్యత గల పాత్రల్లో కనిపించాడు డబ్బింగ్ ఆర్టిస్ట్‌గా కూడా రాణిస్తున్నాడు.

నటి పుష్పలత కుమార్తె మహాలక్ష్మి రెండు జడల సీత, కుట్ర, మాయదారి మరిది మొదలైన చిత్రాల్లో నాయకిగా నటించింది

అలనాటి అందాలతార దేవిక కుమార్తె, కనక నటించిన అనువాద చిత్రం 'గరగాట గోపయ్య' ఇటీవల తెలుగునాట

విడుదలైంది. ఎన్. టి. ఆర్. నిర్మించిన బ్రహ్మర్షి విశ్వామిత్ర చిత్రంలో ఆమె సీతగా నటించింది.


ప్రముఖ సంగీత దర్శకుడు చక్రవర్తి 'అతని కంటె ఘనుడు', గజదొంగ పక్కింటి అమ్మాయి మొదలైన చిత్రాల్లో నటించి, నటుడిగా కూడా ప్రేక్షకుల మెప్పు పొందారు. చక్రవర్తి సోదరుడైన కొమ్మినేని శేషగిరిరావు 'గొప్పవారి గోత్రాలు' చిత్రంలో కథా నాయకుడిగా నటించాడు. ఆ తర్వాత బలిపీఠం, తాతమనవడు మొదలైన చిత్రాల్లో సహాయ పాత్రలు ధరించి దర్శకునిగా స్థిరపడ్డాడు.

ప్రముఖ నటుడు రమణమూర్తి అన్నగారైన జె. వి. సోమయాజులు 'శంకరాభరణం' చిత్రంలో



అజరామరమైన కీర్తిని సంపాదించాడు.

ప్రముఖ గాయకుడు ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం తొలుత మహమ్మద్ బిన్ తుగ్లక్ చిత్రంలో ప్రేక్షకులకు దర్శనమిచ్చాడు. బాలసుబ్రహ్మణ్యం ఆ తర్వాత పక్కింటి అమ్మాయి. వివాహ భోజనంబు మొదలైన చిత్రాలలో







రాజబాబు-చిట్టిబాబు

నటించాడు. బాలసుబ్రహ్మణ్యం సోదరి, ప్రముఖ గాయని ఎస్. పి. శైలజ సాగర సంగమం చిత్రంలో జయప్రద కుమార్తెగా నటించింది. నటి ప్రభ సోదరుడు సురేంద్ర, జయసుధ సోదరుడు త్రినాథ్ ఒకటి, రెండు చిత్రాల్లో నటించారు.

'సుప్రీం హీరో'గా పేరు పొందిన చిరంజీవి సోదరుడు నాగబాబు రాక్షసుడు, మరణ మృదంగం. భగవాన్, ధర్మ తదితర చిత్రాల్లో నటించి ప్రేక్షకుల్లో గుర్తింపు పొందాడు. హాస్య నటుడు అల్లు రామలింగయ్య కుమారుడు, ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ 'హీరో' మొదలైన చిత్రాల్లో నటించాడు.

గ్లామర్ క్వీన్ రాధ సోదరి అంబిక ముఖ్యమంత్రి, విశ్వరూపం, దొంగలు బాబోయ్ దొంగలు వంటి తెలుగు చిత్రాల్లోనూ, పలు తమిళ, కన్నడ చిత్రాల్లోనూ నటించి ప్రస్తుతం గృహిణిగా స్థిరపడింది. వారి సోదరుడు రాంకేశవ్ నటించిన 'ధర్మ' చిత్రం ఇటీవల విడుదలైంది.

నటి భానుప్రియ సోదరి శాంతిప్రియ కాబోయే అల్లుడు, మహర్షి, అగ్ని తదితర చిత్రాల్లో హీరోయిన్‌గా నటించింది. రాధిక చెల్లెలు నిరోషా అనువాద చిత్రం ఘర్షణ, నారీ నారీ నడుమ మురారి చిత్రాలతో యువతరాన్ని ఉర్రూత లూగించింది. ఆమె ప్రస్తుతం బిజీ నటి. ప్రముఖ రచయితలు 'పరుచూరి బ్రదర్స్' కూడా అనేక చిత్రాల్లో నటించి ప్రేక్షకుల ఆదరాభిమానాలు చూరగొన్నారు.




జయప్రద, రామ్‌కుమార్

తెలుగు, తమిళ హాస్య నటుడు నగేష్ కుమారుడు ఆనంద్‌బాబు తమిళంలో బాగా పేరు పొందిన అనంతరం భలేమిత్రులు తదితర తెలుగు చిత్రాల్లో నటించాడు.

శోభన

ప్రతిఘటనలో కాశయ్య పాత్రలో అద్భుతంగా నటించిన కోట శ్రీనివాసరావు సోదరుడు కోట శంకరరావు 'నాకూ పెళ్ళాం కావాలి' తదితర చిత్రాల్లో నటించాడు. మంచి నటీమణులుగా పేరుపొందిన లలిత, పద్మిని, రాగిణిలకు ప్రముఖ నటి శోభన మేనకోడలు అవుతుంది. శోభన మొదట భానుమతి రూపొందించిన 'భక్త ధ్రువ మార్కండేయ' చిత్రంలో నటించింది. మలయాళ సినిమా రంగంలో బిజీస్టార్‌గా మారిన పిదప శోభన విక్రమ్, త్రిమూర్తులు, మువ్వగోపాలుడు, అభినందన మొదలైన



డాక్టర్ తిలకం-గిరిజ



చిత్రాల్లో కథానాయకిగా నటించింది

ప్రముఖ నటి జయప్రద చిన్న తమ్ముడు రాజబాబు సంగీత, రాజమండ్రి రోమియో లు మొదలైన చిత్రాల్లో నటించగా, ఆమె పెద్ద తమ్ముడు శ్రీ రామ్‌కుమార్ 'రాకీ' చిత్రంతో కథానాయకుడుగా పరిచయమయ్యాడు


స్వర్గీయ రాజబాబు సోదరుడు చిట్టిబాబు పల్లెటూరిబావ చిత్రంతో సినిమా రంగంలో ప్రవేశించి ఇప్పటి వరకు దాదాపు 125 చిత్రాలలో నటించాడు. వారి మరో సోదరుడు అనంత్ ఇటీవల 'నారీ నారీ నడుమ మురారి' చిత్రంలో నటించాడు.


చిట్టిబాబు


నాగబాబు




అంబిక


విజయరేఖ


విజయశాంతి




రాధిక, నిరోషా.


భానుప్రియ



నటుడు హరనాథ్ తనయుడు శ్రీనివాసరాజు 'మా తెలుగుతల్లి' చిత్రంలో నటించాడు. భారతి సోదరుడు శశికుమార్ 'అడవిలో అర్ధరాత్రి' చిత్రం ద్వారా తెలుగు తెరకు పరిచయమయ్యాడు. వీరేగాక కొందరు సాంకేతిక నిపుణుల వారసులు కూడా నటులుగా స్థిరపడ్డారు

గుణచిత్ర నటుడు గిరిబాబు కుమారుడు బోసుబాబు, అగ్రశ్రేణి హీరోయిన్ విజయశాంతి సోదరి విజయరేఖ త్వరలో తెలుగు తెరకు పరిచయం కానున్నారు వారికి కూడా కళామతల్లి ఆశీస్సులు లభించి ప్రేక్షకులలో చక్కని గుర్తింపు పొందగలరని ఆశిద్దాం.

—ఆకురాతి శేషాచలం

హాస్యనవల

పట్టువదలని పతివ్రతలు!

శివల జగన్నాథరావు



(గత సంచిక తరువాయి)

పంకజం, స్వరూప ఆందోళన పడుతున్నారు. చంద్రాన్ని ఆ సరికి అరవయి సార్లయినా అడిగారు. "ఎక్కడికెళ్ళిపోయాడు, మీ అన్నయ్య? మీకు తెలిసే వుంటుంది? తెలియకుండా జరగదిలా!!"

చంద్రానికి విసుగ్గా వుంది. ఆశ్చర్యంగానూ వుంది.

"నాకేం తెలీదు! నేనేమయినా వాణ్ణి పొమ్మన్నానా?" అన్నాడు.

"ఏమో?" అంది పంకజం.

ఆ వూరంతా తిరుగుతున్నారు వాళ్లు. బజార్లు, రోడ్లు, బస్టాండ్, సినీమా హాళ్లు, దాదాపుగా వూరంతా గాలించారు.

అంతలో బుంగమీసాలాయన దబదబ నడుస్తూ వచ్చాడు అక్కడికి.

"ఏవమ్మాయిలూ? మీకోసం నేను శానాచోట్ల తిరుగుతున్నానిందాకటి నించీని!" అన్నాడు ఆయాసపడుతూ.

"అయ్యయ్యో! అలానా?" స్వరూప, పంకజం మీసాలాయనకి తమ మీదున్న అపేక్షకి ఎంతో మొహమాటపడ్డారు.

"ఎందుకు బాబాయిగారూ?" అడిగింది స్వరూప.

"ఆ పిచ్చబ్బాయి నాచేతికిట్టే చిక్కినట్లే చిక్కి, అట్టే తప్పించుకు పారిపోయేడమ్మాయ్!" అని చెప్పాడాయన.

"పిచ్చాబ్బాయి" అని ఆయన అంటే, స్వరూపకి మనసు చివుక్కుమంది. ఛీ ఛీ! ఎంత పనిచేశాం!? శుభ్రంగా వున్న మనిషిని లోకం దృష్టిలో పిచ్చివాడిగా చేశాం!! అనుకుని, తన తప్పిదానికి మనసులో చెంపలు వాయించుకొందామె, ఆరాటంగా-

"ఎక్కడండీ కనిపించారాయన?" అడిగింది పంకజం.

"ఈశ్వరుడి గుడిదగ్గర కనిపింతే డమ్మా! నేను గట్టిగా చెయ్యిపట్టుకుంటే గిల్లేసి విడిపించుకుని పారిపోయాడు!"

"అయ్యో! పాపం ఎక్కడికి పోయారో? అసలే ఎర్రటి మనిషి! తిరిగి తిరిగి నల్లబడిపోతారేమో! చక్కటి విగ్రహం కూడా! చిక్కిపోతారిట్లా తిరిగితే...." అంది పంకజం.

చంద్రం అసహనంగా చూశాడు పంకజాన్ని, అతడి కనుబొమ్మలు విసుగ్గా ముడుచుకున్నాయ్.

పంకజం అది గమనించి, స్వరూపకి సైగచేసి చూపించింది.

ఇద్దరూ మెల్లిగా నవ్వుకున్నారు.

బుంగమీసాల భూస్వామిగారు చుట్టూ చూసి, "చీకటి పడిపోయింది బాబూ! ఈ రాత్రి మీరెక్కడ వుంటారు? మా ఇంటికి వచ్చెయ్యండి!" అని చెప్పాడు.

భూస్వామి ఇంటికివెళ్లారు ముగ్గురూ. వారింట్లో భోజనాలు చేశారు. "ఏం? అలా తిన్నావు? సహించలేదా?" అంది స్వరూప పంకజాన్ని.

"సౌభాగ్యరావుగారు లేకుండా ఎలానే? సరదాగా నల్గురం బయలుదేరాం గదే?" అంది పంకజం. చంద్రం అదోలా చూశాడు ఆమెని.

"ఏదో హనీమూనుకి బయలుదేరినట్టే పెద్ద ఫీలింగు ఈవిడకి!" అన్నాడు చంద్రం.

"మీరెందుకలా ఫీలయిపోతారు?" అంది స్వరూప.

"ఇది హనీమూను కాక మరేమిటి? ఆ మాట మీ మనసు లోంచే వచ్చేసింది చూశారా? పంకజం సౌభాగ్యరావు వూసెత్తినప్పుడల్లా, తమరికి పాపం ఏ కండచీమో గుండెక్కుడ్తోందేం?"

చంద్రం "అబ్బే! నాకేం పట్టింది? నాకేం?" అని తడపడ్డాడు.

భూస్వామిగారూ, ఆయన భార్య, చంద్రంని, పంకజంని, వేరే ఒక గది యిచ్చి అందులో ఆ రాత్రి పడుకోమని చెప్పారు. చంద్రం ఒప్పుకోలేదు. పంకజం కొంటెగా, "వాళ్లంత అపేక్షతో గదియిస్తే ఏమయింది మీకు? అయినా ఈమధ్య స్థిమితంలేక బాగా మారిపోయారు బాబూ!" అంది.

"ఛా! వూర్కో!" కసిరాడు చంద్రం.

"ఏం ఫర్వాలేదు బాబూ! మీరిద్దరూ ఆ గదిలో..."

"వద్దండీ! మీకేం తెలీదు!"

"నాకంతా చెప్పింది గదా, మీ ఆవిడ? మీరు గదిలో పడుకోవాల్సిందే ఈరాత్రి! మా అమ్మాయీ! అల్లుడూ మా ఇంటికి వచ్చినట్టే మేము సరదా పడుతున్నాము! కాదనకండి!" అన్నాడు ఆయన.

"మాకు ఆడపిల్లలు లేరమ్మా! వున్న ఒక్క మగపిల్లాడూ దూరంగా ఎక్కడో వుద్యోగం చేస్తున్నాడు! వాడి పెళ్లివాడే చేస్కున్నాడు!" అంది భార్య విచారంగా.

ఆడాళ్లిద్దరినీ ఆ గదిలో పడుకోమని చెప్పి! చంద్రం బయట హాలులో పడుకున్నాడు. వాళ్లెంత చెప్పినా వినలేదు. ఇంటాయనా, భార్య ఇంటికి తాళాలు బిగించారు. చంద్రం పారిపోతాడనీ.

స్వరూప పంకజంతో అంది! "కథ క్లయిమాక్సుకి వచ్చిందంటావా?" పంకజం నిట్టూర్చింది. "నాకేమిటో థ్రిల్లింగు గానూ వుంది! భయంగానూ వుందే! ఇంట్లో వాళ్లంతా ఎంతగోల పెడ్తున్నారో?" అంది.

"ఫర్వాలేదే! చూడూ మన జంటల్లో వాళ్లు వెళ్లినా, మనం వెళ్లినా, ఇద్దరే కేవలం వెడితే, ఇంట్లో వాకిట్లో అనుమానాలు, అపార్థాలూ వస్తాయి! ఏకంగా రెండు జంటలూ పారిపోయేయి గదా? అందుకనీ వాళ్లంతగా ఆందోళన పడర్లే!" అంది స్వరూప.

"కాకపోతే ఆశ్చర్యపోతారందరూ!"

"వీళ్లకేం పోయేకాలం? వూరిమీదకి పారిపోవడం ఏం? ఇష్టపడిన వాళ్లం-ఇంట్లోనే వాళ్ల సరదాలేవో తీర్చమా?" అని



చిన్నకథల చక్రవర్తి

చిన్నకథలు రాయడంలో కిటుకేమిటి? కథక చక్రవర్తి ఓ హెన్రీ వకవక నవ్వాడు ఈ ప్రశ్న అడిగిన మిత్రుణ్ణి చూసి.

"ఏంలేదు. చాలా తేలిక. ముందర కథ ఎలా ముగించాలో ఆలోచించుకోవడం, అది తేల్చుకుని, కథ మొదలుపెట్టి అక్కడికి రాసుకుపోవడం అంతే" అన్నాడాయన.

ఓ హెన్రీ రాసిన కథని ఎన్నడూ మళ్లా తిరిగి చూసుకునేవాడుకాడు. ఆఖరి పేజీ అయిపోగానే, కాగితాలు మడతపెట్టెయ్యడం, టపాలో పడెయ్యడం ఆయన పద్ధతి.


దేన్నిగురించి రాయడం అని అడిగితే, ఆయన చెప్పిన నియమావళి:

దేనిగురించి రాయాలి?

మొదటి నియమం నీకు నచ్చినదాని గురించి రాయడం. ఇంక రెండవదా - అసలు లేదు. రెండోదన్నదేంలేదు.

ఓ హెన్రీ ఈ సూత్రం మీదనే తన కథలన్నీ సృష్టించాడు. ఆయన రాసిన 250 పైచిలుకు కథలలో చాలా భాగం న్యూయార్క్‌లో వుండగా రాశాడు. కథలో పాత్రలకు ఆయన ఏరుకున్న మనుషులలో చాలామంది, చాలీచాలని జీతపురాళ్లతో సరిపెట్టుకుని జీవనం సాగిస్తూ, అందీ అందనీ కోరికలన్నీ కలలలో అందుకుంటూ కాలం గడిపేవారు. న్యూయార్క్ నగర జనాభాలో దొంగలు, పోలీసులు, హోటళ్లలో పనిచేసేవారు, టాక్సీడ్రైవర్లు, నటకులు, స్టెనోగ్రాఫర్లు, దేశద్రిమ్మరులూ ఆయన తీసుకుంటాడు.

ఓసారి ఇలాగే డబ్బు కావలసొచ్చి వొక కథ రాశాడు. అది తన ఏజెంటుకిచ్చి పంపాడు. ఆ ఏజెంటు ఏ ఆఫీసుకెళ్లినా, "అసలు మాకు నాలుగు కథలు బాకీ ఉన్నాడాయన. మళ్లా యిది అమ్మడం



ఏమిటి?" అని జవాబు వచ్చింది. ఏజెంటుకి విసుగెత్తి ఓ హెన్రీకి ఫోను చేసేసరికి ఫర్వాలేదులే అన్నాడు నవ్వుతూ. ఆ కథ కాస్త సర్ది, క్రిస్టమస్ కథగా తయారుచేసి, తనే ఇంకో పత్రికకి అమ్మేశాడట. ఇదీ సారాంశం.

కొందరు దగ్గర కూర్చుని కథ రాయించుకుపోయేవారు.

"ఏవండీ కథ రాశారా?"

"ఆహా... పూర్తి అయిపోయింది" అనేవాడు ఓ హెన్రీ.

"అయితే యిస్తారా?"

"ఆ అదా... పూర్తి అవడం అంటే రాయడం అనికాదు నేనన్నది. ఇదుగో ఇక్కడ... అంతా బుర్రలో వుంది. కావలిస్తే వినండి" అంటూ రాసిన కథ చదివిన పద్ధతిలో పూసగుచ్చినట్లు అన్ని వివరాలతో ఆ కథ చెప్పేసేవాడు ఓ హెన్రీ. ఆ వచ్చిన పెద్దమనిషి "సరే ఇప్పుడు రాసియ్యండి" అంటే, "సరే పది నిమిషాలు కూర్చోండి" అని చకచక రాసిచ్చేవాడు. తన 47 ఏళ్ళ జీవితంలో ఓ హెన్రీ అనేక తరహాల మనుష్యుల మధ్య మసలి, ఎంతో అనుభవం గడించాడు. అన్నిరకాల అనుభవాలూ చవిచూచాడు. జన్మస్థలం ఉత్తరకరోలినా రాష్ట్రంలోని 'గ్రీన్స్‌బరో' అనే చిన్నబస్తీ. 20వ సంవత్సరం వరకూ అక్కడే గడిచింది. ఆ తరువాత టెక్సాస్ వెళ్లి, రాంచి (పశుపోషణ క్షేత్రం)లో పని చేశాడు. దరిమిలా ఆ రాష్ట్రం రాజధాని ఆస్టిన్ వెళ్లి ఒకచోట కొలువుకి కుదిరాడు. ఎతెల్ ఎస్టిస్ అనే అమ్మాయిని పెళ్లి చేసుకున్నాడు. ఆ తరువాత ఆస్టిన్‌లోని నేషనల్ బ్యాంకులో ఉద్యోగం సంపాదిం

అనుకుంటారు!

"ఒస్సే! స్వరూపా! టీవీ కిచ్చేసేరేమోనే మన వాళ్లు మన గురించీ?" అంది పంకజం.

అబ్బ! అలా టీవీకిచ్చేస్తే ఎంత బావున్ను? చక్కగా మనని మనం టీవీలో చూస్కోవచ్చు! నేను కథా, నాటకం పంపినా టీవీ వాళ్లు ఏదీ వేస్కోలేదు! పోనీ ఇలాగయినా నాపేరూ, నా ఫొటో టీవీలో చూస్కోడం అవుతుందే!" అంది స్వరూప.

పంకజం పది నిముషాల్లో పడుకుంది.

స్వరూపకి నిద్ర పట్టలేదారాత్రి.

సౌభాగ్యరావు ఆమె మనసులో కదులుతున్నాడు.

అతనీపాటికి రైలెక్కేసాడా? వూరికెళ్లిపోయేడా? ఏ వూరికెళ్లాడో? వుద్యోగం చేస్తున్న వూరికా? లేక, పెళ్లి జరిగే ఇంటికా? ఏమో! ఒకవేళ ఇంకా అతను

పట్టువదలని పతివ్రతలు

ఈ వూర్లోనే వుంటే?

స్వరూప ఏదో చప్పుడు వింది మెల్లిగా తలుపుతీసి చూసింది.

చంద్రం పడుకోలేదు! అతను లేచి ఎట్లా పారిపోదామా? అని అటు ఇటూ చూస్తున్నాడు! "దొంగదొంగ!" అరిచింది స్వరూప. ఆ కేకలికి చంద్రం హడలిపోయాడు. దొంగంటే అతనికి భయం. వణుకుతూ పక్కగదిలోకి పరిగెత్తాడు. స్వరూప వెంటనే తలుపులాగి బైట గడియపెట్టేసింది.

ఇంటాయనా, భార్యా ఆదారాబాద రావచ్చారు. "దొంగా? ఏడీ? ఎక్కడా?" అనడిగాడు.

స్వరూప నవ్వుతూ, "చప్పుడయితే చూసేను! చంద్రంగారు పారిపోవడానికి వెదుకుతూంటే దొంగనుకునీ అరిచేనండీ! అదిగో! పెళ్లాం దగ్గరికి ఇదే అదననీ ఎలా గదిలో కెళ్లిపోయేరో చూడండి!" అని చెప్పింది.

భూస్వామి, భార్య స్వరూపని బయటహోలులో పడుకోమని చెప్పారు.

పంకజం నిద్రలేచి చూసింది. "ఎవరది? ఏంటా కేకలు!" అని అడిగింది. చంద్రం జరిగింది చెప్పాడు.

అంతలో కరెంటు పోయింది! చీకట్లో పంకజం వొళ్లో పడిపోయాడు చంద్రం కనిపించక. ముద్దుపెట్టుకుని వదిలేసింది. "శుభలేఖ ముద్దు" అంది. అతనికదే తొలి ముద్దు అనుభవం.

గది- చీకటి-అమ్మాయి కౌగిలి-ముద్దు-

చంద్రం దూరంగా వెళ్లి ముడుచుకుని నేలమీద పడుకున్నా! తెల్లారే వరకూ ఆ అనుభూతి అతడిని వదలలేదు.

"ఓ హెన్రీ" కథ

చాడు. 1894లో ఆ ఉద్యోగం సరిపడక ఒక పత్రిక పెట్టాడు. ఆపైన హోస్టన్ పోస్ట్ అనే పత్రికలో చేరాడు. అంతలో అతనిమీద అరోపణ ఒకటి పడింది, నేషనల్ బ్యాంకులో కొంత డబ్బు దుర్వినియోగం చేశాడని. అందువల్ల ఆస్టిన్ కోర్టుకు వచ్చి సంజాయిషీ చెప్పుకోవాలని తాఖీదు

కథలో పాత్రలు. వాళ్ల ఆశలూ, నిరాశలు, కష్టసుఖాలు యితివృత్తాలు.

"ఇతివృత్తానికి ఇదేమిటి అదేమిటి - జీవితంలో ప్రతిఘట్టం, ప్రతి అనుభూతి కావ్యవస్తువే" అన్నదే ఆయన సిద్ధాంతం.

కోకొల్లలయిన కథావస్తువులను పూర్తిగా సద్వినియోగం చేసుకుని, ఎన్నో కథలు వ్రాసిన ఓ హెన్రీ బుర్రలో మనకి చెప్పిన వాటికి ఎన్నోరెట్లు కథలు తోచివుండాలి. ఎందుకంటే తోచిన కథని, నిలకడగా కూర్చుని వ్రాయడం ఆయనకి బద్ధకం. ఏదో 'ఒక పత్రికకి కథ రాసిస్తానంటాడు. వాళ్లు ముందే డబ్బిస్తారు. తీరా ఆ కథ పూర్తయేసరికి, మళ్లా డబ్బు అర్జెంటుగా కావలసివస్తుంది. అందుకని ఆ తయారయిన కథని యింకో పత్రికకి యిచ్చి డబ్బు వచ్చింది.

హెన్రీ కోర్టుకు వెళ్లక, సెంట్రల్ అమెరికాకు, పారిపోయాడు. భార్యను కూడా రమ్మని కబురంపాడు. అప్పటికే క్షయతో తీసుకుంటున్నందువల్ల ఆమె వెళ్లలేదు. కొద్ది రోజులలోనే చనిపోయింది ఆ తరువాత అతను కోర్టుకు వెళ్లాడు. అరోపణ ఖాయపరుస్తూ కోర్టువారు ఐదేళ్ళ



కారాగార శిక్ష వేశారు.

కటకటాల కష్టాలు

ఓ హెన్రీ కటకటాల మధ్య ఉన్నపుడే కథలు రాయటంలో మంచిపేరు తెచ్చుకున్నాడు. అతని సత్ప్రవర్తన చూచి అధికారులు శిక్షకూడా తగ్గించారు.

ఖైదు శిక్ష తనకు అన్యాయంగా వేశారని ఓ హెన్రీ చనిపోయేవరకు అంటూనే వచ్చాడు.

"నా జీవితంలో నేనెన్నడూ ఏదీ దొంగిలించి ఎరుగను. బ్యాంకు డబ్బు కాజేసానని నామీద అభాండం వేశారు. నిజానికి నేనందులో దమ్మిడీ ఎరగను." అని ఒకసారి అతడు జైలు డాక్టరుకి చెప్పాడు.

తను దోషిగా, ఖైదులో కొంతకాలం వుండవలసి వచ్చిందన్న భావంవల్లనే ఓ హెన్రీ అలా వుండేవాడని ఆయన పరిచితుల, మిత్రుల భావం. కథా రచయితగా, తన అసలు పేరు - విలియం సిడ్నీ పోర్టర్ వాడుకోకుండా ఓ హెన్రీ అనే మారుపేరు ఉపయోగించడానికి కూడా ఇదే కారణమని అంటారు. జైలు అధికారులలో ఆరిన్ హెన్రీ అనే ఒక ఆసామి వుండేవాడనీ, ఆ పేరునుబట్టే ఓ హెన్రీ అని ఈయన పేరు పెట్టుకున్నాడనీ చెబుతారు. ఓ హెన్రీ కథలలో ఇది చాలామంచిది అని ఏరిచెప్పడం కష్టం. ప్రతిదీ విశిష్టమైనదే. ఈయన కథల సంపుటం తొలిసారిగా 1904లో కాబేజెస్ అండ్ కింగ్స్ పేరిట వెలువడింది. తరువాత ఫోర్ మిలియన్ అని మరొకటి వచ్చింది.

1910 జూన్ 5న ఓ హెన్రీ చనిపోయాడు. తుది ఘడియలలో తన పరిచారికకు అతను చేసిన వినతి:

"కిటికీలు తెరచిపెట్టు. చీకటిలో ఇంటికెళ్లడం అంటే, నాకు భయం."

[22-2-'56
ఆంధ్రసచిత్రవారపత్రిక నుండి]

శుభలేఖ ముద్దే ఇంత ఇదిగా వుందనుకున్నాడు. మాంగల్యం ముద్దు మరెంత ఇదిగా వుంటుందో?!

స్వరూప ఆ మరునాడుదయమే బయలుదేరింది సౌభాగ్యరావుని వెదకడానికి. చంద్రం ఆమెతో, "మీతోనేనూ ఒస్తాను! వాడీ వూర్లో వున్నాడో? లేడో అసలు?" అన్నాడు.

"నేనూ వస్తాను! మీ ఇద్దర్నీ వదిలేస్తే నేనేం అయిపోతాను?" అని పంకజం బయలుదేరింది.

ఎంత అనుమానమో చూసేరా దానికి? మిమ్మల్ని ఎలా రక్షించుకుంటోందో? అంది స్వరూప.


చంద్రం తలతిప్పుతూ, "అబ్బే! అదేం కాదు" అన్నాడు.

పంకజం వెంటనే, "మీరిద్దరూ వుండండయితే! నేనే సౌభాగ్యం గారిని వెదికీ తీసుకువస్తాను!" అంటూ నడిచింది.

"చాలు చాల్లే!" అంటూ చంద్రం ఆమె వెంట నడవసాగాడు గబగబా.

"చూసేవా, స్వరూ! ఎంత అనుమానమో ఆయనకి నా మీద? అంది పంకజం."

"అపేక్ష!" అని నవ్వింది స్వరూప.



రైల్వే స్టేషనులో సిమెంటు బెంచీ మీద కనిపించేడు సౌభాగ్యరావు వాళ్లకి.

అతని ముఖం ఎంతో వాడిపోయి వుంది!

అతని కాలుకి పెద్ద దెబ్బ తిగ్గినట్టూ, చర్మం చెక్కుకుపోయీ, రక్తం కారీ, కొంత ఎండీ అక్కడ మటుకు వికారంగా వుంది!!


ప్యాంటు చాలా భాగం చిరిగీ పేలిక లయీ వ్రేలాడుతోంది కుడికాలిది!!!

"అయ్యయ్యో! ఏవిట్రా ఈ దెబ్బ? ఏమయింది?"

"ఏక్సిడెంటా?"

సౌభాగ్యరావు బాధగా మూలుగుతూ, "స్కూటరు గుద్దేసింది!" అని చెప్పాడు.

"రైలు ఎక్కేద్దామనీ నేను పరుగు లాంటి నడకతో వస్తోంటే వాడెవడో పీక దాకా తాగేసి స్కూటరు మీదొస్తూ



గుద్దేసేడు! అంతదూరాన పోయి పడ్డాను! స్కూటరు ఈ కాలిమీద గుద్దింది!"

"అబ్బ! నరకం అనుభవించేననుకో!" అన్నాడు సౌభాగ్యరావు తమ్ముడితో.

స్వరూప కళ్లు చెమర్చేయి.

హాస్పటల్‌కి తీసుకెళ్లారు సౌభాగ్యరావుని.

కాలికి కట్టుకట్టి, ఇంజెక్షనిచ్చి, మాత్రలు రాసిస్తే, కొన్నారు.

"రాత్రంతా ఆ బెంచీమీదే స్టేషన్లో వున్నావా?"అడిగారు చంద్రం.

"దెబ్బ తగలగానే ఇద్దరు రోడ్డుమీద పోతున్న వాళ్లు లేవదీసేరు. స్కూటర తను జారిపడీ, నిషాలోంచీ తెప్పరిల్లీ నన్ను వాళ్లింటికి తీసుకెళ్లాడు!"

"అతడి పెళ్లాం తలుపుతీసీ, మొగుడు తాగొచ్చేడని తిట్టి పోసి తలుపువేసేసింది! నాకిలా దెబ్బ తగిలిందని అతను చెప్పినా తలుపు తియ్యలేదు!" "ఇలాంటివాళ్లకంతే కావాలి!" అంది! నేను హడలిపోయేను!

"నువ్వూ దేనికిందోపడి చావు! నాకు నీ పీడ విరగడవుతుంది!" అని తిట్టిందామె మొగుడ్ని. అతను నన్ను నా ఖర్మానికి వదిలేసి, సగం నిషాలో ఆ గుమ్మం దగ్గరే పడుకుండిపోయేడు!

"నేను స్టేషనుకి ఎలాగో కుంటు కుంటూ ఒచ్చేను! రైలు వస్తే ఎలాగో ఎక్కిపోదామనుకుంటే, నాక్కావ ల్సిన బండి రాలేదు! ఛ! అన్నీ దరిద్రాలే!"

సౌభాగ్యరావుని హాస్పటల్ నించీ, మీసాల భూస్వామిగారింటికి తీసుకువచ్చారు. వాళ్లు ఎంతో ఆందోళనపడ్డారు.

"అయ్యయ్యో! ఎంతపనయిందీ? చూసేరా? ఆడపిల్లల్ని కష్టపెట్టకూడదందుకే! వాళ్ల మనసు తడి అయితే, మన బ్రతుకు బాగుండదు" అన్నాడాయన.

సౌభాగ్యరావు ఆయన్ని అదోలా చూసేడు.

కాలుకదలడం ఇంకా కష్టం అయిపోయింది అతడికి.

చంద్రంకి, పంకజంకి ఇచ్చిన గదిలో సౌభాగ్యరావుని పడుకోబెట్టారు మంచం వేసి, డాక్టర్రాసిన టాబ్లెట్లు తీసుకువచ్చి వేస్తున్నారు.

"ఏమిటోనమ్మా! మతి స్థిరంలేని వాళ్లతో చాలా బాధలుంటాయి! ఎప్పుడేం చేస్తారో తెలీదుగదా" అంది ఇంటావిడ.

ఆ మాటకి సౌభాగ్యరావు కాలు మరింత నెప్పెట్టి, అతను బాధగా చూశాడు.

స్వరూప మెల్లిగా అతన్తో, "సారీ అండీ! ఆవిడ మాటలికి ఏం అనుకోకండి!" అని చెప్పింది.

"చాలులే! చేసినదంతా చేసీ "సారీ" ఎందుకు? మీరు వాళ్లతో అలా చెప్పబట్టే గదా, ఆవిడ, ఆయన మమ్మల్ని మెంటల్ పేషెంట్లలా చూస్తున్నారు? అసలు మా రోజులు బాగాలేవు..." అతను నిట్టూర్చాడు.

"సుఖపడే ముందు కొంచెం అయినా కష్టపడాలిట!! అలాగా, మీ ఇద్దరికీ ముందు జీవితాలు ఎంతో బాగుంటాయి కాబట్టే, ఇపుడు కష్టాలుపడ్తున్నారు...' అన్నాడు భూస్వామిగారు, అక్కడికి వచ్చి.

"అంత చక్కటి, మంచి అమ్మాయి లెవరికి దొరుకుతారు, నాయినా? ఈ కాలెంతసేపులే? ఇట్టే నయం అవుతుంది! కాలుబాగవడం కాదు! మనసుని బాగు చేస్కో!" సలహాయిచ్చేడాయన.

మూడురోజులు వాళ్ళింట్లో తప్పనిసరిగా వున్నారు వాళ్ళు నలుగురూ. సౌభాగ్యరావు కాలు నేలమీద మోపలేకపోయాడు.

మూడ్రోజులూ అతని దగ్గర కూచుని, అతని పనులన్నీ చేసింది స్వరూప. జ్వరం ఎక్కువ వచ్చేసీ, ఒక రోజంతా అతను కళ్ళు తెరవలేదు. ఏమయిపోతాడో అని భయపడ్డారు కూడా. రెండోరోజు జ్వరం తగ్గింది.

కళ్ళుతెరిచీ, "నేనెక్కడున్నాను? అనడిగాడు.

స్వరూప," నాదగ్గరే వున్నారు మీరు! నా వళ్ళో తలపెట్టుకుని పడుకున్నారు!" చెప్పింది.

అతను ఆశ్చర్యంగా," అయితే నా తలకిందది తలగడ కాదా? " అన్నాడు. "ఏం బాగాలేదా?" అడిగింది స్వరూప.

" బాగుంది."

"మీరు అంగీకరించితే అన్నీ బాగుంటాయి."

అతని కాలుపట్టుకు రాసిందామె.

" అమ్మోయ్! నెప్పి!" కెవ్వుమన్నాడు.

"నేనేం చేశాను?"

" నీమాట విన్లేదనీ నా కాలుమీద కోపం చూపించేవు!"

నవ్వొచ్చింది స్వరూపకి.

నా అదృష్టంకొద్దీ మీకే దెబ్బ తగిలింది!" అంది.

అతను విస్తుపోయాడు. "ఏమిటీ? నా బాధ, నాదెబ్బ, నాకష్టం నీ అదృష్టమా? చ్ఛాలా తప్పుసుమా! ఎంత శతృత్వం అయినా, మరీ ఇంత పగ సాధించకూడదు!" అన్నాడు.

"మీరిలాగే వుంటే, నా కిష్టం!" అంది స్వరూప.

"ఏమిటీ?! దెబ్బల్తో పడుక్కునీవుంటేనా? హ్హెంత శతృత్వం?!"

"దెబ్బే తగలకపోతే నాకు మీరు దక్కేవారు కారుగదా? అపార్థాలొద్దు! మీ దగ్గరవుండే భాగ్యం నాకు దక్కేదా?"

అతను విసుగ్గా "ఏంటో? నీతో ఏదయినా కష్టమేలాగుంది నాకు!" అన్నాడు.

"నువ్వు భాగ్యం, బంగారం" అంటూ మాట్లాడకు! నీ నోటివెంట అంతంత మంచిమాటలు విన్లేకపోతున్నాను! ఆకాశానికి ఎత్తేయడమో, లేకపోతే పాతాళానికి తోసేయడమో రెండే తెలుసుమీకు! మధ్యది, నేలమీద నిలపడం తెలీదు!ఖర్మ!"

"చాలుగానీ, ఇదిగో హార్లిక్సు తాగండి!" ఇచ్చింది.

అతను గ్లాసుని అనుమానంగా చూశాడు.

"ఏంటలా చూస్తున్నారు? నామీదింకా అనుమానం ఏనా?"

"కాక? నీమీద ఎలా నమ్మకంపెట్టుకోను? ఏ ధైర్యంతో? రోడ్డుమీద కూడా నన్ను పిచ్చి వెధవగా నిరూపించేవు!!"

"క్షమించండేదో అయిపోయిందండీ! హార్లిక్సు తాగండి!"

"ఈ హార్లిక్సులో పిచ్చిమందు కలిపేవో? లేదో? ఏమిటి గ్యారంటీ నాకు? తాగేసే పిచ్చి వెధవలా పేలితే? ఇలాగే తీస్కెళ్లి పిచ్చాసుపత్రిలో పడేసి!! నా అదృష్టంకొద్దీ మీకే పిచ్చివచ్చింది" అని అంటావ్!"

నవ్వాపుక్కోలేకపోతోంది స్వరూప.

"మీరిలాగే పిచ్చివెధవలా వుంటే నా కిష్టం అని కూడా అంటావ్!!"

భళ్లున నవ్వేసిందామె ఆపుకోలేక.

ఆ నవ్వుకి అవతల్నించి చంద్రం, పంకజం వచ్చేసేరు.

"ఏవిటే నవ్వుతున్నావ్?"

"నా యేడుపు మీ స్వరూపకి నవ్వుగా వుంది!" అన్నాడు సౌభాగ్యరావు.

"ఈ హార్లిక్సు నాకెంతో అభిమానంగా, అపేక్షగా ఇచ్చింది చూడు!! నా పిచ్చి ముదరడానికి..."

"తప్పురా!" అన్నాడు చంద్రం.

"ఇదెప్పట్నించిరోయ్!" ఆశ్చర్యపోయాడు సౌభాగ్యరావు.

"అయితే మీరిద్దరూ ఒకటయిపోయేరేంటి?"

చంద్రం అన్నదగ్గరికెళ్లాడు. "ఒరే! నేనిరుక్కుపోయేన్రా!" అని చెప్పాడు.

అన్న నిట్టూర్చాడు. "హు! రోలు వెళ్లి మద్దెల్తో మొరపెట్టుకున్నట్టుంది!" అన్నాడు.

"పంకజంకి పొద్దుట్నించీ వంట్లో బాగోలేదంటోంది! తలనెప్పట! కడుపులో వికారంగా వుందంటోంది!"

"వెధవా! ఎంత పని చేశావ్?!" తిట్టాడు సౌభాగ్యరావు.

"అదేవిట్రా? నన్ను తిడ్తావేవిట్నువ్వు? పంకజంకి ఒంట్లో బాగులేదంటే? నీకు నిజంగా పిచ్చి ఎక్కిందేవిటి?"

"ఎంత పని చేశావ్?!" సౌభాగ్యరావు మళ్లా అన్నాడు.

చంద్రం అన్న దగ్గరగా వెళ్లి పరీక్షగా చూశాడతడిని. స్వరూపని పిలిచి, "ఏవిటన్నయ్యా ఇలా మాట్లాడుతున్నాడు?" అడిగాడు.

వాళ్ల మాటలు స్వరూప వింది.

"అదేంలేదండీ! మీరేం పట్టించుకోకండి! కాలు బాగయిపోతే అంతా రైట్ అయిపోతుందిలెండి!" చెప్పింది.

సౌభాగ్యరావు కోపం వచ్చేసింది. "వెధవా!" తిట్టాడు తమ్ముడిని.

"పంకజంకి వికారంగా వుందని చెప్పలేదూ నువ్వు?"

"చెప్పాను...అయితే?"

"నీవల్లనే ఆ వికారం! వెళ్లి డాక్టరికి చూపించు! పుస్తెకట్టు!"

"ఎవరికిపుస్తె? డాక్టరికా?"

"ఇంకా తప్పించుకోవాలనుకోకు! పంకజం మంచి పిల్ల కాదుసుమా! నిన్ను పిచ్చాసుపత్రిలో పడేస్తుంది జాగ్రత్త!!"

ఆడపిల్లలిద్దరూ నవ్వారు. పంకజం నవ్వాపి మూలుగుతూ, "నాకు తలనొప్పొస్తోంది. కాస్త తలపట్టమంటే చూడండీ! పట్టనంటున్నారాయన" అని చెప్పింది.

"ఎవడికోసం? చేసుకున్న బ్రాహ్మడా అనుభవించకేం జేస్తావన్నట్టూ! వెళ్లరా!" చెప్పాడు సౌభాగ్యరావు.

"ఇప్పుడు తల పట్టమంటుంది! తర్వాత కాళ్లు పట్టమంటుంది! ఛ! నేనేం పట్టను!" చంద్రం మూలిగాడు.

"నా తల పట్టకపోతే నిన్న రాత్రి మీరేం చేశారో అంతా చెప్పేస్తానంతే!" అంది పంకజం.

"పేపర్లో కూడా వేస్తావా? వెయ్యి తల్లీ! వెయ్యి! రేడియోలో చెప్పు! నా పరువు తీసిందానికంటే ఇంకేం తీస్తావు?" అన్నాడు చంద్రం కోపంగా.

పంకజం, "నా తల బద్దలయిపోతోంది!" అని మూలిగింది.

"బద్దలవకేం జేస్తుంది? నీతలనిండా పుట్టెడు పాడు బుద్ధులే! మంచిగా, తేటగా వుంటే తల తేలిగ్గా వుంటుంది!" అన్నాడు చంద్రం.

పంకజం గబగబా వెళ్లిందక్కడినించి.

"వెళ్తే వెళ్లనీయ్! నన్నుచంపుతోంది!" అన్నాడు చంద్రం.

"పెన్నూ, తెల్లకాయితం ఇవ్వండి" అడిగింది పంకజం. ఈ ఇంటాయన్ని. ఆయన ఇల్లంతా వెతికి పెన్సిలు, చిన్న కాయితం ఇచ్చేడు.

గబగబా ఏదో రాసేసి, కాయితం ఆయన కిచ్చేసి, పెరట్లోకెళ్లింది పంకజం. ఆయన ఆ కాయితం చదువుకున్నాడు. చదివేసరికి పెరట్లో దబ్బున చప్పుడైంది!!

"బాబోయ్! ఎంతపని చేసేంది?" అనరుస్తూ ఆయన పరిగెత్తాడు పెరట్లోకి.



అమీర్‌ఖాన్- జూహీచావ్లాను దూరంగా వుంచాడట. అంతేకాదు జూహీతో నటించేందుకు ఒప్పుకోవటం లేదు. మన్సూర్ ఖాన్ చిత్రం 'జో జీతా ఓ సికందర్' చిత్రంలో జూహీనికాదని 'దిల్' హీరోయిన్ మాధురీదీక్షిత్‌ను బుక్ చేయించాడట.

"ఖయామత్ సే ఖయామత్ తక్" చిత్రం నుంచి మంచి స్నేహితులైన అమీర్‌ఖాన్- జూహీలమధ్య ఏం గొడవలు వచ్చాయో తెలియదుగాని చొక్కాపట్టుకొని నిలదీస్తోంది జూహీ- అమీర్‌ఖాన్‌ని. ఇది యిలావుండగా గోవింద- జూహీతో 'జోడీ' అనే చిత్రాన్ని హిట్ చిత్రంగా తీయాలని సంకల్పించాడట. మరి అమీర్- జూహీల మధ్య గొడవేమిటో అంతు చిక్కటంలేదు.

నూతి దగ్గరికెళ్లి తొంగి చూశాడు. మళ్లా ఇంట్లోకి వచ్చి, భార్యనీ, స్వరూపనీ, చంద్రాన్నీ కేకలు వేసి పిలిచాడు.

"ఒరు మొర్రో! కొంపముంచేసిందిపిల్ల! ఇదిగో ఈ కాయితంలో రాసేసి, నూతిలో దూకేసింది!" చెప్పాడాయన.

"ఆ..ఆ.. అయ్యో!"

అందరూ పెరట్లోకి పరిగెత్తారు.

సౌభాగ్యరావుకి వణుకొచ్చేసింది.

పెరట్లోకి ఎలాగో కుంటుకుంటూ వెళ్లాడు.

"ఏంరాసింది? ఏమిట్రాసింది?"

చదివాడాయన గబగబా! "నన్ను పెళ్లాడి, నాతో అన్నీ పంచుకుని, ఇప్పుడు నాకు దూరం అయిపోయిన మా ఆయన చంద్రం గారే నా చావుకి బాధ్యులు!! ఇట్లు పంకజం."

చంద్రం ఒళ్లంతా గజగజ వొణకసాగింది.

"హరివెధవా! ఎంతపని చేశావ్‌రా!" సౌభాగ్యరావు తిట్టాడు.

"ఛీ! దానికి మతిపోయిందేవిటి?" స్వరూప అయోమయంగా నూతి చుట్టూ తిరుగుతూ ఏడుపు ఆపుకుంటోంది.

"నిచ్చెన్లు, తాళ్లు తీసుకురండి!"

అంతలో పెరట్లోవున్న బాత్‌రూం తలుపు తీస్కుని, పంకజం వచ్చింది!!

అందరూ నిశ్చేష్టులయిపోయారు క్షణం

సేపు.

"ఏవిటే ఇది? వెర్రా? పిచ్చా నీకు? నిజంగా నీకెక్కిందా పిచ్చి?" అంది స్వరూప ఏడుపులోంచి కోపంలోకి మారి పోయి.

"ఏవిటమ్మా ఈ కాయితంలో ఇలా రాసేవ్?" ముసలాయన విస్తుపోతూ అడిగాడు.

"ఆయనకి నామీదెంత ప్రేముందో చూద్దామని!" అంది పంకజం.

"అయితే నూతిలో ఆ చప్పుడేమిటి ఇందాకా?"

పంకజం నూతిపక్కనవున్న పెద్ద పెద్ద రాళ్లని చూపించింది.

చంద్రం శరీరం నిండా చెమటే! బట్టలు తడిసి ముద్దయ్యాయి!

పంకజం ముసలాయన చేతిలోంచి కాయితం తీసుకుంది. తన పర్సులో ఆ కాయితం పడేసుకుంది.

"శుభలేఖతోపాటు ఇది కూడానా వాడికి?" అన్నాడు సౌభాగ్యరావు.

వచ్చినట్టూ చంద్రం వెళ్లాడు పంకజం వెనకాల.

ఆ అమ్మాయి మంచంమీద పడుకుంటే, తలపట్టేడు.

"అమ్మాయిలు గడుగ్గాయిలల్లే వున్నారు!" అన్నాడు యింటాయన.

"ఇప్పుడే ఇలా వున్నారీ ఆడపిల్లలు! తర్వాత ఇంకా ఎన్ని అరళ్లు పెడ్తారో పాపం ఆ అబ్బాయిల్ని!" అంది ఇంటావిడ జాలిపడుతూ.

సౌభాగ్యరావుకి కాలుకి దెబ్బతగిలి అవాళ మూడవరోజు!

అటు ఇటు నింపాదిగా నడవగలుగుతున్నాడతను.

"మూడు రోజులు మూడు అందమైన అనుభవాలు చూపించేయి మనకి!" అంది స్వరూప.

"పట్టువదలని పతివ్రతలుగదామీరు?" అన్నాడు చంద్రం.

"ఇలాంటి ఆడపిల్లలు వుంటారని నేనెప్పుడూ కలలో కూడా తలవలేదు!" అన్నాడు సౌభాగ్యరావు.

"ఎందుకు వుండకూడదు? వుంటారు! ఇంకా వుండాలి! మీ మగవాళ్ల ఆటలు సాగనివ్వకూడదు!"

"బయలుదేరి ఎన్నాళ్లయిందీ, మనం ఇంటినించి?"

"రేపటికి వారం రోజులవుతుంది!"

"అదెలా?"

"ఇంట్లోంచి వెళ్లేరోజుతో కలిపి! రైల్లో ప్రయాణం! ఆ రాత్రి! మరునాడు... ఇలా గబగబా గడిచేయి రోజులు!!... ..."

భూస్వామిగారికీ, ఆయన భార్యకి తాము వెళ్లిపోతున్నామని చెప్పారు, ఆ రోజు.

వాళ్లు విచారంగా, "మరో నాలుగు రోజులుంటే మాకు సంతోషంగా వుండేది! మాకెవరున్నారు? చూడండి! ఇంత ఇంటిలో మేం ఇద్దరమే! ఆ భగవంతుడు మిమ్మల్ని పంపించి, మా ఇద్దరికీ ఈ కాస్త సంతోషం అయినా పంచేడు!" అన్నారు

"మరొకసారి తప్పకుండా వస్తాముండీ!"

నలుగురికీ బట్టలు పెట్టారు ఆ దంపతులు పసుపు, కుంకుమ, అరటిపళ్లు ఇచ్చారు

చంద్రం, సౌభాగ్యరావు, పంకజం, స్వరూప రైలు ఎక్కేరు ఇంకా కొద్దిగా కుంటుతున్నాడు సౌభాగ్యరావు

"అవునుగానీ, పతివ్రతలు అని అన్నారేవిటి? ఇందాక వాళ్లింట్లో?" అంది స్వరూప

"కాక మరేమిటి? ఇంత, భరించలేనంత, దీక్ష, ధైర్యం, సాహసం, మామీద అపేక్ష వుంటే మీరు వాళ్లుకాక వేరెవరవుతారు?" అన్నాడు సౌభాగ్యరావు

రైలు పరిగెడ్తోంది

"ఈ రైల్లోనే ఆ రోజు మనం ఎలా వున్నాం?" అని నవ్వాడు చంద్రం

ఆరాటంతో! ఆందోళనతో! ఆవేశంతో! !!

రైలు దిగి, రిక్షాలెక్కి, ఇల్లు చేరుకున్నారు

"ఏవర్రా? ఏవిటీ అఘాయిత్యం!" అన్నది నందివర్ధనం పిన్ని

"మీ మొహాలిడ్వా! ఎంతపని చేసేరర్రా!" అని, గబగబా వెళ్లి ఇంతవ్వు తెచ్చి దిష్టితీసి పారేసింది అది చూస్కోకుండా పారెయ్యడంతో అప్పుడే వొస్తోన్న బాబాయి వొంటిమీద పడింది

"అబ్బ! ఏం జోరే నీకూ! పాడుగిరా! జోరూను!" తిట్టుకుంటూ వొచ్చిన బాబాయి, నలుగురు శాల్తీల్ని చూసి కెవ్వుమన్నాడు

"చంపేశార్రా గాడిదల్లారా! ఎంత ప్రేమయాత్రమీద మోజుంటే మాత్రం ఇలా

పెళ్లిళ్లు అవకుండానే పారిపోతారర్రా! అయ్! మేం ఎంత కిందామీద అయిపోయేమో తెలా?"

స్వరూప తండ్రికి పంధక్షమాపణలు చెప్పుకుంది

"ఎందరో ఆడపిల్లల్ని చూసేనుగానీ, మీలాంటి ఆడపిల్లల్ని ఇప్పుడే చూస్తున్నాను!" అన్నాడు పిన్ని మొగుడు నవ్వుతూ

పురోహితుణ్ణి పిలిపించేరు

పిన్ని ఇంటిలో పక్కపక్కనే రెండు పెద్ద పీటలు వేశారు రెండు జంటల కోసం

బాజాలవాళ్లొచ్చేరు మళ్లా

"వాయించండి! వాయించండి!" అన్నాడు పురోహితుడు

"మొదటివాయింపులయిపోయేయి గదా! ఇవి తర్వాత వాయింపులు!" అన్నాడు సౌభాగ్యరావు నవ్వి

బాబాయికీ, పిన్నికీ, మిగిలిన వాళ్లకి మాట బోధపడలేదు

"అమ్మాయిలు అబ్బాయిల్ని వాయించడం అయిపోయింది అని చెబుతున్నా బాబాయ్!" అన్నాడు సౌభాగ్యరావు

"అలా వాయించబట్టే! ఈ రెండు బాజాలు మళ్లా వచ్చేయి!" అంది మెల్లిగ స్వరూప

పందిట్లో ఆ మాటలు ఆలకించి, వాళ్లంతా గొల్లున్నవ్వసాగారు

[అయిపోయింది



అంతర్మథనం

-ఆర్. ఎస్. హైమవతి

"ఎక్కడినించండీ ఆ ఉత్తరం?"

భర్త చేతిలో ఉత్తరం చూసి అడిగింది కౌసల్య.

"ఇంకెక్కడినించీ? మీ అయ్య దగ్గర్నించీ! ఆ పల్లెటూరి మేళాం మళ్లీ మన్నింట్లో మకాం పెడతారట." భర్త వెంకట్రావు మాటల తీరు, ముఖంలోని భావాలు చూస్తూంటే అర్థమైంది కౌసల్యకి తాను మళ్లీ త్వరలోనే ఒక తుఫానుని ఎదుర్కోవలసి వస్తుందని.

ప్రతీ సంవత్సరంలోనూ యించుమించు ఆరునెలలు ఈ తుఫాను దాడికి తట్టుకుంటూనే ఉన్నప్పటికీ ఈసారెందుకో గుండెలు దడదడ కొట్టుకున్నాయి. తలుచుకుంటేనే తల తిరుగుతోంది. కళ్లు చీకట్లు కమ్ముతున్నాయి. చేతులూ • కాళ్లూ వణుకుతున్నాయి. చివరికి మతిభ్రమణం కూడా జరగవచ్చనిపించింది కౌసల్యకి.

ఈసారి ఏమయినా సరే ఈ సమస్యకి ఓ పరిష్కారం ఆలోచించాల్సిందే! లేకపోతే ఇక ఈ తుఫానులకి తను తట్టుకోలేదు. మానసికంగా ఆందోళనలు ఎక్కువయ్యే సరికి శరీరం కూడా రోజురోజుకీ ఆరోగ్యాన్ని కోల్పోతోంది. ఈసారి ఏమయినా సరే! ఏదో ఒక నిర్ణయం తీసుకోవాల్సిందే! దృఢంగా నిశ్చయించింది కౌసల్య.

****

కౌసల్య తల్లిదండ్రులు-రామయ్య, సీతమ్మ. వారికి ఇద్దరే అమ్మాయిలు. పెద్దకూతురు సుమిత్రకి చిన్నప్పుడే పెళ్లి చేసేశారు వారి స్వగ్రామంలోనే ఉన్న బంధువుకిచ్చి.

ఇక రెండవ కూతురు కౌసల్య చదువుకుంటానని పట్టుపట్టి పట్టణంలో ఉన్న మేనమామ ఇంట్లో ఉండి చదువుకుంది. బి.ఎస్.సి. బియిడి ముగించి ఆ పట్టణంలోనే ఉన్న ఒక గవర్నమెంటు స్కూల్లో టీచరు ఉద్యోగం సంపాదించింది.

వారి కులంలో చదువుకున్న అమ్మాయిలు తక్కువ. అందులో కౌసల్య అందంగానే ఉంటుంది. కనుక ఆ కులంలోని చదువుకున్న అబ్బాయిలు కొందరు ఆమెని చేసుకోవాలని ఉవ్విళ్లూరారు.

వెంకట్రావు ఇంజనీరు. ఆస్థిపరుడు. సిటీలో మంచి సెంటరులో స్వంత ఇల్లు వుంది. మనిషి బాగుంటాడు. చెడు అలవాట్లు లేవు. ఇవన్నీ చూసి వెంకట్రావుకి కౌసల్య నివ్వాలని రామయ్య, సీతమ్మ నిశ్చయించారు. కౌసల్య కూడా అందుకు ఇష్టపడింది.

రామయ్య తనకి ఉన్న ఇరవై ఎకరాల పొలంలో- ఉన్న వాళ్లు ఇద్దరమ్మాయిలే కాబట్టి పెళ్లి సమయంలోనే ఇద్దరికీ చెరొక ఐదెకరాలు రాసి ఇచ్చేశాడు.

మరో ఐదెకరాలు కూతుళ్ల పెళ్లిళ్లకి, పురుళ్లకి, ఆళ్లుళ్ల పండగ సత్కారాలకే హారతి కర్పూరంలా హరించి పోయింది.

వ్యవసాయాన్నేనమ్ముకుని- చదువు సంధ్యలు లేక, వేరే ఆదాయం వచ్చే విధంలేని రామయ్య మిగిలిన ఆ ఐదెకరాల మెట్ట పొలంతోనే ఏదో మెట్టపైర్లు పండించుకుంటూ ఆ పల్లెటూరిలోని స్వంత ఇంట్లో ఉంటూ కాలం గడిపాడు భార్యతో. కాని, రాను రాను అతడి ఆరోగ్యం దెబ్బ తింది. వయసు ముదిరింది. కళ్లు కనబడ్డంలేదు. భార్య సాయంతోనే అన్ని పన్లూ జరుగుతున్నాయి. కనీసం చూపైనా సరిగ్గా ఉంటే తన పని తాను చేసుకోవచ్చునని అతడి బాధ.

రాను రాను సీతమ్మ ఆరోగ్యం కూడా అతంత మాత్రంగానే తయారైంది. పల్లెటూరి ఇంటి చాకిరి, వంటపని అన్నీ చూసుకునే ఓపిక ఆమెకి లేదు.

ఊళ్లో ఉన్న పెద్ద కూతురు సుమిత్రని, అల్లుడిని, పిల్లలని వచ్చి ఇంట్లో ఉండమన్నాడు రామయ్య.

"మా ఇల్లు వాకిలి అన్నీ ఉండగా అవి వదులుకొని మీ ఇంట్లో ఉండడం మాకేం ఖర్మ?" అన్నాడు అల్లుడు.

"పోనీ మేమే వచ్చి మీ ఇంట్లో ఉంటాం. మాకు బొత్తిగా ఓపికలేదు. ఇంటి పనీ, వంటపనీ మీ అత్త చూసుకోలేకపోతోంది. పొలం చూసుకోడానికి పాలికాపుని పెట్టాను. వాడి జీతం పోగా నువ్వే మిగిలింది తీసుకో" అన్నాడు రామయ్య.

"బాగుంది వరస. ఉన్నది ఐదెకరాల మెట్టపొలం. వచ్చే ఆదాయమే తక్కువ. అందులో పాలికాపు జీతం పోగా మిగిలే కాస్తా మీకు బట్టలకి, తిండికి, మందులకీ, నీ చుట్టముక్కలకే చాల్దు. ఇక నేనేంటి తీసుకునేది? మిమ్మల్నే నేను పోషించాలి.


ఇదంతా ఎందుకు? మీ చిన్నకూతురికి పెద్ద చదువు చదివించావుగా! ఉద్యోగం చేస్తోందాయె! దాని దగ్గిరకే పో! నీ పెద్ద కూతురేం ఉద్యోగం చేసి సంపాదించడం లేదు మిమ్మల్ని పోషించడానికి" అన్నాడు అల్లుడు.

ఇక చేసేది లేక....ఆ పల్లెటూరి ఇంట్లో అద్దెకి కూడా ఎవరూ రారు కనుక తెలిసిన వాళ్లని కాస్త చూస్తూ ఉండమని చెప్పి చిన్న కూతురు దగ్గిరికి ప్రయాణమయ్యారు ఆ దంపతులు.

కౌసల్యకి తనని కనిపెంచి పోషించి చదివించి ఇంతదాన్ని చేసిన తన తల్లిదండ్రులని వారి చివరి దశలో తను ఆదుకోవాలనే ఉంది.

కాని, వెంకట్రావుకి తన అత్త, మామల పల్లెటూరి పాతకాలం అలవాట్లు నచ్చవు. ఎక్కడపడితే అక్కడ చతికిలబడటం, చుట్టలు కాల్చి ఆ బూడిద ఎక్కడబడితే అక్కడ రాల్చటం, సగం కాల్చిన పీకలు ఎక్కడపడితే అక్కడ పడెయ్యడం, గట్టిగా మాట్లాడడం, నవ్వడం లాంటివి నచ్చవు. ఇతడు చెప్పినా వాళ్ల అలవాట్లు వాళ్లు మానుకోలేరు.

తమ హోదాకి తగ్గట్టు డిగ్నిఫైడ్‌గా ఉండాలంటాడు. కౌసల్య చదువుకుని పట్నంలో పెరిగింది. ఉద్యోగం చేస్తోంది. కనుక ఆమె తన భర్తకి



తగనట్లు మసులుకుంటుంది. ఇటు తల్లిదండ్రులకి చెప్పి చూసినా వీళ్లు పద్ధతులు మార్చుకోలేరు. వాళ్లని ఆ వయసులో గట్టిగా తిట్టలేదు. భర్త తిడుతుంటే సహించలేదు. ఇటూ చెప్పలేక అటూ చెప్పలేక నలిగిపోతుంది.

కౌసల్య నెలకి దగ్గిర దగ్గిర మూడువేలు సంపాదిస్తోందన్న మాటే గాని, జీతం రాగానే భర్తకే ఇచ్చేస్తుంది. తన నిత్య అవసరాలకి అతడినడిగే తీసుకుంటుంది.

ఏ ఖర్చు చేసినా అతడి నడిగే చేస్తుంది. పెళ్లికి తన పుట్టింటి వారిచ్చిన ఐదెకరాల పొలం అమ్మేసి మేడమీద మోడరన్‌గా ఇల్లుకట్టి అద్దెకిస్తానంటే వద్దనలేదు కౌసల్య.

కొడుక్కి లక్షరూపాయలు డొనేషన్ కట్టి హాస్టల్‌లో పెట్టి ఇంజనీరింగ్ చదివిస్తున్నాడు వెంకట్రావు. కూతురికి మరో లక్షకి పైనే డొనేషను కట్టి మెడిసిన్ చదివిస్తున్నాడు.

అత్తమామల్ని చూస్తే మాత్రం గొంగళీ పురుగుల్ని చూసినట్లుంటుంది వెంకట్రావుకి.

ఇక్కడ అల్లుడి ఆక్షలు, తిట్లు, విసుగులు సహించలేక మనుమడు, మనుమరాళ్ల నిరసనలకి తట్టుకోలేక- కౌసల్య తెల్లవారుఝాము నాలుగు గంటలకి లేచి చేసే ఇంటిపనీ, వంటపని, ఆఫీసు, తిరిగి వస్తూనే పని, రాత్రివరకూ చదువు క్షణం తీరికలేని కూతుర్ని తాము ఉండి ఇంకా కష్టపెడుతున్నామనే బాధతోనూ తిరిగి పెద్దకూతురు దగ్గిరికి వెళ్తూ ఉంటారు.

తిండి కూడా సరిగా తిన్నివ్వని ఆ అల్లుడి ఇంట్లో ఉండలేక తిరిగి ఇక్కడికి వస్తారు రామయ్య, సీతమ్మ.

తండ్రికి కళ్లు కనపడకపోడం మూలాన మరిన్ని సమస్యలెదురౌతున్నాయని గ్రహించిన కౌసల్య అతడిని ఓరోజు కళ్లడాక్టరు దగ్గిరికి తీసుకెళ్లింది. కళ్లకి కేట్రాక్ట్ వచ్చిందని, ఆపరేషన్ చేస్తే సరిపోతుందని డాక్టర్ చెప్పారు.

ఆపరేషను అంటే- డాక్టర్ ఫీజు, మందులు, ఆస్పత్రిలో రూము అన్నింటికీ కలిపి ఐదారువేలు కావచ్చు. అంత ఖర్చు భర్తని అడగందే తను చెయ్యలేదు. అందుకే ఓరోజు అడిగింది కౌసల్య.


"ఏమండీ! నాన్నగారికి కళ్లు సరిగా కనిపించడం లేదు. అందుకే మరీ సమస్యలెదురౌతున్నాయి. డాక్టరుకి చూపించాను. కేట్రాక్టు ఉందని, ఆపరేషన్ చెయ్యాలని చెప్పారు. ఆయనకా ఆపరేషన్ చేయిస్తే ఆయన పనులు ఆయన చేసుకోడానికి వీలవుతుంది. అమ్మకి, మనకి కూడా శ్రమ తగ్గుతుంది. కళ్లు సరిగా కనపడితే మీరు విసుక్కునే లాంటి అవకతవక పన్లు చెయ్యకుండా ఉంటాడు" అంది.

"చాల్లే! బురదలో పొర్లే పంది బురదలోనే సుఖం వుందనుకుంటుంది గాని పందిరి మంచంమీద పడుకోబెడితే పడుకుంటుందా? వెళ్లి మళ్లా ఆ బురదలోనే దొర్లుతుంది. మీ వాళ్లకి కళ్లు కనిపించినా కనిపించకపోయినా ఒకటే!"

"కాదండీ! మొన్న మనింట్లో ఎన్నోసార్లు కళ్లు కనబడక గోడ తగిలించుకుని తలకి రక్తం వచ్చింది. రెండు మూడు సార్లు కాళ్లకి ఏవో తగిలి పడి నడుం పట్టేసి లేవలేకపోతే అమ్మ లేవతీయడానికి-బాత్‌రూమ్‌కి తీసుకు వెళ్లడానికి అవస్థ పడింది. ఆవిడకీ వయసయిపోతోంది కదా! కనుక ఆపరేషను చేయిస్తే ఆయన పన్లు ఆయన చేసుకుంటాడు" అంది నిదానంగానే.

"నీ జాలి కబుర్లు బాగానే ఉన్నాయి గాని ఆపరేషన్ అంటే మాటలా? ఐదారువేలు పైనే ఖర్చవుతుంది. అంత డబ్బు ఇప్పుడెక్కడి నుంచి తెస్తాం? రేపో మాపో ప్రాణం పోయే ఈ ముసలాడికి అంత ఖర్చు పెట్టడం దండగ" అన్నాడు స్థిరంగా వెంకట్రావు.

కౌసల్య మనసు చివుక్కుమంది. ఐదెకరాల పొలం వరకట్నంగా ఇచ్చి పెళ్లి చేశారు. మిగిలిన ఆస్తిలో కూడా వాళ్ల తదనంతరం సగం ఆస్తి



తను స్వంతమౌతుంది. అన్నిటికీ మించి తనని కని, పెంచి పెద్ద చేసి చదువు చెప్పించారు. ఈనాడు మూడువేలు తను నెలకి సంపాదిస్తోందంటే అది వారి చలవే!

తన తండ్రి ఇచ్చిన పొలం అమ్మి మేడమీద వేసిన వాటాకి అద్దె నెలకి రెండు వేల ఐదువందలు వస్తోంది. ఇంత ఆదాయం వారివల్ల పొందుతూ వారి ఆరోగ్యానికి ఆరు వేలు ఖర్చు పెట్టడానికి వెనకాడే భర్తని ఏమనాలి? ఏమనగలదు? అని భర్తతో విరోధం తెచ్చుకోగలదా? అలా అని చూస్తూ చూస్తూ అన్యాయాన్ని సహించగలదా? అందుకే స్థిర నిర్ణయం చేసింది.

****

"ఎక్కడికి వెళ్తున్నావు?" అడిగాడు వెంకట్రావు.

"నాన్నకి ఆపరేషను అయింది చూడ్డానికి వెళ్తున్నాను."

"ఎప్పుడైంది? ఎక్కడైంది? ఎలా అయింది? నాతో చెప్పలేదేం!"

"చెప్పి ఏం లాభం? ఆ ముసలాడి మీద ఖర్చు పెట్టడం దండుగ అని తీర్మానించారుగా!"

"అయితే మరెలా ఖర్చు పెడుతున్నావు?"

"నా డబ్బేరా ఖర్చు పెడతానండీ? నా దగ్గిర డబ్బులెటుగా?" ఆధునిక సమాజంలో స్త్రీలు సంపాదనా పరులే గాని స్వతంత్రులు కారు. తన సంపాదన మీద తనకి ఖర్చు పెట్టుకునే అధికారం లేదు. అటువంటప్పుడు తల్లిదండ్రులకి ఖర్చు పెట్టే అధికారం ఎలా వస్తుంది?" అంది నిదానంగానే.

"డొంక తిరుగుడు మాని డబ్బెక్కడి నించి తెచ్చావో, ఎలా ఖర్చు పెడుతున్నావో చెప్పవోయ్!"

"మన డబ్బుకాదు అది వాళ్ల డబ్బే!"

"వాళ్లకంత డబ్బెక్కడిది?"

"మా వూళ్లో నా వాటాకి వచ్చే ఇల్లు అమ్మేశాను."

"నీకెవడిచ్చాడు ఆ స్వతంత్రం? నాతో మాటవరసకైనా చెప్పలేదే! కొవ్వెక్కి ఉన్న దాన్ని పొగరు కొద్దీ పోతే ఏమిటా నిర్ణయాలూ, స్వతంత్రాలు?"

"అవునండీ! భర్త భార్యకి అగకంగా స్వతంత్రం ఇవ్వనప్పుడు అత్యవసర పరిస్థితిలో ఆమెకి ఆమే స్వయం నిర్ణయం తీసుకోడంలో తప్పులేదు. నామీద చదువుకి ఖర్చు పెట్టాడు నాన్న. అయినా ఆయనకి ఫలితం దక్కలేదు. ఆ ఫలితం మీరే నెలనెలా అనుభవిస్తున్నారు. ఆయనిచ్చిన ఐదెకరాల పొలానికి ఫలితం నెలనెలా అద్దె రూపంలో రెండు వేల ఐదువందలు వస్తోంది. అంటే మొత్తం నెలకి ఇంచుమించు ఆరువేలు మీకు లభిస్తోంది. అయినా ఆ విలువ మీకు తెలియలేదు. అయినా ఒక్కసారి ఆపరేషనుకి ఆయనకి ఒక ఆరువేలు ఖర్చు చేయడం ఇష్టంలేకపోయింది." ఇక నా వాటాకి వచ్చే ఆ పల్లెటూరి ఇల్లు సగంమీద వచ్చేకొద్దిపాటి డబ్బూ మీకో లెక్కా?" అంది కౌసల్య. ఎంత సౌమ్యంగా మాట్లాడినా ఆమె మాటల్లోని వ్యంగ్యం అతడికి కొరడాతో కొట్టినట్లనిపించింది.

వింతల్లో వింత



పుష్టిగా వుండటం పిల్లలకైనా, పెద్దలకైనా ఒక వరమే అయినా మరీ అతిగా వుంటే ఏదయినా ఇబ్బందే మరి! అతి భారీ కాయుడైన తొమ్మిది సంవత్సరాల గజానన్ శివశంకర్ కచార్డె 87 కిలోల బరువు గల ఈ లంబోదరుడు మహారాష్ట్రకు చెందిన యవత్మల్ జిల్లాలోని గన్‌కీ గ్రామస్థుడు. ఇప్పుడీ కుర్రాడు బరువు తగ్గించుకోవడానికని బొంబాయి ఆసుపత్రిలో చేరాడు. పాపం అతని కోరిక ఎప్పటికి తీరి అందరి పిల్లల మాదిరిగా సంతోషంతో తిరుగుతాడో!!

"చూస్తానుగా! రేపటినించీ మనింట్లోనే ఏమంటారుగా! కళ్లొచ్చిన తండ్రి ఏ మాత్రం బాగా మసలుకుంటాడో నేనూ చూస్తాను" అన్నాడు వెటకారంగా వెంకట్రావు.

"మీకా బెంగ అక్కర్లేదులెండి! ఇక వాళ్లు మనింట్లో ఉండరు. ఎదురింట వాళ్ల ఔట్ హౌస్ వాళ్ల కోసం అద్దెకి తీసుకున్నాను. అందులో ఉంటారు. ఇల్లు అమ్మగా వచ్చిన డబ్బు ఆపరేషనుకి పోగా మిగిలినది ఏటాపాటికి వచ్చే పొలం శిస్తు ఆదాయం బ్యాంకులో వేశాను. వారి పేరుతో ఆ డబ్బుతో పనిమనిషి సాయంతో వారక్కడ నిశ్చింతగా ఉంటారు" అంది స్థిరంగా కౌసల్య.

తను చెప్తే గాని ఆమెకి ఏమీ తెలియదనీ, స్వంత తెలివి లేదనీ, అమాయకురాలనీ అనుకునే తన కౌసల్య ఎంత తెలివిగా నిర్ణయాలు తీసుకుంది? అని ఆశ్చర్యపోయి చూస్తూ ఉండిపోయాడు వెంకట్రావు. ఆమె హృదయం ఎంతగా నలిగి, విసిగి ఆ నిర్ణయం తీసుకుందో అతగాడు ఎప్పటికీ గ్రహించలేడు. ●

వీక్లీ పోస్ట్

(4 వ పేజీ తరువాయి)

సోషల్ బ్యాలన్స్

'రిజర్వేషన్‌లకి అటూ యిటూ..' సంపాదకీయంలో మీరు సూచించిన 'సాంఘిక తులనాత్మక (సోషల్ బ్యాలెన్సు) పద్ధతిని నాయకుల దృష్టిలో పెట్టుకోవలసిన అవసరం, నేటి దుర్భర పరిస్థితుల విమోచనకు తక్షణ తరుణోపాయం.

పొన్నాడకుమార్,
బరంపురం-2(ఒరిస్సా)

హాస్య నాటకం

ఆంధ్రసచిత్ర వారపత్రికలో ప్రచురిస్తున్న కథలు చాలా బాగుంటున్నాయి. భానుప్రియ ముఖచిత్రంతో వెలువడిన వీక్లీలో ఇచ్చిన హాస్య నాటిక 'సమరంలో సల్లాపం' మమ్మల్ని బాగా ఆకట్టుకొంది. రచయిత గార్కి మా అభినందనలు.

నాదొక విన్నపం వీక్లీలో ఆరోగ్యానికి, అందానికి చిట్కాలు అటువంటివి కూడా ప్రచురిస్తే మా పాఠకులకు మరింత అలరిస్తుంది మీ (మా) పత్రిక.

-పెద్దింటి శైలజ,సీత
కాటేనికోన

కథలు

7-9-1990 ఆంధ్రసచిత్ర వార పత్రికలో చిరంజీవిగారి కథ "కొడుకు" బాగుంది. నేటి తరపు యువకుల మనోభావాలని రచయిత సున్నితంగా విమర్శించారు. కనుక యువతరం యిప్పటికైనా కళ్ళు తెరచి, తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేయరని ఆశిస్తూ, ఈ కథ ప్రచురించిన ఎడిటర్ గార్కి అభినందనలతో.

నడిమింటి వేంకటేశ్వరరావు
మణుగూరు

సీరియల్

కొంత ఆలస్యం అయినా పత్రిక వెలువడిందన్న వార్త ఆనందాన్ని కల్గించింది. భానుప్రియ ముఖచిత్రం (7-9-90) బాగుంది. దేశంలో ప్రస్తుతం భగ్గు మంటున్న సమస్య మండల్ కమీషన్ రిజర్వేషన్ అమలుతో రిజర్వేషన్ వ్యతిరేక, అనుకూల ఉద్యమాలు ప్రారంభం కావడం దాంతో ఎంతో ఆస్థినష్టం కూడా జరుగుతుంది. ఏ పని కూడా ప్రారంభించేముందు అన్ని వర్గాల వారితో కూలంకషంగా చర్చించి, కొంచెం మార్పులతో అమలు చేయడం ద్వారా ఇంత ఇబ్బందులు, గొడవలు జరుగక పోవునేమో- సంపాదకీయం బాగుంది. శ్రీమతి మన్నెం శారదగారి 'సూపర్ హీరో' బాగుంది. చదువుతున్నంత సేపు హీరో 'సుమన్' గుర్తుకు రావడం అది సుమన్ గారి తల్లిగార్కి అంకితం ఇవ్వడం బహుశా ఈ సీరియల్ సినిమాగా వస్తుందేమో కదా! ఇంత సీనియర్ పత్రిక సాహితీ విలువలు గలిగిన పత్రిక, అన్ని రకాల పాఠకులకు ప్రియమైన పత్రిక ఇదొక్కటే కదా! కంటిన్యూ చేయగలరని మనవి.

-పోలోజు వెంకటాచారి,
బోడుప్పల్- 500039

భానుప్రియ

7-9-90, ఆంధ్రుల అభిమాన ఆంధ్రసచిత్ర వారపత్రిక భానుప్రియ ముఖచిత్రంతో వెలువడి మా ఇంటిల్లిపాదిని భానుప్రియంగా రసరమ్యలోల లాడించింది కదా!చల్లాగారి లవ్ గేమ్ సీరియల్ ముగింపు చప్పగా ఉంది. మొదటి నుంచి ఎంతో సస్పెన్స్‌తో మొదలు పెట్టి చివరికి అర్థంపర్థం లేకుండా ముగించారు.

మీ(మా) ఆంధ్రసచిత్ర వారపత్రిక వీర అభిమానులు

-పెయ్యేటి సోదరీమణులు,
ఒంగోలు

Editorial Adviser: *S. RADHAKRISHNA*, Editor: *VEERAJI*,
Printed and Published by *S. NAGESWARARAO* for Nageswara Rao Estates Ltd.,
at the Andhra Patrika Press, Gandhi Nagar, Vijayawada-520003.
Phones: Editorial: 75667, Business: 61247, 61248.